సరియైన ధరలో సర్వోత్తమమైన షాంపూకోసం వెదకడం ఇక్కడతో మొదలై...

బ్రాండు	*ధర రూ	
లాక్మే	25.00	(పన్నులన్నిటితోసహా)
సన్‌సిల్క్	23.10	(స్థానిక పన్నులు అదనం)
హేలో	22.00	(స్థానిక పన్నులు అదనం)
వెల్‌వెట్	13.50	(పన్నులన్నిటితోసహా)

*బొంబాయిలో మే 21, '90 తారీకునాడు 100 మి లీ ధర

...ఇక్కడ పూర్తయిపోయింది.

సాషే కేవలం 1 రూపాయలో





కెవలం యీ మాత్రపు
ధరలోనే మీ యింట్లో
వాళ్ళు పొందగలుగుతారు
అందమైన, సుతిమెత్తని,
పొందికగా అమరే జుట్టు
మీ జుట్టు పోషణకోసం
వెల్‌వెట్ ఎగ్ కండీషనర్
షాంపూ మరియు
పొడుగైన, నల్లని
జుట్టుకోసం వెల్‌వెట్ బ్లాక్
కండీషనర్ షాంపూ

వెల్‌వెట్ యొక్క మెరుపు: కేవలం సగం ధరలో

డిస్ట్రిబ్యూటర్లు: గోద్రెజ్ సోప్స్ లిమిటెడ్

శుభం!

వినాయకుని ముఖచిత్రం బావుంది తిక ఎంతో శుభం రూపందాల్చి నందం ఇచ్చింది

కె శివరామప్రసాద్ (హైదరాబాద్)

సూపర్ హీరో

వినాయకచవితి సంచికలో మిరు చురించిన 'సూపర్ హీరో' సీరియల్ ల ఇంట్రెస్టింగ్‌గా వుంది

డాక్టర్ రవీంద్రబాబు డాక్టర్ లహాలు శీర్షిక ఎంతో ఉపయోగకరంగా ంటున్నాయి ఇంకా మరెన్నో మంచి ంచి శీర్షికలు ప్రవేశపెడతారని

వీక్లీ పోస్ట్

ఆశిస్తున్నాము


-వై వి వి త్రిమూర్తులు,
యస్ రాయవరం వైజాగ్-531060

కార్టూన్‌లు

17-8-90 సంచికలో ప్రచురించిన యువత- ఓ కవితలో ప్రచురించిన "అడవి కాచిన వెన్నెల సుమిత్రాగారిది చాలా బాగుంది కార్టూన్స్ అన్నీ బాగున్నాయి

-వై సుధ ఖమ్మం

(74 వపేజీ చూడండి)



పదండి లోపలికి

ముఖచిత్రం:
ముమ్మూర్తుల
భానుప్రియ
(ఫొటో జి కె నరసింహం)

ఈవారం ప్రత్యేకం:

పై వారం:
ప్రముఖ హిందీనటి "నర్గీస్"పై ప్రత్యేకవ్యాసం

THE ANDHRA PATRIKA GROUP OF MAGAZINES

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు

సంపుటము 83 సంచిక 3

7-9-1990

విడిప్రతివెల నాలుగురూపాయలు

శక సం 1912 భాద్రపదమాసం 16వతేదీ

EDITORIAL ADVISER
S RADHAKRISHNA

PRINTER & PUBLISHER
S NAGESWARA RAO

EDITORS
VEERAJI
M MADHAVA RAO

ASSOCIATE EDITORS
POTTURI VENKATA RAO
Dr GUMMANURU RAMESH BABU

SUB EDITORS
P PRAVEELA
K S B TILAK
BHISETTY LAXMANA RAO

ARTISTS
KASI
HALAM

PRODUCTION & ADMINISTRATIVE MANAGER
M TYAGARAJ

CIRCULATION MANAGER
S APPADORAI

ADVERTISEMENT MANAGER
A NANDA KUMAR

Printed and Published by
S NAGESWARA RAO for
Nageswara Rao Estates Ltd at the
Andhra Patrika Press Gandhinagar
Vijayawada 520 003
Editorial Adviser S RADHAKRISHNA
Editor VEERAJI
Phones Business 61247 61248
Editorial 75667


సంపాదకీయం

రిజర్వేషన్‌లకి అటూ యిటూ...

రెండు మత వర్గాల మధ్య, రెండు రాజకీయ వర్గాల మురాల మధ్య జరిగే కొట్లాటలు కావు యివి! అటువంటి తగాదాలతో, ప్రాంతీయ విభేదాలతో పంజాబ్, కాశ్మీర్, అస్సాం లాంటి ప్రాంతాలలో రగులుతున్న హింసాయుత అల్లర్లతో కుతకుతలాడుతున్న దేశంలో - దేశ ప్రధానమంత్రి తన "వ్యక్తి ప్రతిష్ఠ" పెంపొందించుకోడానికి - ఎన్నికల ప్రణాళికలో వాగ్దానించిన, యెన్నో అంశా లుండగా, మండల్ కమిషన్ నివేదికనే ఎంచుకోడం - ఎంచుకున్న వెంటనే - పార్టీలోపలకాని "ఫ్రంట్" లోపలగాని, మంత్రివర్గ సహచరులతో కాని చర్చించి ఆలోచించి అమలు చేయడానికి బదులుగా, - అమలు చేయబూనడం దేశ వ్యాప్తంగా, విద్యార్థులు రోడ్ల మీద పడి ప్రభుత్వ ఆస్తులుగా వర్ణింపబడే "దేశ ఆస్తుల"ను - "ప్రజాశకటాల"ను ధ్వంసం చేసి, దారులు కాచి - రాకపోకలను, రవాణా యంత్రాంగాన్ని అస్తవ్యస్తం చేయడం జరిగిపోతూన్నది. ఇది యిలాగే కొనసాగితే - దేశం ఛిన్నాభిన్నంగా, గ్రామ గ్రామాలు కుల కక్షల చింపిన విస్తరిగా చిరిగిపోయే ప్రమాదం వుంది. దీన్ని తక్షణం అరికట్టవలె! - కాని వి.పి.సింగ్‌గారి ధోరణి కాని, వారి మంత్రివర్గ సహచరులలో ఒకరిద్దరి ధోరణి కాని యిందుకు సుముఖంగా లేదని ఆగస్టు చివరి వారం దాకా - జరుగుతున్న హింసా ప్రజ్వలన చెప్పకనే చెపుతున్నది. ఈ "రిజర్వేషన్‌లు" పది సంవత్సరాలుగా బుట్టదాఖలై వున్నాయి కదా? - వీటికి యెంత వరకు కాలదోషం పట్టింది? అన్న పైనంకూడా చూడకుండా శ్రీ వి.పి.సింగ్ గారు మండల్ నివేదికని దేశం మీద రుద్దడానికి పూనుకున్నారు - మిత్రపక్షాలతో చర్చించి తాము యీ నిర్ణయం తీసుకుని వుంటే బి.జె.పి. నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయీ "రౌండు టేబుల్" చర్చలు పెట్టమని యెందుకు సూచిస్తారు? సాంఘికంగా, ఆర్థికంగా వున్న వెనుకబాటుతనం, కులాలను అనుసరించి వుండవలసిన అవసరం నాలుగు దశాబ్దాల, ప్రణాళికాయుత ప్రజాస్వామ్య దేశంలో అర్జంట్‌గా ఎట్లా ఎచ్చింది? వెనుకబాటుతనం అన్నది - దినదినాభివృద్ధి గాంచి కులాల సంఖ్య వేలలో పెరుగుతున్నది అంటే - మవ్రళిక విధానాలలోనే లోపమున్నదేమో ఆలోచించవలదా? యింతేగాక యిటువంటి వివాదాస్పద "కమిషన్ రిపోర్టు"ల మీద న్యాయస్థానం సలహా అవసరం కూడా వున్నది. రిజర్వేషన్‌లు 50 శాతం దాటిపోకూడదన్న సుప్రీంకోర్టు ఆజ్ఞ లోగడ రిజర్వేషన్‌లు - సుప్రీంకోర్టు కెక్కిన కారణంగానే వచ్చింది కనుక - "రిజర్వేషన్"ల పెంపుదల మీమాంసను కోర్టుకి "రిఫర్" చేయడంలోగాని, రాజ్యాంగ విహితమవునో కాదో తెలుసుకోడంలో కాని - శ్రీ వి.పి.సింగ్ ప్రభుత్వానికి నామోషీ కారాదు. రాజ్యాంగానికి భాష్యం చెప్పడం తదనుగుణంగా చేయబడుతున్న చట్టాలు "వున్నాయో" లేదో? విచారించే హక్కు సుప్రీంకోర్టుకు లేదని శ్రీ వి.పి.సింగుగారు భావిస్తున్నారనే అపోహలు కొంత మందికి అప్పుడే కలుగుతున్నాయి! మేధావులు, అనుభవజ్ఞులు - ఎందరో ఆక్షేపించే పద్ధతిలో "సాంఘిక న్యాయం" జరిపించాలనుకోడం తప్పు అని యిప్పుడు జరుగుతున్న అల్లర్లు ఆందోళనలు రుజువు చేస్తున్నాయి.


అగ్రకులాల వారిలో ఎంత మంది విద్యావకాశాలు లేక, ఉపాధి లేక హీనస్థితిలో లేరు? - దళిత వర్గాలలో యీ నాలుగు దశాబ్దాల కాలంలో చాలా మంది విద్య, ప్రతిభ, హోదా, ధనం మున్నగు విషయాలలో ఉత్తమ ఉన్నతిని సాధించలేదా? కులాన్ని బట్టి రిజర్వేషన్‌లు యివ్వడం - అదిన్నీ కులాల సంఖ్య పేల మీద పెంచి యివ్వడం - చేస్తున్నప్పుడు సాంఘిక న్యాయం ఒక్కటే కాదు ఆలోచించవలసింది! సాంఘిక తులనాత్మకతని ["సోషల్ బ్యాలన్స్"] - కూడా దృష్టిలో పెట్టుకోవాలి. "దళితులెవరు?" "దాష్టీకం" చేస్తున్న వారు ఎవరు? అన్న ప్రశ్నకి కులాల రంగుటద్దాల నుంచి చూడవలసిన అవసరం యివాళ లేదు - ఆర్థిక అసమానతలు అన్ని రకాల కులాల మీద విస్తరించి పోయాయి. రాజకీయ లబ్ధి కోరి కులాల తేనె తుట్టెను కదిలించిన గవర్నమెంటు యిప్పటికీ యింకా మేలుకున్నట్లు లేదు. లేకపోగా మరో 5 నుంచి 10 శాతం రిజర్వేషన్‌లు ఆర్థిక ప్రాతిపదిక మీద యిస్తామంటు పార్లమెంట్‌లో శ్రీ వి.పి.సింగ్ ప్రకటించడం - మరొకసారి న్యాయవ్యవస్థను - కించపరచటమే అవుతుంది లేదా దేశాన్ని ఏమార్చడం అవుతుంది. శ్రీ వి.పి.సింగ్‌గారి మొండి ధోరణి యిలా వుండగా వారి అనుయాయులైన మంత్రులు యిరువురు దేశంలో "అంతర్యుద్ధ"వాతావరణాన్ని సృష్టించే రీతి ప్రకటనలు చేయడం మరీ దారుణం. తరగతులు వదిలి చదువులు మాని ఆస్తులు ధ్వంసం చేస్తూ, ప్రాణాలు కోల్పోతున్న విద్యార్థి వర్గాలకు అపోహలు పోయే మాదిరిగా నచ్చ చెప్పాలి. అవసరమైతే మార్పులు, కూర్పులు, చేర్పులు, తుడుపులు దిద్దుబాట్లు ఉభయతారకంగా చెయ్యాలి తప్ప - మైనార్టీ గవర్నమెంటుగా వుంటూ ఒక్కుమ్మడి లోపల వెలుపలా కూడా వ్యతిరేకతను తెచ్చుకోడం శ్రీ వి.పి.సింగ్‌కు కాని, వారి పార్టీకిగాని, సంఘానికిగాని మేలు చేయదు - విద్యార్థులను శాంతియుత ఉద్యమమార్గానికి వారి భయాలను పోగొట్టే పద్ధతిలో నచ్చచెప్పి మళ్లించలేని నాడు - యే గవర్నమెంట్‌కైనా యే నాయకత్వానికైనా ఏ సిద్ధాంత,వాదులకైనా పరువు ప్రతిష్ఠలుండవు - భవిష్యత్తూ వుండదు. "సాంఘిక న్యాయం" పేరిట "చీలికలు" సృష్టించే వారంతా అది మాని, వెంటనే రౌండు టేబుల్ సమావేశం అవ్వాలి - ఆస్తి నష్టం, ఆత్మనష్టం జరిగే పద్ధతులకు యువతీయువకులు వారు యే వర్గం వారైనా స్వస్తి చెప్పడం చాలా అవసరం - ప్రభుత్వాలు వస్తాయి పోతాయి - కాని అన్ని వర్గాల యువతీయువకులు యీ "పవిత్ర భూమి" మీదనే కలిసి మెలసి బ్రతకాలి - అసలు సమస్యని పక్రమార్గం పట్టించే ధోరణులకి రాజకీయ పక్షాలు స్వస్తి చెప్పాలని చేతులెత్తి వేడుకుంటున్నాము -

నాలుగువర్ణాశ్రమ ధర్మాలను తరిమివేసిన యీ దేశంలోనా? నాలుగు వేల కులాల మధ్య మీరు గోడలు కడుతున్నారు? ఎందుకు? "కురుక్షేత్రాలు" తెస్తున్నారెందుకు? అని రేపటి తరం మిమ్మల్ని అడుగుతున్నది అని మనవి చేస్తున్నాము. 30-8-'90



అగస్టు 12వ తేదీ నుంచి 25 వరకు 1(రోజులకు పైగా రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి వరదలు సంభవించి ఉభయగోదావరి జిల్లాల్లోని అనేక గ్రామాలు వరద ముంపునకు గురై లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. 1986 లో ఒకసారి డెల్టా ప్రజలు గోదావరి ఆగ్రహాన్ని చవి చూశారు.


ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన సహాయ కార్యక్రమాలకు వరద తాకిడి కారణంగా ఆటంకం కల్గినప్పటికీ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించటంలోను, వారికి ఆహారం



భద్రాద్రిలో ఒక వీధి



నరసాపురం లాకుల వద్ద గోదావరి వరద




అందించడంలోను ప్రభుత్వం తన [illegible] కర్తవ్యాన్ని నిర్లక్ష్యంగా నెరవేర్చింది.


సోమవారం (ఆగస్టు 27వ తేదీ) నాటికి వరద తగ్గుముఖం పట్టి [illegible] గోదావరి జిల్లాల ప్రజలు [illegible] పీల్చుకునేట్లు చేసింది. వరద తగ్గుముఖం పట్టినా [illegible] ఇంకా నీటిలో నే తేలియాడుతున్నా[illegible].

ప్రభుత్వం ఎన్ని సహాయ సహకారాలు అందజేసినా వరద దెబ్బ నుంచి ప్రజలు ఎప్పటికి తేరుకుంటారో [illegible] వరదవల్ల [illegible] ఇంకా [illegible] వారి బతుకుల్లో ఎప్పటికి వెలుగు నిండుతుందో!?





భద్రాద్రి రామాలయంలో వరద నీరు



వరద నీటిలో పడవ ప్రయాణం





నీట మునిగిన భద్రాద్రి



సీరియల్

సూపర్ హీరో

మన్నెం శారద



(గత సంచిక తరువాయి)

మొదటిసారిగా ఇల్లంతా ...కటిగానూ, శూన్యంగానూ ...న్నట్లుగా తోచింది గాంధీకి. ...సిలేటింగ్ ఛెయిర్‌లో కళ్ళు ...రమోద్పుగా మూసుకొని సిగరెట్ ...ాద సిగరెట్ కాలుస్తూ ...లోచిస్తున్నాడతను. జరిగి ...యిన సంఘటనలు ఒక్కొ...ొకటిగా ఎంత కాదన్నా తలలో ...రున తిరుగుతున్నాయి.

విజయేంద్ర పీయూషల స్నేహాన్ని ఒక ...ధంగా మొదట్లో తను ప్రోత్సహించి ...ండలేదా?

తమ ఇంటి ముందు అతని పిక్చర్ ...ాటింగ్ జరుగుతుంటే అతను డ్రెస్ ...ంజ్ చేసుకోవడానికి తన ఇంట్లోకి ...మ్మని ఆహ్వానించ లేదా?

అతని అందాన్ని, చదువు ...ంస్కారాల్ని చూసి అబ్బుర పడలేదా? ...తన్నింటికి పిలిచి డిన్నరివ్వ లేదా?

పీయూష అతని గురించి గొప్పగా ...ెబుతుంటే నవ్వుతూ వినలేదా?

కాని.... తన కొలీగ్స్ సినిమావాడని చులకనగా మాట్లాడగానే తనకి పౌరుషం ముంచు కొచ్చింది. విజయేంద్ర రంగు పూసుకొని నటించే చౌకబారు మనిషని చులకన భావం ఏర్పడింది. దాంతో వారిద్దరి స్నేహాన్ని నిర్దాక్షిణ్యంగా కత్తిరించడమే తన ధ్యేయంగా పెట్టుకొని దురుసుగా ప్రవర్తించేడు. దానికి తోడు నిఖిలేశ్వరి పట్టుదల తనని రెచ్చగొట్టింది. ఒక ఆడదానికి అంత గర్వం, వ్యక్తిత్వం ఉండటం తను భరించలేక పోయేడు. ఆమె కృంగిపోవడం కోసం తను తప్పుడు సాక్ష్యాలు సిద్ధం చేసి విజయేంద్రని కటకటాల పాలు చేసేడు. ఎఫ్. ఐ ఆర్. ప్రూవ్ కాకుండానే కఠినమైన శిక్షకి గురి చేసేడు. తల్లికొడుకు లిద్దరూ ఎంతగా కృంగిపోవాలో అంతా చేసేడు.

అయినా అతనికి ఆశ్చర్యంగా అనిపిస్తోంది. వాళ్ళిద్దరూ తాను అనుకొన్నంతగా డీలా పడిపోలేదు. చట్టంతో పోరాడుతూనే వున్నారు. తమ తమ ధ్యేయాల వైపు సాగి పోతూనే వున్నారు. కష్టాల్ని చిరునవ్వుతో స్వీకరిస్తూనే వున్నారు.

ప్రభుత్వం తన చేతిలో వుందని భ్రమించి ముందుకు సాగేడు తను! చివరికేమయింది! తన ఎదుటే ప్రభుత్వం కుప్ప కూలిపోయింది. రాజకీయాలతో స్నేహం పక్కలో పాముని పెట్టుకోవడం లాంటి చిన్న విషయం తెలిసినా ఒకలాంటి గుడ్డితనంతో ముందుకి సాగేడు తను! చివరికి రాకా విషయంలో తను రాజీనామా చేయక తప్పలేదు. విజయేంద్ర కేసు స్టడీ చేస్తుంటే అతను గెలిచే సూచనలు కన్పిస్తున్నాయి.

ఇప్పుడు నిజానికి తనే అంధకారంలోకి వెళ్ళిపోయేడు.

తన వారందర్నీ దూరం చేసుకొని ఒంటరి జీవితం కొనసాగిస్తున్నాడు.

మొదటిసారి అతని మనసులో చిన్న కదలిక ప్రారంభమైంది. కఠినమైన గుండె పొరల మధ్య ఎవరో గునపంతో త్రవ్వినట్లు సవ్వడి మొదలైంది

అతను ప్రేమకి, పట్టుదలకి మధ్య నలిగి పోతుండగా 'అయ్యా!' అన్న పిలుపు వినిపించి కళ్ళు తెరిచేడు.

గాంధీ కళ్ళు తెరచి చూశాడు!

ఎదురుగా వెంకటస్వామి కారియర్‌తో నిలబడి వున్నాడు.


పెదవుల మీద చిరునవ్వు కొని తెచ్చుకొని "ఏంటి స్వామీ" అన్నాడు మెల్లిగా.

"ఈ రోజు తమ పుట్టిన రోజట!అమ్మగారు స్వీటు పంపించేరు" అన్నాడు స్వామి.

గాంధీ కేలండర్ వైపు చూశాడు.

అక్టోబర్ ఇరవై ఎనిమిది!న్యూమరాలజీ

<u>ఇంతవరకూసాగిన కథ-25 :</u> ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిఖిలేశ్వరి కొడుకు, ప్రఖ్యాత నటుడు విజయేంద్రను బ్లూఫిల్ములు తీస్తున్నాడన్న నేరంపై పోలీసులు అరెస్టు చేస్తారు. వ్యభిచారనేరం క్రింద అరెస్టయిన దమయంతి ఆత్మహత్య చేసుకుంటుంది. విజయేంద్ర కేసు వాయిదా పడుతుంది. రజని అందించిన బ్లూ ఫిల్మ్ క్యాసెట్లను శ్యామసుందర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు అందజేస్తాడు. పోలీసుల ఒత్తిడి మీద విజయేంద్రకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లు బ్లూ ఫిల్మ్ నటి చంచల - రజనికి తెలియజేస్తుంది.



ప్రకారం తను ఒకటవ స్థానానికి చెందుతాడు! నెంబర్ వన్‌కి చెందిన వారు విశిష్టమైన వ్యక్తిత్వాన్ని, ప్రత్యేకతని కల్గి వుంటారు! కాని మానసికంగా ఒంటరులు! ఓటమిని అంగీకరించలేని వారు! ఈ రోజు తన పరిస్థితి అదే!

వెంకటస్వామి క్యారియర్ విడదీసి స్వీటు అతని చేతికిస్తూ "తీసుకోండి బాబూ!" అన్నాడు.

"నా పుట్టిన రోజులో విశేషం ఏం లేదు స్వామీ! ఇప్పుడు నాకు హోదా లేదు. అయినవాళ్ళు లేరు! ఇంకా మీ అమ్మగారు గుర్తు పెట్టుకొన్నందుకు చాల సంతోషంగా వుంది" అన్నాడు విరక్తిగా.

"అంత మాటనకండి బాబూ! అమ్మగారు మిమ్మల్ని ఎలా మరచి పోతారు. మీ ఇద్దరి మధ్యన పడి ఆమె గారు చిక్కి సగమైంది. మీ పదవి కూడ మీ కొస్తది. మీకు అందరూ వున్నారు! తీసుకోండి బాబూ!" అన్నాడు లడ్డూ అతని చేతికిస్తూ.

గాంధీ లడ్డు అందుకొని "బేబీ ఎలా వుంది!" అనడిగేడు మొదటి సారిగా.

వెంకటస్వామి గాంధీ వైపు ఆశ్చర్యంగా చూస్తూ "ఒకర్నొకరు వదిలేసుకొని ఎలా వుంటారు బాబూ! తమ మీద అమ్మాయి గారికి మాత్రం ఆపేక్ష లేదా! పిల్లలు తెలిసో తెలియకో తప్పులు చేస్తారు. తాము చేసిందే కరెక్టని మంకు పట్టు పడతారు. మనం ప్రేమతో నచ్చ చెప్పుకోవాలి. మంచితనంతో గెలవాలి! ఆలోచించండి బాబూ!" అన్నాడు కొంత ధైర్యం చేసి.

గాంధీ ఎప్పటిలా ఎగిరి పడలేదు. మౌనంగా ఆలోచిస్తూ కూర్చున్నాడు.

వెంకటస్వామికి గాంధీలో జరుగుతున్న అంతర్యుద్ధం తెలియక పోయినా

అయ్యగారు కాస్త మెత్త బడినట్లు అనిపించింది ఆ మాత్రానికే అతనెంతగానో సంతోష పడుతూ ఆ వార్త చెప్పేందుకు ఇంటి దారి పట్టేడు.

★ ★ ★ ★ ★ ★

కూతురు చెప్పిన విషయం విని నివ్వెర పోయేడు రాజన్న.

నిశితంగా రజని మొహం లోకి చూసి 'హాయిగా పెళ్ళి చేసుకొని కాపురం చేస్తున్న పిల్లవి ఎందుకిలా నిర్ణయించు కొన్నావు తల్లీ!'' అన్నాడు ఆశ్చర్య పోతూ.

బదులుగా రజని తల దించుకొంది.

''పెళ్ళి చేసుకొన్నాను డాడీ! కాని హాయిగా మాత్రం లేను. అతని వ్యవహారాలు ఏ మాత్రం మంచివి కావు. అతని వ్యక్తిత్వం గురించి తెలిసేక సర్దుకోలేక పోతున్నాను విజయేంద్ర మీద పన్నిన వలలో అతని హస్తం కూడ వుంది. కూతురికోసం గాంధీ అంకుల్ కూడ పక్కదారిన నడిచేరు ఏది ఏమైన నేను డైవోర్స్‌కి అప్లయ్ చేయాలని నిర్ణయించు కొన్నాను మీరంగీకరిస్తే మన లాయర్ని పిలవండి'' అంది.

రాజన్న కొన్సేపు ఆలోచనగా కళ్ళు మూసు కొన్నాడు.

తండ్రి నిర్ణయం కోసం ఎదురు చూస్తూ నిలబడింది రజని.

''కరుణాకర్ వ్యవహారాలు నాకు కూడ కొన్ని తెలిసేయి. అయినా అతను నిన్ను

సూపర్ హీరో

ప్రేమగా చూస్తే చాలన్న కోరికతో నేను తెలియనట్లు వున్నాను. కొన్నాళ్ళ కాపురానికే నీకంతగా మనసు విరిగితే జీవితాంతం నిన్ను పెళ్ళి పేరుతో ఎలా సర్దుకోమని చెప్పగల్గుతాను! నీ నిర్ణయాన్ని కాదనను. లాయర్‌ని వెంటనే పిలిపిస్తాను'' అన్నాడు రాజన్న.

రజని మొహం వికసించింది.

భర్తతో విడిపోవడానికి ఆనంద పడే స్త్రీ అతనితో ఎంత నరకం అనుభవించి వుండవచ్చునో రాజన్న ఊహకి అందలేదు.

★ ★ ★ ★ ★ ★

గోపాల్రావుకి స్పృహ వచ్చేసరికి ఎదురుగా, కూర్చొని వున్నాడు గణేశన్. అతన్ని గుర్తుపట్టి కొద్దిగా ఆశ్చర్య పోయేడు గోపాల్రావు.

''మీరు?'' అన్నాడు తడబాటుగా.

''ఆవు! నేనుదా గణేశన్‌ని'' అన్నాడు గణేశన్

''నన్ను చూడటాని కొచ్చేరా? థాంక్స్!''

''చూడటానిదా కాదు. మీకుదా ఏక్సిడెంటయిన దగ్గర్నుండి ఇక్కడే వున్నాము'' అన్నాడు గణేశన్.

''అంటే.. నన్ను.. మీరే జాయిన్ చేసారా? మీ ఋణం ఎన్నడూ తీర్చుకోలేను. రాత్రి ఒక పార్టీ నుండి వస్తున్నాను. కాస్త మందెక్కువయి... నన్ను కాపాడినందుకు మీకు కృతజ్ఞతలు!'' అన్నాడు గోపాల్రావు కృతజ్ఞతగా చూస్తూ.

''అడడ! నిన్నుదా బ్రతికించింది నేను కాదు. నిఖిలేశ్వరమ్మ'' గణేశన్ జవాబు విని ఆశ్చర్య పోయేడు గోపాల్రావ్.

''వ్వాట్! నిఖిల నన్ను బ్రతికించిందా?'' అన్నాడు విస్తుపోతూ.

గణేశన్ జరిగిన సంగతంతా వివరించి ''నీ కొడుకుదా నీకు రక్తం ఇచ్చి బ్రతికించేడు. వాడుదా జైలుకి పోయినప్పుడు నీవుదా మొగమెత్తి చూడలేదు'' అన్నాడు నిష్ఠూరంగా.

బదులుగా గోపాల్రావు మొహం మ్లానమయ్యింది కంటిలో నీరూరింది. గణేశన్ గమనించనట్లుగా లేచి నిలబడి ''నేనుదా వస్తాను మరి!'' అంటూ బయటకి నడిచేడు.

★ ★ ★ ★ ★ ★

విజయేంద్ర కేసు మరలా హియరింగు కొచ్చింది. అతను నటించిన సినిమాలు రెండు నగరంలో విజయఢంకా మోగించడంతో అతని అభిమానులు రెట్టింపుగా కోర్టుకి హాజరయ్యేరు.


ఆ రోజు కోర్టు ఆవరణలో గోపాల్రావుని చూసి ఆశ్చర్య పోయింది నిఖిలేశ్వరి. అతను కూడ ఆమెవైపే చూశాడు. నిఖిలేశ్వరి చూపులు తిప్పుకొని నడిచింది.

హియరింగు మొదలైంది.

జగన్నాథ నాయకర్ తన వాదన ప్రారంభించేడు.

''చాదర్‌ఘాట్ చంచల ఒక వేశ్య. పడుపువృత్తి చేస్తూ ఆమె అనేకసార్లు పోలీసులకి పట్టుబడి జరిమానా చెల్లించిన కేసులు, సాక్ష్యాలూ వున్నాయి. ఆమెను ఒక ప్రముఖ హీరో ఒక పథకం ప్రకారం ప్లాను చేసి సినిమావేశాలిప్పిస్తానని మోసగించి రేప్ చేయాల్సిన అగత్యం ముద్దాయికి ఏవిధంగా కల్గిందో కోర్టువారు పరిశీలించగలరని కోరుతున్నాను'' అనగానే కోర్టులో చిన్నగా నవ్వులు వినిపించాయి

''ఇక హేమ, గిరిజ అనే అమ్మాయిల



విషయానికొస్తే వారిద్దరూ జూబ్లీ హిల్స్‌లో వున్న స్టుడియోలో హీరో భారతమాత షూటింగ్‌లో కలిసేరు. వారిని లంచ్ బ్రేక్‌లో హీరో కారెక్కించుకొని వనస్థలిపురం అవతల విజయవాడ రోడ్డులో రేప్ చేసేడని పోలీసుల కథనం. వారిద్దర్నీ హీరో అంత దూరం తీసుకెళ్ళ డానికి కనీసం రెండు గంటల కాలం పడుతుంది. వెళ్ళిన తర్వాత ఒక అమ్మాయిని హీరో రేప్ చేయడానికి ప్రయత్నించినప్పుడు రెండో అమ్మాయి పారిపోవడానికి ప్రయత్నించదా? హీరో ఇద్దర్నీ ఒక్కసారిగా రేప్ చేయలేడుకదా! ఇకపోతే సెప్టెంబరు 1వ తేదీన లంచ్‌బ్రేక్‌లో హీరో స్టుడియో వదలి పోనట్లు ఆ సెట్లోని నిర్మాత, డైరెక్టరు, హీరోయిన్ తదితర టెక్నీషియన్స్ చెబుతున్నారు వారిని బోనులోకి పిలిచి సాక్ష్యాలు తీసుకోవాల్సిందిగా కోర్టు వారిని ప్రార్థిస్తున్నాను" అన్నాడు నాయకర్.

బదులుగా జడ్జి అనుమతితో వారందరిచేత సాక్ష్యాలు ఇప్పించేడు నాయకర్.

'శిక కోకిల, చంచల వీరి గురించి మరొకసాక్ష్యం వుంది. వీటిని జడ్జిగారు వీడియో క్యాసెట్ ప్లేయర్‌లో చూసి ముద్దాయిమీద నేరాలు మోపి సాక్ష్యానికి సిద్ధపడిన వారి పవిత్ర జీవితాల్ని పరిశీలించగలరు" అంటూ క్యాసెట్స్‌ని జడ్జిగారు ముందుచేడు నాయకర్.


కోర్టు మర్నాటికి వాయిదా పడింది.

* * * * *

విజయేంద్ర ఇక గెలవడం ఖాయం అని అనిపించగానే శ్యామసుందర్ పట్టలేని ఉత్సాహంతో బార్‌కి వెళ్ళేడు. అతను రెండో రౌండ్‌లోకి రాగానే "గురువుగారూ నమస్కారం!" అంటూ ప్రవేశించాడు అనకాపల్లి వీర్రాఘవులు బార్‌లోకి.

"శ్యామసుందర్ అతనివైపు నవ్వుతూ చూసి "రామిత్రమా రా! మళ్ళీ బెల్లం అమ్ముడయిపోయిందేంటి! ఇలా వచ్చే సేరు!" అన్నాడు ఉత్సాహంగా నవ్వుతూ.

"అదేంకాదు గురూ! ఆ నా కొడుకు సదవి వూడిందిగా! ఆ సుధీర్‌గాడి పని



శ్రీ సుమన్‌తో
శ్రీమతి మన్నెం శారద,
వంశీకృష్ణ.

సూపర్ హీరోతో ఫ్యాన్స్ బుక్ కూడా

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సినీనటుడు సుమన్ జీవితం ఆధారంగా ప్రముఖ రచయిత్రి శ్రీమతి మన్నెం శారద వ్రాసిన 'సూపర్ హీరో' నవలను "వంశీకృష్ణ", తమ సంస్థ గాయత్రీ సుమన్ పబ్లికేషన్స్ తరపున తొలి నవలగా ప్రచురిస్తున్నారు. ఈ నవలతోబాటు సుమన్ నటించిన చిత్రాల ఫోటోలు, ప్రముఖుల అభిప్రాయాలతో ఒక బుక్‌లెట్ కూడా ఉచితంగా అందజేయబడుతుంది అని పబ్లిషర్స్ ప్రకటించారు.

చెప్పాలని! దమయంతి కేసు తిరగ లాగించు గురూ!" అన్నాడు వీర్రాఘవులు బ్రతిమాలుతూ.

శ్యామసుందర్ నవ్వి "నాకు గుర్తుంది బ్రదర్! టైము కోసం చూస్తున్నాను. నీవు ధైర్యంగా సాక్ష్యం చెబితే! నేను ముందుకి ప్రొసీడవుతాను" అన్నాడు.

వీర్రాఘవులు శ్యామసుందర్‌తో చెయ్యికలిపేడు.

శ్యాసుందర్, వీర్రాఘవుల్ని నాయకర్ దగ్గరికి తీసుకెళ్ళేడు.

"ఈ కేసుని సి.ఐ డి బ్రాంచికి అప్పగిస్తే అన్ని విషయాలూ బయట కొస్తాయి. మీరు వెళ్ళి అపోజిషన్ పార్టీ లీడర్ పల్లంరాజుగారితో మాట్లాడండి. ప్రయోజన ముంటుంది అని సలహా ఇచ్చేడు నాయకర్.

పల్లంరాజుతో మాట్లాడిన మర్నాడే పెద్ద మొత్తంలో పాత రూలింగ్ పార్టీ చేసిన అన్యాయం వెలుగులోకి వచ్చింది. అపోజిషన్ పార్టీ చేపట్టిన బంద్‌తో సుధీర్‌కుమార్‌ని అరెస్టు చేసేరు.

ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంటు ఇన్వెస్టిగేషన్ ప్రారంభించి దమయంతి కేసు తిరగదోడటం ప్రారంభించింది. దమయంతిది హత్య కాని ఆత్మహత్య కాదని పేపర్లు వ్రాయడం ప్రారంభించేయి. రోజుకో మలుపుతో దమయంతి కేసు బయటపడసాగింది. వీర్రాఘవులు ఇచ్చిన స్టేట్‌మెంటుతో, సాక్ష్యాధారాలతో కేసు కోర్టు కొచ్చింద.

* * * * *

ఏజ్‌డ్‌హోమ్‌కి వెళ్ళి వారికి బట్టలిచ్చి అలసిపోయి ఇంటికి తిరిగి వచ్చింది నిఖిలేశ్వరి.

విజయేంద్ర షూటింగ్ నుండి ఇంకా తిరిగి రాలేదు. స్నానం ముగించి ఆమె హాల్లో కొచ్చి భగవద్గీత చదువుతూ కూర్చుంది. అయినా మనసెందుకో దాని మీద లగ్నం కావడం లేదు. ఏ అన్నెమూ పున్నెమూ ఎరుగని తన కొడుకు ఏ దురదృష్టం

వలనో జైలు పాలయ్యేడు. అపనిందలకి గురయ్యేడు. చిన్న వయసులోనే ఎంతో మనోభారాన్ని మోసేడు. రేపు విడుదలయినా అతను నిర్దోషని లోకం నమ్ముతుందా! ఏదో చేసే వుంటాడు అని నిజాన్ని నమ్మకుండా చెవునే విని సంతోషపడే జనమే ఎక్కువ! తన కొడుకు హీరో! పబ్లిక్ ఫిగర్! ఈ నిజాన్ని లోకానికి ఎవరు చాటి చెబుతారు! ఈ నింద వాడెలా బాపుకుంటాడు! కృష్ణుడు కూడ జైల్లో పుట్టాడు. అపనిందలకి గురయ్యేడు. అయినా అతన్ని దేవుడని పూజిస్తోంది లోకం! తన కొడుకు కూడ నిజానిజాలు బయటపడి నిర్దోషి అని అందరికీ తెలిస్తే చాలు!

పాఠకులే సెక్స్ కథలు కావాలంటున్నారా?

పాఠకులే సెక్స్ కథలు కావాలనుకుంటున్నారన్న మాట వాస్తవమే. కాని పచ్చిశృంగార కథలు మాత్రం ఏ పాఠకుడు కోరుకోరు. నేడు వస్తున్న పత్రికల్లో సెక్స్ కథలు పతాకస్థాయికి చేరుకున్నాయి. మొదట రచయితలు సెక్స్ కథలు వ్రాసి అలవాటు చేయుట వల్లనే పాఠకులు సెక్స్ కథలకు అలవాటు పడ్డారు. ఇప్పుడు 'పాఠకులు కోరుచున్నారు మేము వ్రాస్తున్నాం' అంటున్నారు రచయితలు. ఏ పాఠకుడైన కాలక్షేపంకొరకు ఇంటికి తీసుకొని వెళ్లి చదువుదామనుకునే వారపత్రికలలో పచ్చి శృంగార కథలు వుండాలని అనుకోడు.



అలవాటు

\- బేరా చినబాబు (బాబ్జీ)

ఆమె ఆలోచనల్లో ఆమె వుండగానే ఫోను రింగయింది నిఖిలేశ్వరి వెళ్ళి రిసీవర్ అందుకొంది.

"హలో! నేను!" అన్నాడు అవతల నుండి గోపాలరావు. ఆమె వెంటనే ఆ కంఠస్వరాన్ని గుర్తుపట్టింది.

"నమస్కారం! చెప్పండి" అంది గంభీరంగా.

"నువ్వు నాకు ఏక్సిడెంటయినప్పుడు చాల సహాయం చేసేవని తెలిసింది. నన్ను ఎంతో రిస్క్ తీసుకొని హాస్పిటల్లో జాయిన్ చేసేవని చెప్పేరు గణేశన్ గారు. నీకెలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలియడం లేదు" అన్నాడు గోపాలరావు.

"అంత అవసరం ఏమీ లేదు లెండి. మనిషిగా అది నా బాధ్యత. ఆ స్థానంలో మీరే కాదు ఎవరున్నా నేను ఆ పనే చేసి వుండేదాన్ని!" అంది నిఖిలేశ్వరి.

"బాబు నాకు రక్తదానం కూడ చేసేడని తెలిసింది. నా స్వార్థంతో మీ ఇద్దర్నీ దూరంచేసుకొన్నాను" అన్నాడు గోపాలరావు గద్గదమైన కంఠస్వరంతో.

"ఒకే గ్రూపు కావడం వలన వాడు బ్లడ్ డొనేట్ చేసేడు. అంతకు మించిన ఘనకార్యం ఏమీ వాడు చెయ్యలేదు. మేం చేసిన సహాయానికి మనం విడిపోవడానికి అసలెలాంటి సంబంధమూ లేదు" అంది నిఖిలేశ్వరి గాంభీర్యంగా.

"అది... కాదు"

"చెప్పండి!"

"తిరిగి మనం కలిసి వుండడానికి వీలులేదా?" చాల జాలిగా అడిగేడు గోపాలరావు.

నిఖిలేశ్వరి అతని ప్రశ్నకి చిన్నగా నవ్వింది.

"మనం విడిపోయింది అభిప్రాయ భేదాలతో. కృతజ్ఞత మనల్ని కలిపి వుంచగలదని నేను అనుకోవడం లేదు. ఆ సంగతి మాట్లాడడం ఇప్పుడు సబబు కాదు" అంది ఖచ్చితంగా.

ఆమె జవాబు విని అతను హతాశుడయినట్టు ఒక క్షణం మౌనంగా వుండి పోయేడు.

"ఈ మార్పు మంచి వైపు మిమ్మల్ని నడిపిస్తే చాల సంతోషిస్తాను. ఉంటాను" అంటూ ఆమె ఫోను పెట్టేసింది.

గోపాలరావు ఫోనుతో ఆమె మనసు గజిబిజిగా తయారయ్యింది కాస్సేపు.

తిరిగి మనసుని కుదుట పరచుకొని ఆమె భగవద్గీత చదవడం ప్రారంభించింది.

* * * *

కేసు తిరిగి హియరింగ్ కొచ్చింది.

ఈ సారి జగన్నాథ నాయకర్ అట్టే శ్రమ పడకుండానే కేసు విడిపోయింది.

ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తుల ప్రోద్బలంతో, పట్టుదలతో తాము సాక్ష్యాలు చెప్పవలసి వచ్చిందని అసలు తాము విజయేంద్రని సినిమాల్లో తప్ప విడిగా చూడనే లేదని తమంతట తాముగా ఒప్పుకున్నారు చంచల, హేమ, గిరిజ.

కోకిల కూడ ఏడుస్తూ జరిగిన సంగతులన్నీ కోర్టుకి విన్నవించుకొంది. జడ్జిగారు క్యాసెట్స్ అన్నీ చూసిన మీదట సాక్ష్యాల పూర్వాపరాలు ఆలోచించి విజయేంద్ర నిర్దోషి అని నిర్ణయించి విడుదల చేసేరు.

కోర్టులో అతని అభిమానులు, శ్రేయోభిలాషుల కోలాహలానికి సందడికి అంతు లేకుండా పోయింది.

జడ్జి తీర్పు వినగానే నిఖిలేశ్వరి రజని భుజం మీద చెయ్యి నొక్కి పట్టింది గట్టిగా.

"ఆంటీ!" అంది రజని ఆందోళనగా.

నిఖిలేశ్వరి కళ్ళు అవిరామంగా వర్షిస్తున్నాయి.

"మీరు ఎగ్జయిట్‌మెంటుకి గురవుతున్నారాంటీ! పదండి ఇంటికి వెళ్దాం!" అంది రజని ఆమెను లేవదీస్తూ.

తనని చుట్టబెట్టిన అభిమానుల్ని తప్పించుకొని తల్లి దగ్గరకి జేరడానికి అతనికి అరగంట పైనే పట్టింది.

అతను దగ్గర కొచ్చి తల్లి కాళ్లకి నమస్కరించ బోతుంటే ఆమె చిన్నపిల్లలా అతని గుండెకి చేరబడి వెక్కెక్కి యేడ్చింది.

అతను ఓదారుస్తున్నట్టుగా ఆమె వీపు మీద చెయ్యి వేసేడు ఆర్తిగా.

* * * *

"మీ కోసం ఎవరో వచ్చేరయ్యా!"

పనిమనిషి చెప్పిన మాటలు విని "రమ్మన మను" అని చెప్పేడు విజయేంద్ర.

ఆమె లోపలికి వస్తుంటే అతను లేచి నిలబడి "నమస్కారం" అన్నాడు.

ఆమె అతని అందాన్ని, వినయాన్ని, సంస్కారాన్ని చూసి అబ్బుర పడుతూ ప్రతినమస్కారం చేసింది.

"నా పేరు గాయత్రి. ప్రముఖ దిన పత్రిక జనవాహిని జర్నలిస్టుని. మిమ్మల్ని ఇంటర్వ్యూ చెయ్యాలని వచ్చేను" అందామె.

"అడగండి!" అన్నాడతను ఆమెను కూర్చోమని చెబుతూ.

ఆమె అడిగిన ప్రశ్నలన్నిటికి అతను వినయంగా జవాబులు చెప్పేడు.

"మీ పట్ల ఈ విధంగా ప్రవర్తించి మిమ్మల్ని దోషిగా చేసిన వ్యక్తులపై మీకు ద్వేషం లేదా?" అందామె ఆఖరి ప్రశ్నగా.

అతను చిరునవ్వు నవ్వేడు.

"లేదు. ఎవరి పరిధిలో వారు తమకి అనుకూలంగా మాత్రమేఆలోచించు కుంటారు. వారి విధానంలో వారు కరెక్టేమో! ఒక వ్యక్తిని అన్యాయంగా ఇరికిస్తున్నామని వారు ఆలోచించి వుండక పోవచ్చు!"

అతని జవాబు విని ఆమె ఆశ్చర్యపోయింది.

"జైలు జీవితం మీకేం నేర్పింది?"

"బ్యాలెన్స్‌గా వ్యవహరించడం. నేను జీవితంలో అప్ అండ్ డౌన్ రెండూ చూశాను. ఏదీ స్థిరం కాదు ఏదీ మన చేతిలో లేదన్న నిజం నాకు తెలిసింది. ఇక్కడిక ఎలాంటి కష్టం వచ్చినా నేను స్థయిర్యంగా ఎదుర్కోగలను"

ఆమె ఇంటర్వ్యూ పూర్తి చేసి అతని వైపు చూసింది.

పసితనం వీడని ఆ పసిడి మొహంలో వేదాంత ఛాయలు కూడ పడటం ఆమె గమనించింది.

సూపర్ హీరో

స్త్రీలని ఎంతో గౌరవించే ఇతనా ఇలాంటి అభియోగాలతో జైలు కెళ్ళేడు అని ఆమె విస్తుపోయింది. అతన్ని చూస్తే పరిపక్వత వున్న ఏ స్త్రీకయినా ఇలాంటి కొడుకు వుంటే ఎంత బాగుండును! అనిపించక మానదు.

ఆమె అతన్నుండి వీడ్కోలు తీసుకొని వెళ్ళిపోయింది.

ఫోను రింగయితే అందుకొన్నాడు విజయేంద్ర.

"నేను కరంచంద్ గాంధీని"

"నమస్కారం" అన్నాడు విజయేంద్ర ఏ మాత్రం తొణకకుండా.

"కంగ్రాట్స్! మీరు విడుదలయ్యేరని విన్నాను"

"థాంక్స్! మీరు రాజీనామా చేసేరని విన్నాను. ఎందుకలా జరిగింది!" అన్నాడు విజయేంద్రసౌమ్యంగా.

"నక్సలైట్ల విషయంలో అప్పటి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం నాకు సరైనదనిపించక అలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది."


"మీరు తీసుకొన్న నిర్ణయం మంచిదే. తిరిగి మిమ్మల్ని సర్వీసులోకి తీసుకోవాలని ఆలోచిస్తున్నట్టుగా విన్నాను. మీకు మంచి జరిగి తీరుతుంది."

"థాంక్యూ!" అతను ఫోను పెట్టేసేడు.

విజయేంద్రకి పీయూష గురించి అడగాలని వున్నా మనసు అదుపులో పెట్టుకున్నాడు. పీయూష ఇంతవరకూ తనని చూడ రాలేదు. గాంధీ తనకెందుకు ఫోను చేసేడు! నిజంగా అతను రిలైజ్ అయ్యేడా!

అతని ఆలోచనల్లో అతనుండగానే షూటింగ్ టైమయిందని అతని పి. ఏ. హెచ్చరించడంతో విజయేంద్ర షూటింగ్‌కి బయల్దేరేడు.

అతనెళ్ళాక నిఖిలేశ్వరి ఇంట్లోనే కూర్చుని వుంది. ఆ రోజు ఆమెకు శెలవు. విజయేంద్ర గది సర్దాలని ఆమె లేస్తుండగా కాలింగ్ బెల్ మోగింది.



ఆమె వెళ్ళి తలుపు తీసింది.

ఎదురుగా గాంధీ, సుందరమ్మ పీయూష నిలబడి వున్నారు. వారి వెనుక వెంకటస్వామి నవ్వుతూ నిలబడ్డాడు.

గాంధీ ఆమెను చూసి చేతులు జోడించేడు.

నిఖిలేశ్వరి ప్రతి నమస్కారం చేసి "రండి" అంది ఆదరంగా.

గాంధీ వెనుక సుందరమ్మ, పీయూష, స్వామి లోనికి వచ్చేరు. నిఖిలేశ్వరి వారినందరిని కూర్చోబెట్టింది.

పీయూష 'ఆంటీ' అంటూ నిఖిల పక్కకి వచ్చి కూర్చుంది.

నిఖిల పీయూషని దగ్గరకి తీసుకొని "బాగా చిక్కి పోయేవమ్మా!" అంది

ప్రేమగా

"మీరు కూడ!" అంది పీయూష ఆమె మీద వాలిపోతూ.

నాయర్ అందరికీ కాఫీలు తెచ్చేడు.

"నన్ను క్షమించండి!" అన్నాడు గాంధీ పొడిగా. నిఖిలేశ్వరి అతని వైపు ఆశ్చర్యంగా చూసింది.

"మీ వ్యక్తిత్వాన్ని తప్పుగా అర్థం చేసుకొన్నాను. ఆడది అంటే అణిగిమణిగి వుండే వస్తువని మగవాడి ఆనందానికి అవసరానికి మాత్రమే పనికి వచ్చే ప్రాణి అనే నా భావనని తుడిచేసేరు మీరు. మగవాడు లేకుండా స్త్రీ మనగలదు కాని ఆడది లేని మగవాడి బ్రతుకు నిరర్థకమని తెలుసుకొన్నాను నా భార్య లేక నా ఇల్లు వెలాతెలా బోయింది సినీ నటుడనే నిరసన భావంతో నా కూతురుకి అడ్డు తొలగించుకొనేందుకు చట్టాన్ని నా చేతిలోకి తీసుకొని దురుసుగా ప్రవర్తించేను" అన్నాడు గాంధీ బాధాతప్త కంఠంతో

"అంత పెద్ద మాటలు దేనికి! అందరం పరిస్థితులకి బానిసలం జరిగిన దాన్ని మరచి పోదాం!" అంది నిఖిలేశ్వరి

"దానికి పెనాల్టీ కట్టుకుంటే పోతుందిగా!" అన్నాడు స్వామి కొంచెం చొరవ తీసుకొని నవ్వుతూ

"ఏమిటది?" అర్థం కానట్లుగా అడిగేడు గాంధీ

"మనమ్మాయి గారిని విజయేంద్ర

సూపర్ హీరో

గారికిచ్చి వివాహం జరిపించడమే!" అన్నాడు స్వామి.

బదులుగా నిఖిలేశ్వరి వైపు చూసి చూపులు దించుకొన్నాడు

"వారికి చేసిన అపకారానికి అంత పెద్ద కోరిక కోరగల ధైర్యం నాకు కల్గడం లేదు" అన్నాడు గాంధీ అపరాధిలా తల దించుకొని


"ఈ కోరిక మీరు క్రొత్తగా కోరనవసరం లేదు నాకెన్నడో వున్నదే! అయితే జైలు నుండి వచ్చేక విజయ్ ప్రవర్తనలో చాల మార్పు వచ్చింది. చిలిపితనం పోయింది. ఒక మునీశ్వరుడులా వుంటున్నాడు దేని మీదా కోరిక వున్నట్లు కనిపించడు" అంది నిఖిల బాధగా

"అతను మునీశ్వరుడైతే నేను మేనకనవుతాను చెప్పు ఆంటీ!" అంది పీయూష నిఖిలేశ్వరి చెవిలో గుసగుసగా

"ఫర్వాలేదు. ఈ మధ్య నీ తెలుగు పరిజ్ఞానం పెరిగి పోయినట్లుంది. అంతవసరం లేదు. నేను త్వరలో నే ముహూర్తం నిర్ణయించి కబురు చేస్తాను" అంది నిఖిలేశ్వరి.

గాంధీ కుటుంబం చేతులు జోడించి బయల్దేరుతుంటే గుమ్మం దాక వచ్చి నిలబడింది నిఖిలేశ్వరి

★ ★ ★ ★ ★



అది గణేశన్‌గారి కొత్త చిత్రం.

సెంట్రల్ జెయిల్లో షూటింగ్ జరుగుతోంది.

విజయేంద్ర షూటింగ్ విరామంలో గణేశన్ గారిని దగ్గరికి పిలిచి "ఇలా రండి" అంటూ ముందుకి నడిచేడు.

"ఎన్నదా విశేషం?" అంటూ అతని వెనుక గునగునా నడిచేడు గణేశన్

విజయేంద్ర అతనికేం చెప్పకుండా చాల లోపలికి తీసుకెళ్ళి ఒక సెల్ దగ్గర నిలబడ్డాడు

గణేశన్ అర్థం కానట్టు చూశాడతని వైపు.

"ఈ సెల్ చూశారా?" అన్నాడతను వెనుతిరిగి గణేశన్ వైపు చూస్తూ

గణేశన్ సెల్‌ని పరీక్షగా చూశాడు.

ఎగుడు దిగుడు మట్టి నేలతో దుర్గంధంతో పక్కనున్న డ్రైనేజి పైప్ పగిలి నీళ్ళు లోపలకి చిందుతుంటే చిత్తడిగా వుంది

"ఒరు నిముసందా (ఒక్క నిముషం) ఇక్కడ నిలబడలేం పోదాం పద!" అన్నాడు గణేశన్ ముక్కు మూసుకొంటూ

విజయేంద్ర అతని వైపు నిర్లిప్తంగా చూసి చిన్నగా నవ్వుతూ "ఈ గదిలో ఆరు నెలలు పైన ముగ్గురు మతిస్థిరం లేని వ్యక్తులతో వాసం చేసేను" అన్నాడు

గణేశన్ అతని వైపు నివ్వెరపోయినట్లు చూసి "అడడ! రొంబ అన్యాయం! నీవు ఇందులో వుండేవా?" అన్నాడు

విజయేంద్ర తల పంకిస్తూ ముందుకి నడిచేడు

గణేశన్ కళ్ళ నిండా నీళ్ళు నిండేయి ఇంత సుకుమారుడు, మంచి కుటుంబంలో పుట్టిన వ్యక్తి ఇంత నికృష్టమైన జీవితాన్ని గడపవలసి వచ్చినందుకు అతను కుమిలిపోయేడు

విజయేంద్ర మాత్రం తనకేం పట్టనట్టు షూటింగ్‌లో పాల్గొన్నాడు

షూటింగు విరామంలో తనని కలుసుకోవడానికి వచ్చిన వ్యక్తిని చూసి ఆశ్చర్యపడ్డాడు విజయేంద్ర

అతను గోపాల్రావు!

ఇద్దరి చూపులూ క్షణం కలిసి విడిపోయేయి

"నిన్ను చూడాలని వచ్చేను" అన్నాడు గోపాలరావు గొంతు పెగుల్చుకొని

విజయేంద్ర మౌనం వహించేడు

"నువ్వు నాకు రక్తదానం చేశావని. "

"అదంత ఘనకార్యం కాదు గోపాలరావుగారూ! వంట్లో వుండాల్సిందాని కన్నా ఎక్కువ రక్తం వుందన్నారు డాక్టర్లు! అందుకని ఇచ్చేను దీన్ని మీరు గొప్ప విషయంగా భావించకండి!" అన్నాడు నవ్వుతూ

గోపాలరావు దెబ్బతిన్నట్లు చూశాడు

"మీ అందరి అభిమానంతో నేను బయటికి వచ్చేను అదే నాకు ఆనందం వస్తాను షాట్ టైమయి పోయింది" అంటూ సెట్లోకి నడుస్తున్న విజయేంద్రని నిర్లిప్తంగా చూస్తూ బయటికి నడిచేడు గోపాలరావు

తెంచుకొనేవరకు తాడుని లాగి తిరిగి ముడి వేసుకోవాలని ప్రయత్నించటం అవివేకం అని అతనికి తెలిసొచ్చింది

★ ★ ★ ★ ★

"కరుణాకర్ అరెస్టయ్యేడట! తిరిగి గాంధీగారిని రీ ఇన్స్టేట్ చేసుకున్నారట!" అంటూ పేపర్ చదివి చెప్పింది నిఖిలేశ్వరి కొడుకుతో

"రెండో వార్త మంచిదే! మొదటి న్యూసే ఐ ఛ కల్గిస్తోంది!" అన్నాడు విజయేంద్ర షూ లేసు ముడి వేసుకుంటూ

"ఎందుకని?" అంది నిఖిలేశ్వరి కొడుకు వైపు ఆశ్చర్యంగా చూస్తూ

"వాడు మొదటి నుండి దుర్మార్గుడు కాదు డబ్బు మీద విపరీతమైన వ్యామోహం వాణ్ణలా తయారు చేసింది పైగా అతనిప్పుడు రజని భర్త రాజన్న అల్లుడు. వారి వైపు నుంచి ఆలోచించినా ఇది బాధాకరమైన విషయమే కదమ్మా!" అన్నాడు విజయ్.

కొడుకు ఆలోచనా విధానానికి అబ్బురపడింది నిఖిలేశ్వరి

"నీకో సంగతి చెప్పాలి!"

"ఏంటది?"

"నీకు పెళ్లి నిశ్చయం చేసేను"

"మంచిది ముహూర్తం ఎప్పుడు?"

"అంతేకాని పిల్ల ఎవరు అని అడగవా?"



షరన్ ఫాస్టర్



కుమార్ బంగారప్ప

బెంగుళూరులో షూటింగ్

ఇంగ్లీషు కరాటే చిత్రం 'ది బ్లూ క్రిస్టల్'

హాంగ్‌కాంగ్ చిత్ర పరిశ్రమలో బాగా పేరొందిన దర్శకుడు లీస్టోనన్ ఒక ఇంగ్లీషు కరాటే చిత్ర నిర్మాణాన్ని మన దేశంలో ప్రారంభించారు. ఆ చిత్రం పేరు 'ది బ్లూ క్రిస్టల్'.

హాంగ్‌కాంగ్‌లోని డ్రాగన్ ఫిలింస్ ప్రొడక్షన్ యూనిట్ బెంగుళూరును తమ చిత్ర నిర్మాణానికి ఎన్నుకున్నది విశేషమేమంటే ఈ చిత్రంలో కన్నడ నటుడు కుమార్ బంగారప్పకు అవకాశం లభించటమే. ఇది కన్నడ చిత్ర పరిశ్రమకే కాకుండా భారతీయ చిత్ర పరిశ్రమకే గర్వకారణం. బంగారప్ప నటనను నిర్మాత చెంగ్ ల్యూగాన్ కూడా మెచ్చుకున్నారట. జూలై 13 న బెంగుళూరు రైల్వేస్టేషన్‌లో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. బెంగుళూరు ప్యాలెస్, గవిగంగాధరేశ్వర ఆలయం, అశోకా హోటల్ వంటిచోట్ల షూటింగ్ కార్యక్రమాలు చోటుచేసుకున్నాయి ఈ చిత్రం మూలంగా బసవనగుడి, దొడ్డగణేశ ఆలయం అంతర్జాతీయ స్టార్ వ్యాల్యూని పొందబోతోంది బెంగుళూరులో షూటింగ్ ముగించుకొని చిత్ర యూనిట్ మైసూరుకు పయనమవుతోంది కర్నాటకలో 40 రోజులకు పైగా షూటింగ్ జరుపుకుంటుంది

కుమార్ బంగారప్పతో పాటు కన్నడ నటీనటులు అవినాష్, చంద్రికలు కూడా ఈ చిత్రంలో నటిస్తున్నారు. మన దేశ నటీనటులతో నిర్మిస్తున్న ఈ చిత్రం విజయవంతం కాగలదని ఆశిద్దాం

సూపర్ హీరో

"అడగను మా అమ్మ నాకు తగిన పిల్లనే చూస్తుందన్న నమ్మకం నాకుంది" అన్నాడు విజయేంద్ర సిన్సియర్‌గా


'అంటే, నా నిరీక్షణ వృధా అన్నమాట! మీ అమ్మగారు ఎవరి పేరు చెబితే వాళ్ళ మెడలో తాళి కట్టేస్తావన్న మాట!" అంటూ బుంగ మూతి పెట్టి ప్రవేశించింది పీయూష

నిఖిలేశ్వరి మెల్లిగా ఆ గదిలో తప్పుకొంది

విజయ్ చలించిన హృదయంతో ఆమె వైపు చూశాడు

ఆ వెంటనే ఆర్తితో చేతులు చాచాడు

ఆ అవకాశం కోసమే చూస్తున్నట్లుగా



వున్న పీయూష అతని చేతుల్లో వాలిపోయింది

ఎన్నో యుగాల తర్వాత కలిసిన ప్రేమికుల్లా వారు ఒకరినొకరు హత్తుకు పోయేరు కళ్ళు అవిరామంగా వర్షించసాగేయి మౌనమే భాషగా క్షణాలు దొర్లిపోసాగేయి'

* * * * *

రజని విమానం ఎక్కబోతూ అందరి వైపూ చూసింది రాజన్న దంపతులు, నిఖిలేశ్వరి, గాంధీ దంపతులు విజయేంద్ర, పీయూష ఆర్తిగా ఆమె వైపే చూస్తూ నిలబడ్డారు

రజని అందర్నీ వదలి విజయేంద్ర, పీయూషల దగ్గరకొచ్చింది

"నా మనసుకిప్పుడెంతో ప్రశాంతత లభించింది స్టేట్స్‌లో నేను కంప్యూటర్ కోర్సు పూర్తి చేసేక నా భవిష్యత్తు గురించి సరైన నిర్ణయం తీసుకొంటాను మీ వివాహానికి నేను వుండలేక పోతున్నందుకు విచారంగా వుంది అయినా మీరు కలకాలం సుఖంగా వుండాలని మాత్రం కోరుకొంటున్నాను" అంది.

ఆమె అందరి దగ్గరా వీడ్కోలు తీసుకొని విమానం ఎక్కింది. కొద్ది క్షణాల్లో విమానం పైకి లేచి కనిపించనంత దూరం సాగిపోతుంటే అందరూ బయటికి వచ్చేరు

విజయేంద్ర పీయూష వేరే కారులో బయల్దేరారు. స్నేహితురాలు వెళ్ళిపోయిందన్న వేదనతో ఆమె దిగులుగా వుంది.

విజయేంద్ర ఆమె బాధ మరపించేందుకు ఏవో కబుర్లు చెబుతున్నాడు ఇంతలో కారు విస్సు జెర్క్ ఇచ్చి ఆగింది కారుకి అడ్డంగా వచ్చిన ఇద్దరు వ్యక్తులు విజయేంద్రకి నమస్కరించి "మమ్మల్ని గుర్తు పట్టేరా సార్!" అన్నారు

"మిమ్మల్ని ఎలా మరచిపోతాను. బాగున్నారా!" అన్నాడు.

"బయట ఏం బాగుంటాం సార్! మళ్ళీ జైలుకే వెళ్ళిపోదాం అనుకుంటున్నాము" అన్నాడందులో ని ఒక వ్యక్తి

"అలాంటి పని చేయకండి రేపు ఇంటికి రండి. పాతిక వేలిస్తాను. ఏదైనా వ్యాపారం చేసుకోండి' అన్నాడు విజయేంద్ర వాళ్ళని అనునయిస్తూ.

"వ్వాట్ సార్! మా మొహాలకి పాతికవేలా? వద్దు సార్!" అన్నారు వాళ్ళిద్దరూ కోరస్‌గా పాడినట్టుగా.

"ఏం ఫర్వాలేదు. మీరు చేసిన మేలు ముందు ఇదెంత! రేపు తప్పక రండి!" అన్నాడు

కారు కదలి వెళ్ళిపోతుంటే "వాళ్ళని చూస్తే బెగ్గర్స్‌లా వున్నారు. అంత డబ్బిస్తానని ప్రామిస్ చేస్తున్నావేంటి?" అంది పీయూష ఆశ్చర్యంగా చూస్తూ.

"వాళ్ళు బెగ్గర్స్ కాదు పిక్‌పాకెటింగ్ వాళ్ల వృత్తి నేనున్న పక్క సెల్‌లో వుండేవారు నేనున్న సెల్‌లోకి డ్రైనేజి పైప్‌లోంచి ఒకలాంటి నీటిపాములు సెల్‌లోకి వచ్చేవి వాటి వలన నిద్ర పోవడానికుండేది కాదు నేను నిద్ర పోవడం కోసం వీళ్ళిద్దరూ రేకు పళ్ళెం మీద శబ్దం చేస్తూ ,తెల్లవార్లు కూర్చునేవారు శబ్దానికి పాములు వచ్చేవి కావు వీరి రుణం ఆంతకన్నా ఎలా తీర్చుకోగలను?" అన్నాడు విజయేంద్ర

పీయూష అతన్ని ఆరాధనగా చూస్తూ భుజాల మీద వాలిపోయింది

కారు వేగంగా ముందుకి దూసుకుపోయింది ఏ ఒడిదుడుకులూ లేని అతని బంగారు భవిష్యత్తులా!

(అయిపోయింది)

అంకితం

పట్టుదలకి ప్రతీక, విశిష్టమైన వ్యక్తిత్వానికి మారుపేరు సభ్యత సంస్కారాలకి ప్రతి రూపమైన సూపర్ హీరో సుమన్ తల్లిగారయిన శ్రీమతి కేసర్‌చందర్ గారికి-

(రిటైర్డ్ ప్రిన్సిపాల్ అండ్ ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్ యతిరాజా కాలేజి, మద్రాసు)

- కృతజ్ఞతాభివాదములతో

మన్నెం శారద

ప్రశ్నావళి
కె. రామలక్ష్మి

జి.టి.స్వామి, విశాఖపట్నం.

నన్ను అర్థంచేసుకున్న అందమైన భార్య కావాలని అనుకుంటున్నాను. మీ సలహా?

* ఆమె అలాగే అనుకుంటూందేమో ముందే కనుక్కోవడం మంచిదేమో ఆలోచించు -

ఆడవాళ్లంటే అపనిందలకే మరి మగవాళ్లు?

* అవివేయడానికే!

టి.వి. నారాయణ్, హుజూర్‌నగర్.

సంతకానికి ఆటోగ్రాఫ్‌కి తేడా ఏమిటి?

* సంతకం మనం పెట్టేది - ఆటోగ్రాఫ్ అడిగి అభిమానులు కోరేది.

టి. సునీత, న్యూ పాల్వంచ.

ఆడవాళ్లు ఉద్యోగాలు చేస్తున్నారు. మగవాళ్లు చేస్తున్నారు. అయినా యీ సమాజంలో మగవాడిమాటే చెల్లుతుంది ఎందువల్ల?

* ఇది మాన్‌మేడ్. వినలేదా?!

చిన్నకథలు కొన్ని రాసినాను. రచయిత్రిగా పేరు రావాలంటే ఏమి చేయాలో దయచేసి తెలియచేస్తారా?

* 'ఏసంపాదకున్నైనా సంప్రదించండి. ఈ మధ్య వారు ప్లాటులు నిర్దేశించి వచ్చిన వారికి - (ప్లాటుకాదు - రచయిత!) సీరియల్ రాయపురమాయిస్తున్నారని విన్నా. ఇది దగ్గిరదారి. లేదూ రాసి-రాసి గెలిచి గెలిచి - నత్తనడకనాకూడా మీరాసించిన గమ్యం చేరవచ్చు.

వీరమాచనేని శ్రీధర్, విజయవాడ

రామలక్ష్మిగారూ మీ దృష్టిలో స్త్రీకి సమాజంలో ఉన్న స్థానమేది?

* అది - ఆమె తనకిచ్చుకుంటున్న పాటిదే - అయివుంటుంది ఏ స్త్రీ తనని తను వ్యక్తిగా గౌరవించుకోదో ఆమెకి వ్యక్తిగా స్థానం యీ సమాజం యివ్వదు అది స్త్రీలు ఎంత త్వరగా గ్రహిస్తే - అంత త్వరితంగా వారి స్థానం మెరుగుపడుతుంది.

డి.వి దుర్గాప్రసాద్, దేవరపల్లి.


మా ప్రశ్నలకు మీరు జవాబులు చెప్పన్నారు కదా? మీ ప్రశ్నలకు మేం సమాధానం చెప్పేదెప్పుడు?

* నే వేస్తే కద!! హ హ హ!

వి నిర్మలా ప్రియదర్శిని, పోరుమామిళ్ల.

అన్నిరంగాలలో సమానత్వం వుంటున్నా స్త్రీకి రక్షణలేదు ఉద్యోగం చేస్తూన్నా స్త్రీని చులకనగా చూస్తారు ఈ సమాజంఎప్పుడు మారుతుంది?

* స్త్రీలు మారినప్పుడేగాని సమాజం మారదు. అవమానానికి, అధికారానికి, అన్నిటికీ తలొగ్గి వుండడం - గొప్ప అనుకునే రోజులు కావు యివి. మనిషిగా గుర్తింపు కోరకపోతే - ఎవరూ ఇవ్వరా గుర్తింపు... అందుచేత స్త్రీలకి తమపై తమ దృక్పథం మారేదాకా - ఇంతే.



యు యు సుధారాణి, ఎమ్మిగనూరు

★ జీవితంలో అన్నిటి కంటే విలువైనదేది?

● ఆత్మవిశ్వాసం అది పోతే- అన్నీ పోయినట్టే!

★ విద్యాప్రమాణాలు నానాటికి దిగజారి పోడానికి కారణం ఏమిటి?

● అధికారంలో ఉన్న వారి- విద్యావసరాలకి అనుగుణంగా విద్యారంగం దిగజార్పుతం జరిగిపోతూ వస్తూంది. విద్యాప్రమాణాలు కిందికి దింపి- ఎక్కువ మందికి సౌకర్యాలు అవకాశాలు కల్గిస్తున్నామనుకుంటున్నారే గాని వేలాది యువజనుల భవిష్యత్తుపై దెబ్బ తీస్తున్నామన్న ఆలోచన లేదు విద్య గురించి విద్యారంగంలో నిపుణుల కంటే వ్యాపారస్తులకే చోటిస్తూ పే... పుస్తక ప్రచురణను కనీస విలువలకు దిగజార్చి- పుణ్యం కట్టుకుంటున్నారు రాజకీయవేత్తలు

★ జీవితంలో విజయం కంటే ఘర్షణ బలమా?

● ఘర్షణ బలమే- కాని విజయం- ఘర్షణ పడడానికి కొత్త ఉత్సాహాన్నిస్తూ వుంటుంది అందుచేత రెండూ అవసరమే

మస్తాన్, కొత్తగూడెం

★ ఈ రోజులలో ఆడపిల్లలు విద్యావంతులై కూడా ఈ పురుషాధిక్య ప్రపంచంలో స్త్రీల సమస్యలు స్త్రీలే కొని తెచ్చుకొంటూంటే అవి యింకా ఎక్కువ అవుతాయి స్త్రీలు ఎక్కువగా పురుషులనే ద్వేషిస్తూ వుంటారు కాని అందులో వారు చేసే తప్పులే 75% వుంటాయని తెలుసుకోలేక పోతున్నారు అని నా అభిప్రాయం

● అంటే చదువుకున్న స్త్రీలకంటే చదువుకోకుండావుంటే స్త్రీల సమస్యలు తగ్గిపోతాయనా? లేక ఆ మిగిలిన 25% తప్పులూ ఆడాళ్లే చేసేస్తూంటే ఏకంగా పురుషులు సమస్యలు పరిష్కరించేస్తారనా? నా కర్థం కాలేదు

★ ఈకాలం ఆడపిల్లలకి మీరిచ్చే సందేశం?

● అమ్మాయిల్లా బ్రతుకుతూ అబ్బాయిల్లా ఆలోచించడం కూడా అలవాటు చేసుకోవాలని

ఎన్. శివపార్వతి, భువనేశ్వర్

★ చేతి పనులలో ఆసక్తి కల్గిన సాధారణ స్త్రీని అమూల్యమైన కళా వస్తువుని రూపొందించాలని ఆకాంక్షతో కొన్ని వందల గంటలు వెచ్చించి ఆకుపచ్చ బట్టపై తెల్లని దారంతో తాజ్‌మహల్‌ను రూపొందించాను. ఇది అమూల్యమైనదిగా భావిస్తున్నాను మావారు దీన్ని హాస్యంగా తోసిపుచ్చారు దీనికి సముచితస్థానం, గుర్తింపు కావాలి

● ఫోటో తీయించండి స్త్రీల పత్రికలకి పంపండి వివరాలు వారికి రాయండి కాకిపిల్ల కాకికి ముద్దన్న మాట గుర్తు రాలేదా మీకు? అమూల్యం అనిపించింది మీకు-మీరు వెచ్చించిన సమయానికి విలువ కట్టలేరు కనుక కాని తాజ్‌మహల్ బియ్యపుగింజమీద చెక్కిన శిల్పి నేమనాలి?' చేతి పనులు సరదాకి చెయ్యాలి స్వంత కోసం చెయ్యాలి (కొన్ని) పత్రికలు, కొందరు రచయితలు- గోడలకి తగిలించమనీ, బల్లమీద పెట్టుకుంటే ఆ అందం వర్ణించలేమనీ, సోపుతో బొమ్మలు-వేరుసెనగ తొక్కలలో బొమ్మలు రాస్తుంటారు! అవి చదివినప్పుడల్లా వాటికి దుమ్ముగట్టా పడితే ఎలా తుడవాలని నేను బెంగపడిపోతూ వుంటాను!)

యువతా! కవితా!!

గన్ – పెన్

'గన్'తో
మహా అయితే – కొందర్ని
జడిపించవచ్చు'
కానీ – 'పెన్'తో
ఈ మహా విశ్వాన్నే
నడిపించవచ్చు!

–బి. సి. మల్లేశ్వరరావు

కట్నం

ఇది ముష్టే!
కాకపోతే
బిచ్చగాడు
మాత్రం 'పెళ్ళికొడుకు'
వేషంలో ఉంటాడంతే!

–వై. రాజేష్

పదాలు


ఒలికించు శృంగార భావాలు
అలరించు మధుర గీతాలు
కురిపించు హాస్య వల్లరులు
మురిపించు లాస్య ఝరులు
మ్రోగించు యుద్ధ భేరీలు
విలయించు అగ్ని పర్వతాలు
ప్రసరించు శాంతి వీచికలు
స్పృశియించు స్నేహ హస్తాలు
సృజయించు ఆలోచనా బీజాలు
అందించు అనుభవాల సారములు
నర్తించు కవితా చరణాలు
ప్రకటించు మనసు నయనాలు
పలికించు నవరసాలు
అవఘళించు పదాలు!

–పుల్లాపంతుల వెంకట
సుబ్బారావు

పెళ్ళి చేసుకొని

నా హృదయాన్ని బాధ
పెడుతున్నానేమో
నేపెళ్ళి చేసుకుని
నా గుండెను సూదులతో
గుచ్చుతున్నానేమో
నేపెళ్ళి చేసుకుని
నా భార్య ఉత్తమురాలు
చదువుకున్నది అని పొరపడ్డానేమో
నేపెళ్ళి చేసుకుని
హాయిగా బ్రతికే బ్రతుకులో నిప్పులు
పోసుకున్నానేమో
నేపెళ్ళి చేసుకుని
అందరి ఆలుమగలను చూసి నా
బ్రతుకుని తల్చుకుంటే బాధపడాలసి
వస్తుంది
నేపెళ్ళి చేసుకుని!

–ఎం. ఎస్. రెడ్డి



వినిపించని నాదం

జి. రజని

దూసుకుపోతోంది జి.టి.ఎక్స్‌ప్రెస్. అంతకంటే వేగంగా పరిగెడుతున్న భావాలను అదుపుచేయడానికి విఫలయత్నం చేస్తూ కిటికీ కమ్మీ చుట్టూ భార్గవ చేతులు బిగుసుకున్నాయి.

ప్రియ నేస్తం విశ్వం కన్నీటితో వ్రాసిన ఉత్తరంలోని సంగతులు అతని మనసును తీవ్రంగా నలిపేస్తున్నాయి

ఈ లెటరు అందగానే నువ్వు బయలుదేరి రా. ఒక్క విషయం నీ నుంచి దాచినందుకు నన్ను క్షమించు. ద్రౌపతి మనం అనుకున్నంత సుఖంగాలేదు. సంసార జీవితంలో నిత్యం నరకం అనుభవిస్తోంది. డబ్బుకోసం మనసును చిత్రవధ చేసి ఆనందించే శాడిస్టులు ఆమె భర్త, అత్తమామలు. అక్కడికీ నేను ఏలోపం రానీయకుండానే యింతకాలం గడుపుతూ వచ్చాను. నాకు పిల్లలు లేరని తెలుసుగా. ఉన్న ఆస్తిలో సగం ద్రౌపతి పేర యెప్పుడో రాసేశాను. నావంతు వచ్చిన పంట చెల్లెలి అత్త వారికే పంపుతున్నాను. మొన్న సంక్రాంతి పండక్కి నా భార్య నగలు నలభైవేలు అమ్మి వాళ్ళ అత్తమామల చేతిలో పెట్టివచ్చాను. వాళ్ళ ఆశకి అంతులేనట్టే కనిపిస్తోంది. చిన్నప్పటినుండి మనం ముగ్గురం కలసిమెలసి తిరిగాం. ఆడాం, పాడాం. ద్రౌపతికి ఏమాత్రం బాధ కలిగిందని తెలిసినా నువ్వెంత పరితపించిపోతావో నాకు తెలుసు. ఆమె కాపరం చక్కదిద్దడానికి నా శాయశక్తులా నేను ప్రయత్నించాను. ఎక్కడా ప్రయోజనం లేదు. నువ్వు వచ్చి కమలాకర్ మనసు హఠాత్తుగా మార్చి మంచివాడిని చేసేస్తావన్నంత పిచ్చి ఆశతో యిది వ్రాయడంలేదు. అతడు అంతమాత్రానికే మంచిమార్గంలోకి వచ్చే సత్పురుషుడు కాదు. కానీ నువ్వు వచ్చి ఓదార్చి కాస్త ఊరడింపు మాటలు చెప్పి ద్రౌపతికి ధైర్యాన్ని యివ్వగలవని ఆశిస్తాను.

ఉత్తరం చదివి ముందు తెల్లబోయాడు ద్రౌపతి జీవితంలో కష్టాలుపడుతోందా. మెరిసే నక్షత్రాలకి, చందమామకి, మల్లెపూలకి, నీలిమేఘాలకి పేరు తలచినంతనే మధురమైన రాగాలను పలికించే ఇలాంటి వాటికి కష్టాలుంటాయా. ఎప్పుడూ చక్కగా స్వచ్ఛంగా నవ్వే ద్రౌపతి జీవితంలో నీడలా ఓ పట్టాన నమ్మలేకపోయాడు. వెంటనే శెలవుకు అప్లై చేసి వారం రోజులు సెలవు తీసుకుని రిజర్వేషన్ లేకపోయినా గబగబా ప్రయాణమై వచ్చాడు.

రైలు విజయవాడ సమీపిస్తున్నా అతని మనసు ద్రౌపతి చుట్టూ పరిభ్రమిస్తూనే వుంది. స్టేషన్‌లో బండి దిగి ద్రౌపతి ఎడ్రసు లెటర్‌లో ఇంకోసారి చదువుకుని రిక్షాను పోనిమ్మని తల వెనక్కివాల్చి కూర్చున్నాడు భార్గవ.

చిన్నప్పుడు తాము ముగ్గురూ ఎంత ప్రేమగా మెలిగేవారు. విశ్వనాథం ఇల్లు, తమ ఇల్లు పక్కపక్కనే. స్కూలుకు వెళ్ళివచ్చి సాయంత్రం వేళ చెరువుగట్టున పరిగెట్టి తోటల్లో ఆకులు, కాయలు తెంపి పోసి నానాహంగామా చేసేవారు. ఆటపాటల్లో రోజులు క్షణాల్లా గడిచేవి. తనకు హైస్కూలు చదువు ముగియడం, నాన్నగారికి ట్రాన్స్‌ఫర్ కావడం ఒకేసారి జరిగాయి. తను వెళ్ళిపోతుంటే ద్రౌపతి ఎంత బాధపడిందని తనకీ కన్నీళ్ళాగలేదు. బరువెక్కిన హృదయంతో వీడ్కోలు తీసుకుని కాలేజీలో చదవడానికి వెళ్ళాడు.

ఆలోచనలలో మునిగి ఇల్లువచ్చిన సంగతే గమనించలేదు. రిక్షా ఆగేసరికి ఉలిక్కిపడి చూశాడు. తను దిగవలసిన ప్రాంతం వచ్చింది. ఇంటి నెంబరు వుంది కనుక యిల్లు దొరకడం కూడా కష్టంలేదు.

ద్రౌపతి అభిరుచికి, అద్దం పడుతూ యింటి ముందు రంగు రంగుల పూలమొక్కలు. ఎటుచూసినా అందమైన రంగవల్లులు. చక్కని ఆ వాతావరణానికి ముగ్ధుడయ్యాడు. క్షణంసేపు నిలబడి కాలింగ్ బెల్ నొక్కాడు. తలుపు తెరిచిన ద్రౌపతి కొద్దిసేపు అలానే తెల్లబోయి చూసింది. మరుక్షణం ఆమె ముఖం చిరునవ్వుతో విచ్చుకుంది.

"ఇప్పుడేనా రావటం" సంతోషంగా చేతిలోని సూట్ కేస్ అందుకుంది.

భార్గవ తదేకంగా కొద్దిసేపు అలానే ఆమెను చూస్తూ వుండిపోయాడు.

ఎన్నాళ్ళయిందో ద్రౌపతిని చూసి. పెళ్ళయిన ఈ అయిదేళ్ళలో అసలు ఎప్పుడూ ఇటువైపు రాందే. ద్రౌపతి ముఖంలో మునుపటి కళ లేదు. బుగ్గలు కూడా పాలిపోయాయి. అయినా ఆ కళ్ళలో ఉత్సాహ తరంగాలు మాయం కాలేదు.

"ఎన్నాళ్ళయిందో నిన్ను చూసి, అసలు నేను గుర్తున్నానా!" అని నిష్టూరమాడింది.

"ఇంత చిక్కిపోయావేం. హోటల్ భోజనం ఫలితమేనా ఇది" అని సన్నగా మందలించింది

ఆమె మునుపటి చనువుతోనే అతడిని చకచకా కుశల ప్రశ్నలడుగుతూ కాఫీ తెచ్చి అందించింది.

భార్గవ సమాధానం చెబుతూనే అప్పుడప్పుడూ కుతూహలంగా అటూయిటూ చూస్తున్నాడు. అది గమనించి చిన్నగా నవ్వింది ద్రౌపతి.

"అత్తయ్యావాళ్ళు కాశీ వెళ్ళారు. ఇక మా ఆయన కాంప్ వెళ్ళారు. నాలుగు రోజులకు వస్తారేమో."

అతని స్నానానికి నీళ్ళు సిద్ధం చేసింది. సబ్బు, టవల్ తెచ్చి అందించింది. గోరువెచ్చని నీళ్ళతో స్నానంచేసి వచ్చేసరికి వేడివేడి అన్నం, గోంగూరపచ్చడి, కమ్మటి నెయ్యి వేసి వడ్డిస్తుంటే జిహ్వ లేచివచ్చింది భార్గవకి. ఆంధ్రా భోజనంతిని ఎన్నాళ్ళయిందో. కలకత్తాలో చప్పిడి తిండి అలవాటై నాలుక మొద్దుబారిపో

యిన భార్గవ విస్తట్లో వంకాయల రుచి మెచ్చుకుంటూ నాలుగుముద్దలు ఎక్కువే తిన్నాడు.

వీధివైపు గదిలో పక్క వేసింది.

"కాసేపు నిద్రపో. ప్రయాణంలో అలసిపోయి వుంటావు." వక్కపొడి భరిణె అందుకుంటూ అన్నాడు "అసలు నేనెందుకు వచ్చానో నువ్వు అడగనేలేదు" పగిశీలనగా వున్నాయి అతని చూపులు.

ఎందుకో ద్రౌపతి కళ్ళు వాల్చుకుంది.

"మిగతా విషయాలన్నీ తర్వాత మాట్లాడదాం. నువ్వు నిద్రపోకూడదూ" ఆమె వెనుతిరిగి వెళ్లిపోయింది

నిట్టూర్చి వూరుకున్నాడు భార్గవ.

ఆవేళ సాయంత్రం గన్నేరుపూల చెట్ల నీడల్లో సిమెంటుదిమ్మపై కూర్చున్న భార్గవకి కాఫీ యిచ్చి మౌనంగా ద్రౌపతి కదిలిపోతుంటే-

"ద్రౌపతీ" మెల్లగా పిలిచాడు.

ఆమె తిరిగింది

"ఇలా కూర్చో".

ఆమె అక్కడే కొబ్బరిచెట్టును ఆనుకుని నిలబడింది.

"కమలాకరం నిన్ను బాగా చూసుకుంటున్నాడా? అహో నువ్వు మరోలా అనుకోకు. నిన్ను నొప్పించాలని కాదు నా ఉద్దేశం. నిన్ను ఏడుమల్లెలెత్తుగా విశ్వనాధం ఎలా పెంచి పెద్దచేశాడో నాకు తెలుసు. నీ కంట నీరు చిందితే అతను విలవిలలాడిపోతాడు. నువ్వు కోరింది తెచ్చి క్షణాల్లో యివ్వడానికి అతనెప్పుడు వెనకాడలేదు. చివరికి తన కోర్కెను పక్కకి పెట్టి. ."

భార్గవ గుండె చిక్కపట్టుకుని అన్నాడు "నువ్వు కావాలనుకున్న వరుడితో నీ వివాహం జరిపించాడు" ద్రౌపతి చివాలున తలయెత్తింది.


"అంటే..... .."

"అవును విశ్వం మనపెళ్ళి జరిపించాలని ఎంతో తాపత్రయపడ్డాడు. కాని నీ మనసు కమలాకరంవైపు "

అప్పటికే ఆమె కళ్ళు నీటితో నిండిపోయాయి.

తలవాల్చుకుని నిలుచుంది

కమలాకరం ఎటువంటివాడో నాకు కాలేజీలో ముందే తెలుసు చదువుపై శ్రద్ధ వుండేధికాదు. అల్లరి చిల్లరిగా కాలం గడిపేవాడు. విశ్వం అతనితో నీపెళ్ళి నిశ్చయమైందని చెబితే నేనెంత బాధపడ్డానో ఆ పరమాత్మకే తెలుసు. కానీ నువ్వు తనికి మనసిచ్చావని ఏమీ చేయలేకపోయాను యదార్థం విశ్వానికి చెప్పలేక



పోయాను. కమలాకరం డబ్బును ప్రేమించేమనిషి. అతడిని చేసుకుని నువ్వు సుఖపడలేవని చెబుదామని అనుకున్నా. నీ సంతోషం పాడుచేయడం ఇష్టంలేక వూరుకున్నాను. మేమిద్దరం ఇంజనీరింగ్ కలిసే చదివాం."

ద్రౌపతి వస్తున్న దుఃఖాన్ని అపుకుంటోంది

భార్గవకి కూడా మనసు బరువుగా తోచి ఇంకేమీ మాట్లాడలేకపోయాడు.

"నిన్ను బాధపెడితే క్షమించు. ఏదో అనబోయి ఇంకేదో చెప్పినట్టున్నాను. నీ పెళ్ళి కుదిరినప్పుడు నేను చాలా కుమిలిపోయాను నీకు నచ్చిన వ్యక్తితో నీ వివాహం జరుగుతోందని సర్దిచెప్పుకున్నాను. కొన్నాళ్ళు నీకు దూరంగా వుంటేగాని నిన్ను మర్చిపోవడం కష్టం అనిపించింది. అందుకే కలకత్తాలో ఉద్యోగం రాగానే వెంటనే జాయినయ్యాను."

"నువ్వు పెళ్ళి చేసుకోదల్చుకోలేదా?" ద్రౌపతి నేలచూపులు చూస్తూ అడిగింది.

నిర్వేదంగా చెప్పాడు.

"ఇక జీవితంలో పెళ్ళే వద్దనుకున్నాను."

ద్రౌపతి మరునిమిషంలో అక్కడలేదు. దుఃఖం అపుకునే ప్రయత్నంలో లోపలికి పరిగెత్తిందని గ్రహించి నిట్టూర్చాడు.

పదిహేను ఏళ్ళనాటి కథ సినిమా రీలులా మనసులో గిర్రున తిరిగింది ద్రౌపతి పరాయిసొత్తవుతోందని కలలో ఊహించలేదు. ఆమె తనను తిరస్కరించిందంటే నమ్మలేకపోయాడు

వినిపించని నాదం

ఎమ్మే' ఫైనలియరు పరీక్షలు వ్రాసి గదిలో బట్టలు సర్దుకుంటున్నాడు విశ్వనాథం. బ్రతుకుబాటలో సమరం ప్రారంభించడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు.

భార్గవ వచ్చి మంచం మీద కూర్చున్నాడు.

తను వచ్చిన విషయం ఎలా మొదలెట్టాలో తెలియక కాసేపు చేతిగోళ్ళవైపు మరోసారి గది గోడలవైపు చూసి తల దించుకుని కూర్చున్నాడు భార్గవ.

పలకరింపుగా నవ్వాడు విశ్వనాథం.

"ఏమోయ్. అలా వున్నావు?"

"లేదు.... మరి... అదికాదు" అంటూనే ధైర్యంగా మనసులోని మాట బయటపెట్టాడు.

"ద్రౌపతి....చదువు ఈ ఏటితో అయిపోతుందికదూ. ఏం చేస్తుంది?"

"డిగ్రీ ఫైనలియరు కదూ వ్రాసింది.

సీటువస్తే ఇంకా చదువుతుందేమోలే" తేలిగ్గా అన్నాడు.

"అహ అదికాదు. తనకి చదువుకోవాలన్నా, ఉద్యోగం చేయాలన్నా అభ్యంతరం ఎవరుపెడతారు కానీ ..."

భార్గవ చివరికి అనేశాడు.

"ద్రౌపతిని..... నేను చేసుకోవాలనుకుంటున్నాను."

విశ్వనాథం ఆశ్చర్యపోయాడు.

"నిజంగానా.... నీకు అలాంటి ఉద్దేశం వుందా?"

"అవును. నేననుకోవడం ద్రౌపతి కూడా నామీద అలాంటి అభిప్రాయంతోనే వుందని. నువ్వు ఊరు వెళ్ళాక కదిపి చూడు."

"ఓహో!" విశ్వనాథం ముఖంలోకి క్రమంగా నవ్వు వచ్చింది

"అలాగే. అయితే అంతకంటే సంతోషం ఏముంటుంది. చిన్నప్పట్నుంచి మనం కలసిమెలసి తిరిగాం. ఇప్పుడు బంధుత్వం కూడా కుదిరిందంటే యిక చెప్పేదేముంది. ద్రౌపతి ఈ విషయం మాటల్లో ప్రస్తావించలేదెందుకో. అయినా ఫరవాలేదులే. నేను మెల్లిగా అడిగి కనుక్కుంటాను."

అతను వెడుతుంటే స్టేషన్‌వరకు వెళ్లి రైలెక్కించాను.

"వెంటనే ఉత్తరం వ్రాయడం మరిచిపోకు."

అప్పటికి మూడుసార్లు అయినా చెప్పివుంటాను.


"అది నువ్వు వేరే చెప్పాలా. శుభవార్తతో వైరిస్తాను. సరేనా" విశ్వనాథం చిరునవ్వుతో చెప్పాడు.

అతను వెళ్లిన తర్వాత ఉత్తరం కోసం అది తెచ్చే కమ్మని కబురుకోసం చకోర పక్షిలా ఎదురుచూశాడు. రోజులు నెలలు అలా రెండేళ్లు కాలచక్రంలో కలిసిపోయాయి. ఓ రోజు పోస్టులో ద్రౌపతి పెళ్ళి శుభలేఖ, విశ్వనాథం చాలా బాధపడుతూ వ్రాసిన లెటరు అందాయి.

నీకు ఈపాటికి అంతా అర్థమైవుంటుంది. నేను వెళ్ళిన తర్వాత ఉత్తరం ఎందుకు వ్రాయలేదో గ్రహించి వుంటావు. ద్రౌపతి యిదివరకే కమలాకర్ అనే అతడిని ప్రేమించిందట. పెళ్ళిచేసుకుంటే అతడినేగాని చేసుకోనని పట్టుపట్టింది. ఒక్కగానొక్క చెల్లెలు. దానికోర్కె కాదనడానికి మనసొప్పలేదు. మనం ఒకలా తలిస్తే విధి మరోలా వుంది. ఏంచేస్తాం? ఏదీ మనచేతిలో లేదు. పెళ్ళిళ్ళు స్వర్గంలోనే జరుగుతాయంటారు. ద్రౌపతికి నీ భార్య అయ్యే యోగం లేదు...." ఇలా సాగింది ఉత్తరం.

అది చదివి విచలితుడైపోయాడు.

కొన్నాళ్ళవరకు మామూలు మనిషి కాలేకపోయాడు. ఎక్కడవున్నా ద్రౌపతి అందమైన రూపు కళ్ళలో మెదిలి నరక యాతన అనుభవించేవాడు. ద్రౌపతి తనను



తిరస్కరించిందన్న ఆలోచనే అతనికి జీవితంపై విరక్తి కలిగించింది. ఇంతలోనే కలకత్తాలో పోస్టింగ్ రావడం వెనువెంటనే వెళ్లిపోవడం జరిగాయి ద్రౌపతిని మర్చిపోవాలని చాలా ప్రయత్నమే చేశాడు సిగరెట్ వాసన పడనివాడు అక్కడికి వెళ్ళి చైన్‌స్మోకర్ అయ్యాడు ఏరోజు బార్ బాటిల్ ఓపెన్‌చేయందే [illegible] కరించదు. ఈమధ్య యెందుకు దగ్గు, ఆయాసం ఎక్కువై పరీక్షలు చేయించుకుంటే తెలిసింది లంగ్స్ దెబ్బతి[illegible]ని డాక్టర్ తీవ్రంగా హెచ్చరించాడు.

"మీరు డ్రింక్‌చేయడం మానేయాలి చేజేతులా ప్రాణం తీసుకోదలిచారా?" అని మందలించాడు.

"ఈ బాధ భరించేకంటె ప్రాణం పోవడమే హాయిగా వుంటుంది. అయినా సునాయసంగా మరణించే అదృష్టం వుండొద్దూ?" అతని మాటలు గొంతులోనే వుండిపోయాయి. ఇప్పుడు అతనికి మిగిలిన కోరికల్లా ఒక్కటే ప్రశాంతంగా కన్నుమూయడం. బ్రాందీ తాగితాగి అతని ఒళ్ళు ఎప్పుడో గుల్లబారిపోయింది

కళ్ళు లోతుకుపోయి, ముఖం పీక్కుపోయి మరో పదేళ్లు వయసు పైబడినవాడిలా వున్నాడు.

మర్నాడు భార్గవ లేచేసరికి బారెడు పొద్దెక్కింది. కళ్ళు ముఖం అతి బరువుగా వున్నాయి.

ద్రౌపతి కూడా ఏడ్చిందేమో ఉదయం కాఫీ-యిచ్చేసమయానికి ఆమె కళ్లు కొంచెం ఎర్రగా వున్నాయి

కాఫీ తాగి టేబుల్ దగ్గరనుండి లేచి వచ్చెయ్యబోతుంటే చీరకొంగు వేలికి చుట్టుకుంటూ మెల్లిగా ఒక్కొక్కమాట వత్తిపలికింది.

"ఆ మాట అబద్ధం."

"ఏది?" తల వెనక్కు తిప్పాడు.

"నేను కమలాకర్‌ను ప్రేమించానన్నది."

కళ్లుతిరిగి పడతానేమో అన్నట్లు ఆధారంకోసం తలుపు చెక్కను గట్టిగా పట్టుకుని అతి నీరసంగా చెప్పింది.

ఊహ వచ్చినప్పట్నుంచి నీమీదే మనసుపెట్టుకున్నాను. మన పెళ్ళికి ఎవరూ అభ్యతరం చెప్పరు. పైగా ఆనందిస్తారని ఎంతో పొంగిపోయాను. కానీ ఏవిధి నాతో నాటకమాడిందో తెలియదు. చదువు ముగించుకుని వచ్చిన అన్నయ్య నీకు మేనరికం వుందని నన్ను పెళ్ళిచేసుకునే ఉద్దేశం లేదని చెప్పాడు. నా ఆశలు అడుగంటిపోయాయి. చివరికి అన్నయ్య తెచ్చిన సంబంధం ఒప్పుకోక తప్పలేదు. అసలు పెళ్లికి ముందు కమలాకర్ ఎవరో నాకు తెలియదు ఇక తెలియని మనిషిని ప్రేమించే అవకాశం ఎక్కడ? అన్నయ్య అలా ఎందుకు చెప్పాడో. ...

నిరుత్తురుడై విన్నాడు భార్గవ

కాళ్ళకింద భూమి కదిలిందన్నా ఆశ్చర్యపోడు.

ఏమిటిది నిజమేనా విశ్వం అలాంటి వ్యక్తా! నమ్మిన మనిషినే ద్రోహించేస్తాడా ఇందువల్ల అతనికి కలిగే ప్రయోజనం ఏముంది ఇద్దరు ప్రేమికులను విడదీసి అతడు ఏమి బావుకున్నాడు. అసలు విశ్వం తనను ఎందుకు వద్దనుకున్నాడు? కమలాకర్ కంటె ఎందులో తను తక్కువ. చదువులో, అందంలో అతని కన్నా తనే మిన్న హఠాత్తుగా భార్గవ కో విషయం గుర్తొచ్చింది అవును చిన్నప్పట్నుంచి తాము క్లాస్‌మేట్స్. క్లాసులో ఫస్ట్‌మార్క్ ఎప్పుడూ తనదే. విశ్వం తెగ అసూయపడేవాడు. అన్నిసబ్జెక్టులలో నువ్వే కొట్టేయకపోతే ఒక్కటన్నా మిగతావాళ్ళకి ఉంచకూడదా" అని ఉడుక్కునేవాడు తను తేలిగ్గా నవ్వేసేవాడు. అప్పట్లో దానికింత ప్రాధాన్యం ఇవ్వలేదు. కానీ రానురాను తనంటే అతనిలో ద్వేషభావం పెరుగుతూ వచ్చిందా? అదే తన జీవితాన్ని కాటువేసిందా?

ఏరికోరి కమలాకర్‌ను యిచ్చి చేశాడు ఇప్పుడేమయింది. కమలాకర్‌లో ఒక్కొక్క వ్యసనమే బయటపడుతుంటే విశ్వం కంగుతింటున్నాడు. చేసిన పొరపాటు జ్ఞాపకంవచ్చి వుంటుంది. ఏదో కొంత పశ్చాత్తాపడుతున్నట్లే వున్నాడు. లేకపోతే ఉత్తరం అలాఎందుకు రాస్తాడు. హఠాత్తుగా ఉత్తరంలోని విషయాలు జ్ఞాపకం వచ్చాయి. వచ్చినపని మరిచిపోయి తాను జరిగినదానిగురించి వ్యధచెందుతున్నాడేమిటి? మగవాడైనా తను విశ్వం చేసిన ద్రోహానికి విలవిలలాడిపోతున్నాడే పాపం రాత్రి నుండి ద్రౌపతి ఎంత క్షోభపడుతోందో. తోడబుట్టినవాడే జీవితం నాశనం చేస్తాడని ఏ చెల్లెలు ఊహిస్తుంది.

"మరి ఇప్పు డేమనుకుంటున్నావు? జీవితాంతం ఇలాంటి భర్తతో కష్టాలు పడదల్చుకున్నావా?"

ద్రౌపతి నిర్లిప్తంగా అంది.

"ఈ దేశంలో స్త్రీ దౌర్భాగ్యం ఇంతే. భర్త యెటువంటి వాడైనా అతని నీడన బతకాల్సిందే."

అదికాదు ద్రౌపతీ. భార్గవ క్షణంసేపు ఆగాడు.

"నీకు అభ్యంతరం లేకపోతే... "

మనం మనసు విప్పి ఇప్పటికైనా మాట్లాడుకుందాం.

ఒకరినొకరు అర్థం చేసుకున్నాం. కనుక ఇప్పుడైనా నిన్ను నా జీవితంలోకి మనఃపూర్వకంగా ఆహ్వానించడానికి సిద్ధంగావున్నాను. ఏమంటావు?"

ఒకవైపు కళ్ళలో నీళ్ళూరగా మరో

వేకువ



నేషనల్ ఫ్రంట్ ఛైర్‌మన్, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ శ్రీ ఎన్. టి. రామారావు ప్రతి వేకువ 3 గంటలకు లేవడం— అలనాటి నుండి నేటి వరకు అలవాటు! ధైర్యము. క్రమశిక్షణ . ఆయనకు ఉగ్గుపాలతో పెట్టిన విద్య. నేడు ప్రతిపక్ష నాయకుడైనా కరెక్ట్‌గా ఉదయం 7-30 గంటలకు అబిడ్స్‌లోని తమ స్వగృహం నుండి "ప్రభుత్వ వాహనం" ఎ. ఐ. యస్. 3555 వైట్ ఎంబాసిడర్ కారులో తమ "పార్టీ" కార్యాలయానికి వెళ్ళడం— కాషాయ వస్త్రాలు మాత్రమే ధరించడం ఆ మహామహుని సెంటిమెంటు!

వైపు పెదవులు సన్నగా విచ్చుకున్నాయి ద్రౌపతికి.

"కుదరదంటాను. ఆలస్యం అయిపోలేదూ. హిందూస్త్రీకి ఒక భర్తే లోకం. అదే సమాజ న్యాయం కూడాను. మొగుడు వ్యసనపరుడైనా, దుర్మార్గుడైనా జీవించివుండగా వదిలిపెట్టడం ఎవరూ హర్షించరు."

నిశ్శబ్దంగా విన్నాడు.

పరువు ప్రతిష్టల గురించి తను మగవాడు కనుక ఆలోచించలేదు. కాని ఆమె స్త్రీ కనుక ఎంత బాధ్యతతో గౌరవప్రదంగా ఆలోచించింది.

సూట్‌కేసులో మౌనంగా బట్టలు సర్దుకున్నాడు.

తలుపువారన నిలబడింది ద్రౌపతి.

"వస్తాను." గుమ్మం దాటబోతుంటే-

"నేనేమైనా నిన్ను నొప్పిస్తే క్షమించు భార్గవా."

"మనలో మనకి క్షమాపణలా. నీ నిర్ణయం నీది. నీ బ్రతుకుబాట మలచుకునే అధికారం, హక్కు నీకున్నాయి. దాని నెవరు కాదనగలరు. ఈసారి తిరిగ్గా మీవారు కాంప్‌నుండి వచ్చాక కలుసుకుంటాను సరేనా." బరువుగా బయటికి అడుగులు వేశాడు.

స్తంభానికానుకొని నిర్లిప్తంగా నిర్వేదంగా నిలబడింది ద్రౌపతి. పడలేక పడుతున్న అడుగులతో విడలేక వెడుతూ తిరిగి వెనక్కు చూస్తూ స్టేషన్‌వైపు రోడ్డెక్కాడు భార్గవ. ఆ మనోహర రూపం మర్చిపోవడం ఎవరితరం. కలకాలం అతవి గుండెల్లో నిలిచేదీపం ఆ స్త్రీమూర్తి. ఆ సున్నితమైన పల్చని చెంపలు, పచ్చ

వినిపించని నాదం

కర్పూరం మేనిఛాయ, కలువల్లా రెపరెపలాడే కళ్ళు అందానికి ప్రతిరూపం ద్రౌపతి. తన జీవిత భాగస్వామి, తన హృదయరాణి కావలసిన దేవేరి ఏవిధి అడ్డుపడి తన అదృష్టాన్ని చెరిపివేసిందో.

విశ్వనాథం రూపంలో తనను వెంటాడిందా? అతడుచేసిన ద్రోహమే భార్గవ గుండెల్లో గుచ్చుకుంటోంది.

చేతులారా ఇద్దరి జీవితాలు భగ్నంచేశావు. ఇప్పుడు ద్రౌపతి దీన జీవితాన్ని చూసి తరించు. తిరుగుప్రయాణంలో విశ్వనాథం ఇంటికి వెళ్ళి రెండురోజులు వుందామనుకున్నాడు కాని ఇప్పుడా తలంపులేదు. లీవు కాన్సిల్ చేసుకున్నట్లు ఆఫీసుకి వైరిచ్చి కలకత్తాకు టికెట్ తీసుకున్నాడు.

తిరిగి డ్యూటీలో చేరి మామూలు కార్యకలాపాల్లో పడేందుకు నాలుగురోజులు పట్టింది.

ఒంటరిగా ఆఫీసురూములో సిగరెట్ కాలుస్తూ కూర్చున్నాడు భార్గవ. వాన జల్లు సన్నగా పడుతోంది. కిటికీ నుండి కనిపిస్తున్న పచ్చని చెట్లు ఆహ్లాదం కలిగించడంలేదు. మంటలు రేపుతున్నాయి.

"సార్ మీకేదో కవరుంది." అటెండర్ తీసుకొచ్చి ఇచ్చాడు.

ఫ్రం అడ్రసు చూస్తూనే కనుబొమలు ముడివడ్డాయి. ఓహో విశ్వనాథానికి బహుశ తను వచ్చిన సంగతి తెలిసుంటుంది. వెళ్ళి అతన్ని కలుసుకోనందుకు తెగ బాధపడి వుంటాడు. ఫూర్ ఫెలో అప్పుడేకాదు ఇక ఎప్పటికీ విశ్వాన్ని కలుసుకోడు. అసలు ఆ మొహం చూసే అవసరం తనకికలేదు. లెటరులో ఏమి వ్రాశాడో తెలుసుకోవాలనే ఆసక్తిలేదు. యథాలాపంగానే ఒకచేత్తో సిగరెట్ పట్టుకుని చదవడం మొదలెట్టాడు.

"భార్గవా నువ్వొస్తావని వెయ్యి కళ్ళతో ఎదురుచూశాను. చివరికి ఏం జరగకూడదని తాపత్రయపడ్డానో అది జరిగిపోయింది. ద్రౌపతికి ఈరోజు దశదిన కర్మ జరిపాను. పెంచి పెద్దచేసిన ఈ చేతులతోనే దానికి తలకొరివి పెట్టాల్సివచ్చింది. ఇంత దౌర్భాగ్యస్థితి ఎవరికీ వద్దు. కమలాకర్ అతని తల్లిదండ్రులు పోలీసులకి దొరక్కుండా తప్పించుకున్నారు. తీర్థయాత్రల వంకతో పెద్దవాళ్ళు వెడితే, కాంప్ వంకతో అతను తప్పుకున్నాడు. ద్రౌపతి విషం తాగినట్లు రిపోర్టులో తేలింది భార్గవా. నేరస్థులు చట్టానికి దొరక్కపోవచ్చుకాని భగవంతుడి నుంచి తప్పించుకోగలరా వాళ్ళు....."

భార్గవకి అంతా అయోమయంగా వుంది. మొన్న స్వయంగా వెళ్ళి ద్రౌపతితో మాట్లాడివచ్చాడే. విశ్వం ఉత్తరం ఇలా రాశాడేమిటి? అతనికి తటాలున ఏదో అనుమానం తోచింది. వెంటనే టేబుల్ సొరుగులోని విశ్వం మొదటరాసిన ఉత్తరం తీశాడు. పోస్టల్ తేదీ పరిశీలనగా చూశాడు.

అంతే అతని దవడలు బిగుసుకున్నాయి. రక్తప్రసారం ఒంట్లో ఆగిందా అనిపించింది. అది మూడు నెలలక్రితం పోస్టుచేసిన ఉత్తరం....మైగాడ్.

అయితే ద్రౌపతి.......

ఒళ్ళంతా చల్లగావుండి స్వాధీనం తప్పుతోంది భార్గవకి.

విశ్వం ఉత్తరంలో అతను చదవని వాక్యాలు "ఈ దుఃఖం నేను అనుభవించాల్సిందే భార్గవా. పదిహేనేళ్ళక్రితం నీకు తీరని ద్రోహం చేశాను. ద్రౌపతి నిన్నే ప్రేమించింది. నీమీద ఎన్నో ఆశలు పెంచుకుంది. నీకుకూడా ఆమె అంటే తరగని అనురాగం. నేను అన్నీ తెలిసిన మూఢునిలా ప్రవర్తించాను. ద్రౌపతి మీద నీ మనసు విరిచేలా చేశాను. నీ ముందు మంచివానిలా నటించాను. నేను చేసిన ద్రోహానికి అల్లారుముద్దుగా పెంచిన చెల్లెలునే బలిఇచ్చి, ఇప్పుడు రంపపు కోత పడుతున్నాను. ద్రౌపతి నిన్ను చేసుకుని వుంటే ఇలా అర్ధాంతరంగా చనిపోయివుండేదికాదు. నీకు కూడా తీరని దుఃఖాన్ని కలగజేశాను. ఈ అభాగ్యుణ్ణి క్షమిస్తావా?"

హలో డాక్టర్ నేనేం చెయ్యాలి?



డా. కొత్త రవీంద్రబాబు

కె. రాధ, కొత్తపేట.

ప్ర: జుట్టు నల్లగ వత్తుగా పెరగాలి. వయసు 18 సంవత్సరములు.

జ: మూడు నెలల పాటు జెబెక్స్ ఓల్డ్ రోజుకొకటి చొప్పున ఉదయం భోజనం తర్వాత వాడండి.

ఎ.టి.ఎస్,

ప్ర: వయసు 20 సంవత్సరములు. జుట్టు తెల్లగా వుంది. బాధకల్గుతుంది.

జ: ఆరునెలల పాటు ఏస్కొజిన్ రోజు కొకటి చొప్పున రాత్రి భోజనం తర్వాత వాడండి. ఫలితం లేక పోతే జుట్టుకు రంగువేసుకోండి. అంతే గాని జుట్టు తెల్లబడిందని బాధ పడ్డు మనసు పాడుచేసుకోవద్దు.

రవీంద్రజైన్, కాశీబుగ్గ.

ప్ర: ఒక అమ్మాయితో కలుస్తు న్నాను. ఫ్యామిలీ ప్లానింగ్‌కు మాత్రలు న్నాయా?

జ: బహిష్టు స్నానం తర్వాత మొద లెట్టి రోజూ రాత్రి పడుకోబోయే ముందు విండయాల్ 22 బిళ్ల 22 రోజులు వేసుకుంటే గర్భం రాదు.

వివాహం ముందు వ్యవహారం మంచిది కాదు.

విజయకుమార్, సమిశ్రగూడెం.

ప్ర: ఛాతీ కుడిభాగంలో పుట్టు మచ్చ వుంది. నొక్కి చూస్తే గడ్డక ట్టినట్లుంది.

జ: పుట్టుమచ్చలను గోకడం గిరడం రుద్దడం చేయరాదు. పుట్టుమచ్చ త్వరితగతిన పెరుగుతుంటే డాక్టరు గారికి చూపించుకుని తీసివేయించుకో వడం మంచిది.

ఆర్.ఆర్, గుంటూరు.

ప్ర: బిడ్డకు తండ్రి ఎవరో నిర్ధా రించుకోవాలి.

జ: సెంట్రల్ ఫోరెన్‌సిక్ సైన్స్ లాబొరేటరీ రామనాథపురం, హైదరాబాద్ వారిని సంప్రదించండి.

ఎ.వి. శేషమాంబ, హైద్రాబాద్.

ప్ర: 40 సంవత్సరములు. పగలు మత్తుగా వుండి రాత్రి నిద్రపట్టదు. ఏమైనా అనారోగ్యమా?

జ: పగలు ఏదో ఒక వ్యాపకం కల్పించుకుని నిద్రపోకండి. రాత్రి దానం తటదే నిద్రపడుతుంది. నిద్రమాత్రలు వాడవద్దు.

ఎస్. మదన్, అనంతపురం.

ప్ర: చేతిమీద మచ్చకు డాప్సోన్ 100 మిల్లీ గ్రాముల బిళ్లవాడుతు న్నాను. తగ్గడంలేదు.

జ: డాప్సోన్‌తో పాటు లాంప్రేన్ గొట్టాం 200మిల్లీ గ్రాములది రోజు కొకటి చొప్పున సంవత్సరం వాడండి. ఫలితం కనపడటానికి సమయం పడు తుంది. ఒకటి రెండేళ్ళుంటే గాని మార్పురాకపోవచ్చు.

వి. శంకర్, ద్రాక్షారామం.

ప్ర: తొడలు నల్లగా వున్నవి. దురద మంట.

జ: టెట్మసాల్ సబ్బుతో స్నానం చెయ్యండి. గ్రిస్‌వాడి గొట్టాం రో: కొకటి చొప్పున నెల వాడండి. గొట్టా రాత్రి భోజనం తర్వాత వాడండి.

ఎస్. ఉషారాణి, అనపర్తి.

ప్ర: 20 సంవత్సరములు. పొడుగ పెరగాలి.

జ: యువతులు 20 సంవత్స ముల తర్వాత పెద్దగా పొడుగు పెరి అవకాశం లేదు.

గీత, పామిడి.

ప్ర: నెల పాపాయికి విరోచనాలు తగ్గలేదు. జుట్టు నల్లగా పొడవుగా పెరగాలి.

జ: తల్లి పాలో గేదె పాలో తెలి యచేయలేదు. తల్లిపాలు శ్రేష్టం. పెక్టో కాబ్ తడవకు పది చుక్కల చొప్పున రోజుకు మూడుసార్లు వాడండి. తగ్గక పోతే చిన్న పిల్లల వైద్యనిపుణుని వద్దకు తీసుకెళ్లండి.

జుట్టు పెరగటానికి జింకో విరాన్ గొట్టాం రెండు నెలల పాటు రాత్రి భోజనానంతరం ఒకటి చొప్పున వాడండి. పాలు పండ్లు తీసుకోండి.

మస్తాన్, పెనుగొండ.

ప్ర: 17 నెలల క్రితం తప్పుడు పని చేసాను. 12 నెలల క్రితం సుంతీ చేయించాను. అంగం చివర తెల్లనల్లమ చ్చలున్నాయి.

జ: నల్లమచ్చ క్రమేపీ పోవచ్చు. మచ్చల వలన ప్రమాదం లేదు. దురద వుంటే – ఫ్లూకార్డ్ ఆయింట్‌మెంట్ రాత్రిపూట రాసుకోండి.

సీరియల్

సాగరమథనం

అడివి సూర్యకుమారి

శక్తి పిల్లల్ని పంపేశాక వారి దగ్గరకి వచ్చింది.

ఒక్కసారి అందరి మొహాల వైపు చూసింది.

వారి మొహాల్లో ఏదో ఉత్సుకత, ఉద్వేగం తొంగి చూస్తున్నాయి.

కొత్తవారి మొహాల్లో ఆశ్చర్యం, అద్భుతాన్ని చూసిన భావం ప్రస్ఫుటంగా కన్పడుతున్నాయి.

శక్తి గొంతు విప్పింది కొన్ని వందల సంవత్సరాలుగా అంటే అనాదినుండి మగవాడి దౌర్జన్యానికి, ఆడది బలి అవుతూనే వుంది సాంఘికంగా, ఆర్థికంగా, సామాజికపరంగా కూడా స్త్రీ దోచుకోబడుతోంది దీనికి లోతుగా ఆలోచిస్తే మూడు కారణాలు కనబడుతున్నాయి.

(గత సంచిక తరువాయి)

ఒకటి – స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవటం, రెండు – భావ స్వాతంత్ర్యం లేకపోవటం, మూడు – శారీరకంగా బలహీనురాలవటం

మొదటిదైన ఆర్థిక స్వాతంత్ర్యం గురించి - మీలో అంతా కాస్తో కూస్తో అక్షరజ్ఞానం కలవాళ్ళే తెలివితేటలున్నవాళ్ళే మీకు చేతనైన చిన్న చిన్న చేతి పనుల ద్వారా మీ జీవనభృతి సంపాదించుకోవచ్చు. అదే ఇప్పుడు మీచేత నేను చేయిస్తున్న బొమ్మలు, మాట్స్ వగైరా పోతే భావ స్వాతంత్ర్యం గురించి - మీలో చాలా మందికి మనం మగవాళ్ళకంటే చాలా తక్కువ అనే భావం వుంది ఆడవాళ్ళు గడపదాటి బైటికొస్తే పరువు పోతుందనుకోవటం, ఆడది అణిగిమణిగి వుండాలి. తన కోర్కెలు, ఆశలు, ఆశయాలు భర్త అనుమతిలేక సాధించబడవనే భావం అదెలాగూ జరుగుతుంది కాబట్టి తమ ఆశయాల్ని తమలోనే సమాధి చేసుకోవటం ఇవన్నీ బానిస భావాలు. వీటికి విముక్తి కలిగితేనే స్వతంత్రం వచ్చినట్టు స్వతంత్రంగా ఆలోచించగలగటం, స్వతంత్రంగా తన బ్రతుకెలా బ్రతకాలో నిర్ణయించుకొనే స్వతంత్రాన్ని కల్గియుండటం - ఇది భావ స్వాతంత్ర్యం. పోతే శారీరక బలహీనత గురించి - మీరు రోజూ ఆసనాలు వేయండి, మీకు మార్షల్ ఆర్ట్స్‌లో ట్రైనింగ్ ఇవ్వబడుతుంది. దీనివలన మిమ్మల్ని మీరు కాపాడుకోవటమేకాదు. ఇతరుల్ని కూడా కాపాడుతారు పోతే మరో ముఖ్య విషయం - భర్తలు, అన్నదమ్ములు, తండ్రులు చనిపోయారు, వారి అండదండల్లేకుండా మనం ఈ సమాజంలో ఎలా బతగ్గలం అనే పిరికిభావం మొదట మీ మనసుల్లోనుండి తీసివేయండి మీ స్వశక్తిమీద, మీమీద మీరు విశ్వాసం పెంచుకోండి ఒకరిమీద ఆధారపడే ఆ బలహీన తత్వాన్ని సమూలంగా నాశనం చేసుకోండి'' అని కాత్యా వైపు తిరిగి,

'కాత్యాయినీ, షీలా వాళ్ళకి ఈరోజునుండి యోగాసనాలు నేర్పించే బాధ్యత నీది' అంది.

'అలాగే సిస్టర్' అంది కాత్యా.

షీలా వాళ్ళు నల్గుర్ని సెపరేట్‌గా

<u>ఇంతవరకూసాగిన కథ-4 :</u> శ్రీలంక ఉగ్రవాదులను అరికట్టడంలో తమ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చి స్వదేశం తిరిగి వెళ్తున్న భారత శాంతి సేనకు వీడ్కోలిచ్చేందుకు వచ్చిన ముగ్గురు అధికారులు దుండగుల బుల్లెట్లకు బలి అవుతారు ఈ హత్యాకాండకు కారకుడైన అజ్ఞాత వ్యక్తి శవాన్ని అధికారులు స్వాధీనం చేసుకుంటారు తమ హక్కుల కోసం నిరాహారదీక్ష చేస్తున్న అహింసావాద టి వి పి. కార్యకర్తలపై పోలీసులు జులుం ప్రదర్శిస్తారు. జాఫ్నా ప్రాంతంలో శాంతిని నెలకొల్పిన ఎ ఎస్.పి ఉగ్రవాదుల తూటాలకు నేలకొరుగుతాడు ట్రింకోమలిలో శక్తి సేవాశ్రమం నడుపుతుంటుంది.

నిలబెట్టింది కాత్యా.

మిగతా మెంబర్స్ అందరిచేత కరాటే ప్రాక్టీస్ చేయిస్తోంది శక్తి.

'సముకతిస్సా వచ్చి ప్రాక్టీసు చేయించటంలో శక్తికి సాయంగా నిలబడ్డాడు.

షీలా, చంటి తాము కూడా అలా ఎప్పుడు నేర్చుకుందామా అని ఆత్రంగా వారి వైపు ఆసక్తిగా చూస్తున్నారు.

ఒకగంట ప్రాక్టీసు జరిగాక, కాత్యా వచ్చి కొత్త వారికి ఆసనాలు వేయటం నేర్పించసాగింది.

ఈ కార్యక్రమం కాగానే శక్తి వెళ్ళిపోతుంది మామూలుగా అయితే, కాని... ఈ రోజేదో చెప్పాల్సింది ఉంది కాబట్టి అక్కడే వుంది. మిగతా వాళ్ళంతా నిశ్శబ్దంగా కూర్చున్నారు.


'మన సేవాగ్రాంలో హాస్పిటల్ సౌకర్యం ఉంటే బాగుంటుందని నా ఉద్దేశం. అందుకని హాస్పిటల్‌కి కావలసిన ఏర్పాట్లు చేయబోతున్నాను. సేవా భావం గల మంచి డాక్టరికై పేపర్లలో ప్రకటన ఇస్తున్నాను. మీరంతా మీకు చేతనైన సహాయం క్షతగాత్రులకి చేయాల్సి ఉంటుంది". అనగానే 'తప్పకుండా చేస్తాం' అన్నారు కూర్చున్న యువతులంతా. ఆ రోజు కార్యక్రమం ముగిసింది.

శక్తి సేవాగ్రాంకి పక్కగా హాస్పిటల్ కట్టించసాగింది. చాలా చురుగ్గా నిర్మాణ కార్యక్రమాలు సాగుతున్నాయి.

వైశాఖ పూర్ణిమనాడు- బుద్ధ జయంతి, బుద్ధ నిర్యాణం కూడా. ఆ రోజు గొప్ప పర్వదినం.

ఆనాటికి హాస్పిటల్ ఓపెన్ చేయాలని శక్తి సంకల్పం.

సేవాగ్రాంకి, మైలుదూరంలో వున్న బౌద్ధారామంలో ఎంతో సందడి. ఏ పూర్ణిమకి చేయాల్సిన ఏర్పాట్లలో అంతా హడావుడిగా వున్నారు.





సాగర మథనం రచయిత్రి పరిచయం

"సాగర మథనం" సీరియల్ రచించిన శ్రీమతి అడివి సూర్యకుమారి గుంటూరులో జన్మించారు. ఈమె ప్రస్తుతం హైదరాబాద్‌లోని టాగూర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు. సాహిత్యాభిలాష మెండుగాగల శ్రీమతి సూర్యకుమారి యింతవరకు వ్రాసిన కథలలో 16 కథలు వివిధ వారపత్రికల్లో ప్రచురించబడినాయి. "టాప్ సీక్రెట్" యీమె మొదటి నవల. ఈమె వ్రాసిన 'స్థిత ప్రజ్ఞుడు' కథ బహుమతినందుకొనటమే కాకుండా టి.వి.లో "అంతిమ వేదం" అనే నాటికగా ప్రేక్షకులకు కనువిందు చేసింది. ఈమె రచించిన కొన్ని సాహితీ వ్యాసాలు ఆకాశవాణి ద్వారా ప్రసారమయ్యాయి.

ఇంతలో భిక్షుకులందరినీ ప్రధాన సమావేశ మందిరంలోకి రావల్సిందిగా వార్త వచ్చింది. అంతా సమావేశాలు జరిగే హాల్లోకి వెళ్ళి కూర్చున్నారు.

బౌద్ధ మతాచార్యులైన ఆనందవర్ధనె, విద్యాలంకారలు వచ్చి స్టేజిపై కూర్చున్నారు.

తొలుతగా కొద్దిసేపు త్రిపిటకాలు పఠించబడ్డాయి. ఆ తర్వాత ఆనందవర్ధనె లేచి మైక్ ముందుకొచ్చాడు.

"సోదరులారా! బుద్ధ భగవానుని జయంతి ఇంకో పదిహేను రోజుల్లో కొచ్చింది. దేశంలో అనేక ప్రాంతాల్లో ఉన్న బౌద్ధులందరినీ ప్రధాన సంఘారామానికి రప్పించే ఏర్పాట్లు చేస్తున్నాం.

ఏమైతే భగవానుడు మానవుడిలో వుండాలని చెప్పాడో అవే నశించాయి. అహింస, సత్యం, ధర్మం– ఈ మూడింటిని మానవజాతి విస్మరించింది. స్వార్థపరులు తోటి మానవుల కంకాళాలపై కరాళనృత్యం చేస్తున్నారు. మనిషికి మనిషికి మధ్య గల మమత, మానవత, సోదరభావం పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అధికార కాంక్ష, అవినీతి పెచ్చుమీరి అమాయకుల మాన ప్రాణాలతో దారుణంగా ఆడుకుంటున్నాయి. ఎంత జీవహింస జరుగుతోందో! నరరూప రాక్షసుల రక్తదాహానికి ఎన్ని ప్రాణులు బలయ్యాయో నిన్న మొన్నటి అనురాధపుర, జాఫ్నా, ట్రింకోమాలిలలో జరిగిన దారుణ మారణకాండలే నిదర్శనం. సోదరులారా! ఇక్కడ మనం ఆ పరమ కారుణ్యమూర్తి బుద్ధ భగవానుని అస్థికలు నిల్పుకొని పూజిస్తున్నాం. ఆరాధిస్తున్నాం, ఆ మహనీయుని జీవకారుణ్య సిద్ధాంతాన్ని నల్గురికీ బోధిస్తున్నాం కాని... మన సిద్ధాంతాలు, ప్రవచనాలు కొందరు మానవరూప మృగాలకి వేళాకోళంగా ఉన్నాయి. వారిలోని మృగాన్ని పారద్రోలి మానవతని మేల్కొల్పటమే మన తక్షణ కర్తవ్యం– అంగుళీమాలుడి లాంటి వాడిని తథాగతుడు తన దాసుణ్ణి చేసుకున్నాడు. మనం కూడా కృషి చేసి ఈ దీవిలోని మానవులకి తాము మర్చిపోయిన శాంత్యహింసలని గుర్తు చేద్దాం. దేశం అన్నాక సమస్యలుండటం సహజం. కానీ... వాటిని పరిష్కరించుకొనే పద్ధతి ఇది కాదు. మనకా సమస్యలతో, రాజకీయంతో పనిలేదు. మనం చేయవలసిందల్లా మానవజాతి పరస్పర విద్వేషాలతో నశించకుండా చూడటం, వారిలో సౌభ్రాతృత్వాన్ని కల్గించటం– ఇందుకు మేమొక పాదయాత్ర చేయ సంకల్పించాం. రేపు బైలుదేరి నష్టపోయిన ప్రాంతాలన్ని దర్శిస్తాం. బుద్ధపూర్ణిమ నాటికి తిరిగి ఆరామానికి చేరుకుంటాం. మాతో రాదలచుకొన్న వారంతా రావచ్చు. ఉపవాస దీక్షలో ఉన్నవారు, రాలేనివారు ఆరామంలో ఉండండి. అది మా ఇష్టా ఇష్టాలకి వదిలేస్తున్నాను. బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి' అని కూర్చున్నాడు ఆనందవర్ధనె.

తర్వాత విద్యాలంకార కొద్దిసేపు బుద్ధుని ప్రవచనాలు విన్పించాడు.

మీటింగు పూర్తయింది.

ఆ మర్నాడు మూడొంతులు భిక్షుగణం పాదయాత్రకై బైలుదేరారు. దేశం నలుమూలల నుండి వచ్చేవారు మధ్యలో కలిసి అందరితో పాదయాత్రలో పాల్గొంటున్నారు.

బౌద్ధుల ప్రొసెషన్‌ను ఆపే అధికారాలుగాని, విమర్శించే అధికారంగాని ప్రభుత్వానికి లేవు. అందుకని పోలీసులు చూస్తూ మిన్నకున్నారు.

తమ పాదయాత్ర ముగించుకొని భిక్షుకులంతా పూర్ణిమ ఉదయానికల్లా ప్రధాన ఆరామానికి చేరుకున్నారు.

సేవాగ్రాంకి సమీపంగా ఆరామాలుండటంతో ఆడపిల్లలంతా పోతున్న భిక్షువుల్ని చూట్టానికి వాకిట్లోకొచ్చి నిలబడ్డారు.

'అబ్బ! ఇంత మంది భిక్షుకుల్ని నేనెప్పుడూ చూళ్ళేదు' అంది షీలా.

'ఊ! ఈ సారి బౌద్ధులంతా రోమన్ కాథలిక్కులతో తమ మత గొడవల్ని పక్కకిపెట్టి ప్రజలవైపు తమ దృష్టి సారించారు. కానీయండి ఏం జరుగుతుందో చూద్దాం!' అంది కాత్యా.

తీతూ బైటికొచ్చి 'అక్క మిమ్మల్నందరిని లోపలి కెళ్ళి పనులు చూసుకోమంటోంది' అన్నాడు.

'అయ్యో! వీళ్ళని చూస్తూ ఇలాచాలా సేపు నిలబడ్డాం కదూ' అంటూ లోపలికి పరిగెత్తింది కాత్యా.

ఆమె వెనకే అందరూ లోపలి కెళ్ళారు.

'మీ హాస్పిటల్‌లో పని చేస్తానంటూ ఒక్క డాక్టరు కూడా ముందుకు రాలేదు కాని, హాస్పిటల్, దాని క్కావలసిన

పరికరాలు అన్నీ రెడీ అయ్యాయి.

డాక్టరు గురించి ఆలోచిస్తోంది శక్తి.

రాత్రి అయింది. ఆరామంలో దేదీప్యమానంగా లైట్లు వెలుగుతున్నాయి.

ఉపన్యాసాలు, భజనలు, నాటకాలు జరుగుతున్నాయి. అంతలో ఉన్నట్టుండి ఆరామాల్లో పెద్ద మంటలు లేచాయి.

వృద్ధ భిక్షువులు, ఉపవాస దీక్ష విరమించిన వారు భోజనాలు చేస్తున్నారొకవంక.

ఇంతలో....

"మంటలు.... మంటలు.... లేవండి, లేవండి, బైటికి నడవండి" అంటూ కేకలు అరుపులు ఏడుపులు ఆక్రందనలు గోలగా కలగాపులగంగా గందర గోళంగా తయారైంది వాతావరణం.

సముద్రపు ఈదర గాలి కూడా నిప్పుకు తోడైంది. నలు వైపుల మంటలు నాల్కలు జాస్తూ ఆక్రమిస్తోంది.

అందరూ ప్రాణభీతితో భయంతో బైటికి నలు వైపులకి పరిగెడుతున్నారు ఆ చీకట్లోకి.

అంతలో కొందరు కాగడాలు పట్టుకొన్న వ్యక్తులు, నల్లని దుస్తులు ధరించిన వాళ్ళు "ప్రజా విమోచన పార్టీ జిందాబాద్, సమరసింఘె జిందాబాద్" అంటూ కేకలు వేయసాగారు.

బౌద్ధులంతా ప్రాణభీతితో నల్దిక్కులకి చెల్లా చెదురుగా పరిగెత్తుతున్నారు. కొందరు నీళ్ళు పోసి మంటలు చల్లార్చటానికి ప్రయత్నిస్తున్నారు. మూడొంతులు ఆరామాలు తగలబడ్డాక ఫైరింజన్ వచ్చింది.

'ప్రజా విమోచన పార్టీ జిందాబాద్' అంటూ ఆ వ్యక్తులు గుర్రాలపై దౌడు దీస్తూ వేగంగా వెళ్ళిపోయారు.

ఆనందవర్ధనే విద్యాలంకారాలను నల్గురు ప్రధాన మతాధికారులు తీసుకొని సేవాగ్రాం తలుపు తట్టారు.

తలుపు ఓరగా తెరిచాడు సిముకతిస్సా. ఆచార్యులను చూసి తలుపులు తెరిచాడు. వారు లోపలకి రాగానే తలుపులు మూసేశాడు.

మర్నాడు ఉదయానికల్లా ఈ వార్త

సాగర మథనం

దావానలంలా దేశమంతా పాకింది.

'ప్రజా విముక్తి పార్టీ అరాచకత్వానికి, దుర్మార్గానికి ఇది పరాకాష్ఠ" అన్నాయి ప్రభుత్వ పత్రికలు.

'ప్రజా విముక్తి పార్టీ చాలా అమానుషంగా ప్రవర్తించిం దన్నాయి' మిగతా పత్రికలు.

ప్రజా సమూహం భిక్షువులకి జరిగిన అన్యాయానికి ప్రజా విముక్తి పార్టీని దుమ్మెత్తి పోసింది.

ఆ సాయంకాలానికే ప్రజా విముక్తి నాయకుడు సమరసింఘె ఒక బహిరంగ సభలో ఇలా మాట్లాడాడు.

"సోదరులారా! రాత్రి జరిగిన సంఘటనకి మాకు ఎలాంటి సంబంధం లేదు. మేం రాత్రి ఆరామ ప్రాంతాలకి పోలేదు. బౌద్ధులు మాకు అనుకూలురే. మా దారులు వేరైనా గమ్యం ఒక్కటే. కాబట్టి ఒకే ఎయిమ్ గల మేము,



బౌద్ధులం ఒకరి కొకరం అపకారం చేసుకోవాలని ఎందుకనుకుంటాము. ప్రజా జీవనానికి ఆటంకం కల్గించే పనులు మా పార్టీ ఎప్పుడైనా చేసిందా? ప్రభుత్వంలో గల రాక్షసుల్ని తొలగించటమే మా ఏకైక లక్ష్యం తప్ప శాంతిప్రియులు, అహింసామూర్తులైన బౌద్ధుల జోలి కెళ్ళాల్సిన అవసరం మాకేమీ లేదు" అని నిష్కర్షగా చెప్పి, పత్రికా ప్రకటన కూడా అదే విధంగా యిచ్చాడు సమరసింఘె.

ఓ విలేఖరి వెంటనే అడిగాడు 'మీ అనుయాయులే ఆశ్రమాలు తగల బెట్టి పి. వి. పి. జిందాబాద్ అని కేకలు వేశారని కూడా చెబుతున్నారు, మతాచార్యులు. మరి మీరేమంటారు?"

"ఇది ఎవరో మేమంటే గిట్టని వాళ్ళు చేసిన పనే. అయినా నేనది వివరంగా తెలుసుకుంటాను' అన్నాడు సమరసింఘె.

ఇంతలో అక్కడికి పోలీసు జీప్ వచ్చి ఆగింది. సబ్ఇన్స్పెక్టర్ సమరసింఘెకి అరెస్ట్ వారెంట్ చూపించి అతను చెప్పేది విన్పించుకోకుండా లాక్కెళ్ళి జీప్‌లో పడేశాడు.

ఆనందవర్ధనే తీసికెళ్ళి పోలీసుల ఎదుట నిలబెట్టి నిజం చెప్పించి తమ నాయకుణ్ణి విడిపించుకోవాలనుకున్నారు ప్రజా విముక్తి పార్టీ మెంబర్లు.

ఆ రాత్రే వారు రెండు జీపుల నిండా వెళ్ళి సేవాగ్రాం తలుపు తట్టారు.

తలుపు తీశాడు తిస్సా.

"మతాచార్యులెక్కడ?" కరుగ్గా అడిగాడతణ్ణి సమరసింఘె అనుచరుడు స్కంధా.

"ఇక్కడ లేరు" అన్నాడు తిస్సా.

అంతే అతని దవడ పేలిపోయి ఎగిరి అంత దూరంలో పడ్డాడు తిస్సా.

అయితే అదే వేగంతో వచ్చి స్కంద చెంప పగల గొట్టింది శక్తి.

అదిరి పోయారు వచ్చిన వాళ్ళు. స్కంద ఆశ్చర్యంగా, కోపంగా చూశాడు శక్తి వైపు.

శక్తి అతని వైపు చూస్తూ "జాగ్రత్త. ఇంతకంటే అడుగు ముందుకు వేశావా.... మర్యాదక్కదు. మొన్న వారిక్కడే

ఉన్నారు. నిన్న వెళ్ళి పోయారు. మీరిక వెళ్ళొచ్చు" అంది

వాళ్ళల్లో ఒకడు ముందుకు దూకుడుగా వచ్చి—

"అయినా ఆడదానివి నీ కింత పొగరా! మా వాళ్ళని కొట్టేంత పాటి దానివా?" అంటూ శక్తి వైపొచ్చాడు.

ఇంతలో బిలబిల ఆడపిల్లలంతా అపరకాళికల్లా బైటి కొచ్చారు.

"ముందు చెయ్యి చేసుకొంది మీరె. ఇన్ఫర్మేషన్ కోసం వచ్చిన వాళ్ళు మర్యాదగా అడిగి తెలుసుకొని వెళ్ళాలి అంతేగాని దౌర్జన్యానికి దిగితే ఇక్కడెవరూ సహించరు."

"ఓహో ఈ ఆడపటాల మంతా ఇక్కడ చేరిందా! ఏం చేస్తా రేమిటి?" అడిగాడతను మరో అడుగు శక్తికి దగ్గరగా వచ్చి.

అతని మాట పూర్తి కాలేదు, శక్తి చెయ్యి విసురుగా లేచి అతని భుజంపై పడింది అతని భుజం విరిగి నట్టైంది.

"ఈ శక్తి చేతల మనిషేగాని మాటల మనిషి కాదని తెలుసుకొని మర్యాదగా మాట్లాడు తక్షణం ఇక్కడి నుండి వెళ్ళిపోండి" అంది

"దాన్ని కొట్టండిరా!లాగండిరా!ఇవతలికి" అరిచాడు స్కంద

"అదీ, ఇది అంటారా మా శక్తిని" అంటూ షీలా, చండీ, కాత్యా ఒక్కొక్కణ్ణి ఒక్కొక్కళ్ళు ఎదుర్కొన్నారు

శక్తి చుట్టూ నల్గురు కమ్ముకున్నారు

గాజుల చేతుల్లోని శక్తిక కంపిస్తున్నారు వాళ్ళంతా ఇంతలో అతివేగంగా వచ్చి ఆగిందక్కడ ఒక జీప్.

వర్ధిల్లాలంటే...

లాగే జనం
దొరికారు కదాని
చక్రాలు లేని
రథాన్ని లాక్కండి!
లాగడానికి
చక్రాలు లేవు కదాని
రథం ముందు
నిరాశగా కూర్చోకండి!

—అడిగోపుల వెంకటరత్నమ్

సాగర మథనం

దిగి వారి వైపు దూకాడో ఆజానుబాహుడు

శక్తి మిగతా ఆడపిల్లల వైపు చూస్తూ "మీరంతా ఇంక లోపలికి నడవండి" అంది

తన మీది కొచ్చిన ఇద్దరికి రెండు సైడ్ కిక్స్ ఇచ్చి తిస్నాను తీసుకొని లోపలి కొచ్చింది. తలుపు లేశారు ఆడపిల్లలు

"ఏమిటక్కా! చేతకాని వాళ్ళంలా మనం ఇలా పారిపోవటం ఏమిటి? ఆడవాళ్ళు ఆడవాళ్ళు అంటూ ఏం వాగారా వెధవలు ఎముకలు విరగబొడిచే దాన్ని" ఇంకా కోపం తగ్గలేదు చండికి

ఇంతలో వాళ్ళకి బైటి నుండి కేకలు, ఆక్రందనలు విన్పిస్తున్నాయి

"ఎవరక్కా అతను? అతను రాగానే మమ్మల్ని లోపలకి వచ్చెయ్య మన్నావేం?" అడిగింది షీలా

"అతని పేరు అగ్ని అతనొచ్చాక మనం శ్రమపడక్కర్లేదు వాళ్ళంతా కరాటె బాగా తెల్సిన వాళ్ళు మీరింకా ప్రాక్టీసులో నే వున్నారు అందుకే మిమ్మల్ని లోపలి కొచ్చెయ్య మంది " అంది శక్తి తిస్నా పగిలిన పెదవిపై రక్తం తుడిచి మందువేస్తూ

తిస్నా మూలుగు తున్నాడు

"ఆకారం తప్ప ఏం ప్రయోజనం లేదు అంది చండి తిస్నాను చూస్తూ.

"పాపం నిన్నటి దాకా జ్వరం కదా! అందుకే కళ్ళు తిరిగి పడిపో యుంటాడు" అంది కాత్యా శక్తి వైపు తిరిగి "అక్కా! అతనొక్కడు బైట అంత మందితో కొట్లాడు తున్నాడు. మనం సాయంగా పోదామా!" అంది కాత్యా శక్తి వాచీ చూసుకొంది. తలుపులేసి 5 నిముషాలైంది బైటి నుండి ఎలాటీ శబ్దాల్లేవు

"అతని కెవరి సాయమూ అక్కర్లేదు" అని చండీ వైపు చూసి "మంచి కాఫీ రెండు కప్పులు తయారు చేయమని వంటామెకి చెప్పు అంది

చండీ లోపల కెళ్ళింది

శక్తి తలుపులు తెరిచింది

అతను లోపల కొచ్చి "ఎందుకు తలుపులు మూశారు! వాళ్ళు పారిపోయి రెండు నిముషాలు దాటింది" అన్నాడు

వెలుతురులో అతణ్ణి చూస్తూనే షీలా గుర్తుపట్టి ఆశ్చర్యంగా "మీరా!" అంది

(ఇంకా వుంది)

ఈవారం లో మీ యోగం

7-9-1990 శుక్రవారం మొదలు
13-9-1990 గురువారం వరకు

మేషం: యోగదాయకం, ధనదాయకం, ఆరోగ్యదాయకమైన వారం వారమంతా నూతనోత్సాహం వెల్లివిరుస్తుంది. అనుకొన్న రీతిగా చేరవలసిన చోటికి చేరినామని 'నిర్మాత వర్గం' ఆనందం. యత్న కార్యసిద్ధి. స్త్రీలకు: రాజకీయ సంబంధంగా కొంతమేలు, ధన వృద్ధి

వృషభం: పెద్దల అనుగ్రహం, దైవానుగ్రహం, గ్రహానుగ్రహం, ధనాఢ్యుల అనుగ్రహం సంపాదించాలని చాలమంది యత్నిస్తారు, న్యాయమే, దైవబలం, గురుబలం లేనివాడు చేయగలిగిందేమి? తృతీయ 'గురుడు' లాభకారి గాడు. బహుశా జాగ్రత్తగా ముందుకు అడుగు కదల్చాలి. స్త్రీలకు: ప్రసిద్ధుల స్నేహం, ఉద్యోగ లాభం

మిధునం: వ్యాపారరంగ అభివృద్ధికరమైన మార్పు రానున్నది దూర ప్రాంతాలకు వెళ్ళి కావలసిన సరుకు సేకరించుకొనుటకు ఆస్కారమున్నది. కాని వర్షం కొంత అణిగి ఉండటం గమనించ గలుగుతారు సజ్జన సాంగత్యం, అతిథి అభ్యాగతులను ఆదరించుట లాంటి శుభ ఫలితాలు స్త్రీలకు గ్రహారాధన అవసరం, ఇబ్బందులు లేవు, స్థితి పెంపు.

కర్కాటకం: నూతన మిత్ర సహాయమున్నది మాటకు తిరుగు లేదు ముందడుగు వేయుటకు ఆస్కారం రాజకీయంగా మేలున్నది. ఆరోగ్యరీత్యా అనుకూలమే వారం చివర అధికం ఖర్చు చేయవలసిన అగత్యం ఏర్పడుతుంది స్త్రీలకు: ఒక్క ఆరోగ్య విషయం తప్ప, మరే విధంగా బాధాకరమైన వారం గాదు

సింహం: కానివారున్నారు, యోగదాయకం గాదు, 'గురుడు' అనుకూలుడు గాడు. 'వ్యయ రాశి స్థితుడు, కేతుగ్రహ యుతుడు' అని తెలిసి ధన వ్యయం చేయటం గాని, అవసరమైన పనులకు దిగుటగాని కూడదు. పైగా అప్పులవారు వెంటబడుతారు స్త్రీలకు: ముఖ్య వ్యవహారాలు సానుకూలం కానున్నవి.

కన్య 'శని' ఈ వారం యోగదాయకుడు గాడు అనవసర యోచనలకు, అనవసరమైన ఖర్చులకు దారి తీయనిస్తాడు. ఎంత జాగరూకతతో ఉంటే అంత మేలు ప్రయాణ జోలికి వెళ్ళటం గాని, బహు దూర ప్రయాణానికి పథకం వేయటం గాని న్యాయం గాదు స్త్రీలకు: కార్యాచరణ దీక్ష, ఆదాయ వృద్ధి, ఆరోగ్య పెంపు వారఫలంగా గ్రహించాలి.

తుల: రాచకార్య నిమగ్నులకు సదవకాశం. వారమంతా యోగదాయకమే 'శని' వక్రించి, వదలి అనుకూలుడు కానున్నాడు 'త్రిషట్, ఆయస్థానములందున్న 'శని' మీకు అనుకూలుడే కార్యరంగానికి దిగండి మేలు సాధించండి. స్త్రీలకు: కొందరకు వాహన సేకరణ, కొందరకు ధనలబ్ధి

వృశ్చికం: సమీపంలో మీకు యిబ్బంది ఏ రంగాన జరగదు. వ్యాపార రంగాన ఉన్న వారికి సర్వానుకూలత కొందరకు అప్రయత్న ధనలబ్ధి, వ్యవహార దక్షత, పొనున్నదనుకొన్న ఉద్యోగం సానుకూలం కాగలదు కారణం 'గ్రహ చారం యోగదాయకం' అగుటయే స్త్రీలకు: గాయనీమణులయినా, రచయితలయినా చక్కని అవకాశాలు

ధనుస్సు: 'ఎవరిని కలుసుకొన్నా ఎంతమందిని బ్రతిమాలినా, ఏ వ్యవహారం సానుకూలతకై పోరాడినా ఏమి ప్రయోజనం?' అని మీరే గ్రహిస్తారు రాజకీయ నాయకులు, ఆ రంగాన సతమతమయ్యేవారు బహు జాగ్రత్తగా సంచరించాలి స్త్రీలకు. వాహన వసతి, వస్త్ర సేకరణ, బంధు సమాగానికి అనుకూలం.

మకరం: విశిష్ట యోగదాయక వారమే. ఒకానొక వ్యవహారం మధ్యవర్తుల వలన పరిష్కారం కానున్నది. అపూర్వ వస్తు సేకరణకు ఆస్కారం. వారమంతా మేలుగా ఉన్నా అనారోగ్యత లక్షణాలు, అనవసర ఖర్చులు లేకపోలేదు స్త్రీలకు బంధు మిత్ర సమాగమం చేసిన ఉద్యోగ యత్నం సానుకూలం

కుంభం: నూతన మిత్రులు చేరుతారు ఎంతటి మంతనాలున్నా ముందుకు సాగిపోవుటకు ఏమాత్రం అనుకూలం గాదు ప్రజారంగాన ప్రసిద్ధి. రాజకీయ నాయకులకు సదవకాశాలుంటాయి ఒకానొక గృహ వ్యవహారం సానుకూలమగుటకు వారం యోగదాయకమే అవి భూ సంబంధం కావచ్చు స్త్రీలకు రాజకీయ వాదులలో పరిచయం లాభప్రదం

మీనం: ఆకాశ గమన గ్రహాలందు 'బృహస్పతి' చాల పెద్దవాడు కైవారరీత్యా గాక, ప్రజా జీవితానికి కూడా అధిక ప్రాచుర్యం గలవాడు ఆ భగవానుడు, గ్రహ రూపాన పంచమమందు, కర్కాటక రాశిలో ఉచ్చ స్థితి యందున్నాడు ఊరు మార్పు తప్ప మరే విధంగా అనానుకూలత లేదు స్త్రీలకు వృత్తి, ఉద్యోగాలందు పెంపు గలదు

- విద్వాన్
కోట సత్యరంగయ్యశాస్త్రి

సర్వమత సమ్మేళనం

కులానికో కాలేజి ఉండి
కుల తత్వాన్ని రెచ్చగొట్టి
ఈ సమాజంలో
సర్వమత
సమ్మేళన సంఘంగా
సమైక్య పరచటానికి
వెలిసాయి
రెసిడెన్షియల్ కాలేజిలు
ఈ సమాజంలో నే!

—సుజశ్రీ



కొడుకు

—చిరంజీవి

నల్లని చీరపై తెల్లని పువ్వుల డిజైన్ మాదిరిగా ఆకాశంలో చుక్కలు తళ తళ మంటున్నాయి. చందమామ చల్లని వెన్నెల్ని విరజిమ్ముతున్నాడు. ఆ వెన్నెల్లో తడుస్తూ, ఆ చల్లని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించేవారు వయసుడిగిన వారైనా చలించకపోరు.

ఆ వెన్నెల క్రింద పెరట్లో ఇద్దరు దంపతులు ఇంకా మెలకువగానే ఉన్నారు. అయితే వారు మాట్లాడు కుంటున్నారు కళ్ళతో. ఆనందం ఎక్కువైనపుడు నిద్రపోతే ఆ అనుభూతి ఎక్కడ చేజార్చుకుంటామో అనికావచ్చు. వారి ముఖాల్లో కదలాడే తృప్తి, వారు కలకంటున్నది సాధించుకున్నామనే దానికి సంకేతం కావచ్చు.

"లక్ష్మీ, ఈ రోజు నాకెంత ఆనందంగా ఉందో చెప్పలేను, ఎన్నాళ్ళనుండో ఈ రోజు కోసం ఎదురు చూశాను. అది రానే వచ్చింది, నీకేమనిపించటం లేదా?"

భర్త పారవశ్యాన్ని గమనించిన ఆమె అంది:

"నాకు తృప్తిగానే ఉందండి, అయితే ఈ ఆనందంకోసం మీరు ఎంత కష్టపడ్డారో, ఎంత శ్రమించారో, ఏమి త్యాగం చేశారో, ఎన్ని బాధలు పడ్డారో నాకు తెలుసు, అవన్నీ గుర్తొచ్చిన ఆమె కళ్ళ నుండి బయటకు రావటానికి యత్నించే కన్నీటి తుషారాలు.

"ఏయ్, పిచ్చీ, ఈ సంతోష సమయంలో వాటికి స్థానం లేదు,"— లాలనగా అంటూ దగ్గరకు తీస్తున్నాడు. ఆ దగ్గరకు తీసుకోవటంలో కాంక్ష లేదు, ప్రేమ ఉంది, లాలిత్యముంది.

ఆమె తన్మయత్వంతో గువ్వలా ఒదిగి పోయింది. వారికి ఆ స్థితిలో గతమంతా కళ్ళముందు కదలాడింది.

★ ★ ★ ★ ★ ★

అది శోభనం గది.

క్రొత్తగా పెళ్ళయిన వాళ్ళకది స్వర్గం, ఆ స్వర్గ-ద్వారాలు తెరుచు కున్నాయి. మంచంపై పెళ్ళి కొడుకు ఘుసాబులో రాఘవ్ స్వర్గద్వారం వైపు దృష్టి సారించాడు.

పాల నురగలాంటి తెల్లని చీరలో

అపర రతీదేవిలా ఉన్న లక్ష్మి ద్వారం దగ్గర పాల గ్లాసుతో నిలబడి ఉంది తీర్చి దిద్దినట్లున్న అవయవాల పొందిక, పిపిమితే పాలు కారేటంత మృదువుగా ఉన్న చెక్కిళ్ళు, సన్నగా వణుకుతున్న గులాబి పెదవులు, విశాలమైన పాలబాగంలో ఉదయించే సూర్యుడిలా కుంకుమ బొట్టు

రాఘవ మెల్లగా కదిలాడు లక్ష్మి భుజంపై చెయ్యి వేసి మంచం దగ్గరకు నడిపించుకు వచ్చాడు

"లక్ష్మీ" ఆ పిలుపులో కోటి మన్మధ బాణాలు ఆర్తి, సన్నగా వణుకుతున్న పెదవులు చూస్తూ రాఘవ నిగ్రహించుకో లేకపోయాడు

ఒక ఝంఝా మారుతంలా ప్రకృతి కన్యను తుఫాను చుట్టు ముట్టే వేళ ఎక్కడో పుట్టి, ఎక్కడి నుండో ప్రవహించే సెలయేరు సాగర గర్భంలో సంగమించే వేళ, వేద మంత్రాల్లో అపశృతిలా తలుపులు అలికిడయిన చప్పుడు

సుషుప్తావస్థలో ఉన్న రాఘవ, లక్ష్మి తేరుకొనటానికి నిముషం పైనే పట్టింది

రాఘవ విసురుగా తలుపు తీసాడు అతని తండ్రి, దీనంగా చూపులు క్రిందికి దించుకుని నిలబడి ఉన్నాడు

"ఒరే, రాఘవ, ఏ తండ్రీ, ఏ కొడుకుని పిలవకూడని సమయంలో నిన్ను పిలుస్తున్నాను ఏమనుకోకు, నిన్ను లేపకూడదనే అనుకొన్నాను కాని పరిస్థితి " తండ్రి చూపు మరల్చిన దిక్కుకు చూసి రాఘవ చలిజ్వరం వచ్చిన వాడిలా వణికి పోయాడు అక్కడ

ముందు గదిలోని చాపపై ఇద్దరు తమ్ముళ్ళు, ఇద్దరు చెల్లెళ్ళు రెండు అడుగుల స్థలంలో ఇరుక్కొని పడుకుని ఉన్నారు వారికి అది అలవాటు కాదు ఇద్దరు పడుకోవటానికి సరిపోయిన గదిలో ఆరుగురు నిద్రించేటపుడు కలిగే పరిస్థితి వారి ప్రక్కన రాఘవ తల్లి చలికి ముణగ తీసుకుని, వణుకుతూ దీనావస్థ లో ఉంది అక్కడే చోటు చాలక తండ్రి బహుశా నిద్రపోకుండా ఇప్పటి వరకు కూర్చుని ఉంటాడనుకునే సరికి రాఘవ మనసు ద్రవించి పోయింది

రాఘవ వాళ్ళు ఉంటున్నది రెండు గదుల అద్దె యిల్లు రాఘవ పెళ్ళి కానంత వరకు తల్లిదండ్రులు అయిదుగురు పిల్లలతో రెండు గదులలో సర్దుకునేవారు ఇప్పుడు క్రొత్త వ్యక్తి అందులో రాఘవతో ఏకాంతం కోరుకునే వ్యక్తి వచ్చింది కనుక ఒక గది వాళ్ళిద్దరికి వదలటం వలన వచ్చిన యిబ్బంది

రాఘవ ఒక్క అంగలో తల్లిని చేరుకుని ఆమెను చేతులపై వేసుకుని తన గదిలోనికి తీసుకుని వెళ్ళి మంచంపై ఎత్తుకో బెట్టాడు

తెల్లని మల్లెపూల మంచంపై శిధిలావస్థలో, చిక్కి శల్యమై నిద్రావస్థలో ఉన్న అత్తగారిని చూసి లక్ష్మి మనసు ఆర్ద్రమైంది

అప్పుడు తీసుకున్నారు రాఘవ, లక్ష్ములు ఒక వజ్ర నిర్ణయం ఎప్పటికైనా ఒక సొంతయిల్లు నిర్మించుకోవాలి తమకు కలిగిన యిబ్బంది తన పిల్లలకు కలుగ కూడదు తమకు పుట్టిన వాళ్ళు కూడా తమ వలన వారి ఆనందం పాడయ్యే పరిస్థితి కలుగచేయరాదు అది తమ బాధ్యత

ఇక అప్పటి నుండి రాఘవ విశ్రమించలేదు చేతిలో ఉన్నది చిరుద్యోగమే అయినా అనుకూలవతి అయిన భార్య ఉన్నపుడు ఆ భర్తకు కలిగే విజయాలే రాఘవను కూడా వరించినయి

తమ్ముళ్ళకు చెల్లెళ్ళకు పెళ్ళిళ్ళు చేసి, ఎవరిదారి వాళ్ళు చూసుకునే టప్పటికి తల్లి దండ్రులు కూడా కాలం చేసారు

స్వంత యిల్లు కట్టుకోవాలనే వారి సంకల్పం ఎంత దృఢమైనదంటే వారికున్న ఆర్ధిక పరిస్థితికి తోడబుట్టిన వారిని ఒకదరికి తెచ్చి యిల్లు కట్టాలంటే ఒక కొడుకుతో నే సరిపెట్టుకోవాలనే నిర్ణయానికొచ్చారు

దేశంలో తొంభై శాతం సగటు మనుషుల్లానే ఆ యిరుకు గదుల్లోనే దాంపత్యం చేసి ఒక కొడుకును కూడా కన్నారు

చిత్రం పోలిక చిత్రం!?

అమెరికా అధ్యక్షులుగా పని చేసిన అబ్రహాం లింకన్, జాన్. ఎఫ్. కెన్నడీ ఇద్దరూ కూడా నల్లజాతి ప్రజల సంక్షేమానికి పాటు పడ్డారు. కాగా– ఈ ఇద్దరి జీవితాలలో కొన్ని అరుదైన, చిత్రమైన పోలికలు కూడా ఉన్నాయి.

★ అబ్రహాం లింకన్ 1808వ సంవత్సరంలో జన్మించగా, కెన్నడీ 1908లో జన్మించారు.

★ లింకన్‌ను హత్య చేసిన బూత్ 1839లో జన్మించగా, కెన్నడీని హత్య చేసిన ఓస్వార్డ్ 1939లో పుట్టాడు.


★ ఈ ఇద్దరు హంతకులు ఒకే గ్రామానికి చెందిన వారు కాగా, ఇద్దరూ కోర్టుకు తీసుకుని వచ్చేలో గానే మరణించారు.

★ థియేటర్‌లో అబ్రహాం లింకన్‌ను షూట్ చేసిన పిదప బూత్ కారు వైపు పరుగెత్తగా, కారుతో కెన్నడీని చంపిన ఓస్వాల్డ్ థియేటర్ వైపు పరుగు తీసాడు.

★ అబ్రహాం లింకన్ పర్సనల్ అసిస్టెంట్ పేరు కెన్నడీ కాగా, కెన్నడీ పి. ఏ. పేరు లింకన్!

–యస్. భూమారెడ్డి

అగ్నిపుష్పం



నీ చీకటికి నువ్వు సిగ్గుపడు
నీ లేమికి నువ్వు సిగ్గుపడు
నీ అవమానానికి నువ్వు సిగ్గుపడు
నీ అజ్ఞానానికి నువ్వు సిగ్గుపడు
నీ భానిసత్వానికి నువ్వు సిగ్గుపడు
నీ అసహాయతకు నువ్వు సిగ్గుపడు

ఎర్రని నీ రుధిరం
కాంతిని, క్రాంతిని
కోల్పోయినందుకు సిగ్గుపడు!
సిగ్గుపడి నీలో నువ్వు ముడుచుకుపోవడమే విప్లవం!!
అప్పుడే. . సూర్యుడు ఎర్రగా మండుతాడు-
అప్పుడే నీకేక దిగంతాలను వణికిస్తుంది!
అప్పుడే నీ స్వేదం నుండి
అగ్నిపుష్పాలు ప్రభవిస్తాయి!!
అప్పుడే .విశ్వమంతా
కొత్తకాంతులు విచ్చుకుంటాయి!!!

-శ్రీమతి ఝాన్సీ కె.వి.కుమారి

కొడుకు

అహోరాత్రులు కష్టపడి ఒక నాలుగు గదుల యిల్లు కట్టుకుని కొడుక్కు పెళ్ళి చేసి నిశ్చింత పడ్డారు రాఘవయ్య దంపతులు

ఆ రోజే ఒక్కగా నొక్క కొడుకు శోభనం

★ ★ ★ ★ ★ ★

ఉరక లెత్తిన ఆవేశం – రోజా రంగు అరిపాదాలను చుంబించి ఘల్లు ఘల్లు మనే చిరుమువ్వల శబ్దాలను దాటి పైపైకి ప్రాకి సుదూర లోయలలోనికి జారి, ఇసుక తిన్నెలు దాటి, పచ్చిక మైదానాలలో విహరించి, హిమోన్నత పర్వత శ్రేణిని సృజించి, శంఖంలాంటి కంఠిని చుంబించి, పైకి జరిగి నాలుగు పెదవులు కలిసిన వేళ, కరిగి లీనమై ప్రకృతి స్తంభించిన . కొంత సేపటి తర్వాత–

"కిషోర్, ఈ వాతావరణం, ఈ పరిసరాలు నాకు నచ్చులేదు" గారాబంగా అంది రమ్య ముత్యపు చుక్కల్లా ఉన్న స్వేదాన్ని అద్దుకుంటూ

"వాట్ హేపెండ్, డార్లింగ్, ఏమిటి యిబ్బంది"? స్వీట్‌గా అన్నాడు కిషోర్

"ఇబ్బందా? మెయిన్‌గా ఈ యిరుకు గదుల యిల్లు, ఏ సౌకర్యాలు లేని యింత చిన్న యింటిలో ఉండాలంటే, ఐ కాంట్' బేరిట్' అామె కిషోర్ ప్రేమించి పెళ్ళాడిన ఒక సంపన్నుడి పుత్రికారత్నం

"ఏం చేద్దాం, డియర్ మనం ఈ యిల్లు వదిలిపోవాలంటే ముసలి వాళ్ళు బాధ పడతారు ఎంతయినా తల్లిదండ్రులు కదా, పూర్ సెంటిమెంట్ పెలోస్" నిర్లక్ష్యంగా అన్నాడు కిషోర్; రాఘవ పుత్రరత్నం

సో, డార్లింగ్, ఏమైనా సరే ఈ నరకంలో నేనుండలేను ఉదయాన్నే నేను మా యింటికి వెళ్తున్నాను, నీవొస్తున్నావా? లేదా?" తరతరాల దనిక అహంభావం రమ్య కంఠంలో

ఈ విలువైన క్షణమే మగవారు శాశ్వతంగా భార్యకు బానిసయ్యే బలహీనక్షణం సోమరితనానికి, తేరగా వచ్చేడబ్బు– అది అందించే సుఖాలకు అలవాటు పడిన నేటి యువతరం ప్రతినిధి కిషోర్ తన తల్లి దండ్రులు ఎంత కష్టపడి, ఎన్ని సుఖాలు త్యాగం చేసి ఆ యిల్లు యిటుక యిటుక పేర్చి కట్టుకున్నారో గుర్తు లేక పోతే పోనీ, కొడుకుగా తన బాధ్యతలు కూడా మరచిన మనిషి–

"ఆల్‌రైట్ డార్లింగ్, మనం రేపే మీ యింటికి వెళ్దాం– అయితే ఉన్నఫళాన ఈ యింటి నుండి వెళ్ళి పోతే మా అమ్మా, నాన్న ఏమైనా అనుకుంటారు. సో, మనకు వ్యాపారానికి డబ్బు కావాలని చెప్పి యిల్లు అమ్మిద్దాం ." చెప్పుకు పోతున్నాడు కిషోర్, అత్తగారింట్లో ఏ సి. గదుల్ని తల్చుకుంటూ

"వెరీ నైస్, మరి ముసలి వాళ్ళు ఎక్కడ ఉంటారు? "

"ఆ వాళ్ళదేముంది, ఒక చిన్న గది ఉన్న అద్దెయిల్లైనా సరిపెట్టు కుంటారు"– తేలిగ్గా చెప్పాడు కిషోర్

మసక బారిన చందమామ యిప్పటి దాకా గమనించిన అన్ని విషయాలకు సిగ్గుపడి నట్లుగా రాఘవయ్య, లక్ష్మిల ముఖాలు చూడలేక తన ముఖం చాటేసాడు

ప్రశాంతంగా పెరటిలో నిద్రిస్తున్న రాఘవయ్య దంపతులకేం తెలుసు, తమకు జరగబోయే ద్రోహం తమ కొడుకు ఉజ్వల భవిష్యత్తును గురించి కలలు కంటున్నారు అమాయకంగా ●

గుర్తుంచుకోండి, పోషణనిచ్చే సమపాళ్ళలోని ఆహారాన్నివ్వకపోతే జరిగేదిదే-మీ పాప విటమిన్, మినరల్ వీటి లోపానికి గురికావచ్చు.

"అందుకే నేను మా పాపకు సెరిలాక్ యిస్తాను."

విటమిన్‌లు మినరల్స్ సమపాళ్ళలో ఉన్నట్లయితే పోషక పదార్థాలను హరించుకోనడంలో తోడ్పడతాయని మీకు తెలుసా ఇది మీ పాపాయి కొరతకు గురి కాకుండా చూస్తుంది

మీ డాక్టర్‌ని అడగండి ఈ విటమిన్‌లనూ మినరల్స్‌నూ పొందేందుకు పోషణ రూపేణా సమతూకంలోని ఆహారమే ఉత్తమ మార్గమని మీ డాక్టర్ చెబుతారు అటువంటి సమతూకమైన పోషకాహారంలో ప్రొటీన్లూ కార్బొహైడ్రేట్లూ కొవ్వుపదార్థాలు ఇనుము కాల్షియం కూడ సరైన పాళ్ళల్లోఉంటాయి ప్రతిసారి ఆహారం యిచ్చినప్పుడు ప్రతి రోజూ క్రమం తప్పకుండా రోజు రోజూ లభించాలి

చాలా మంది తల్లులకు మామూలుగా పారంపర్యంగా యిచ్చే ఆహారంతో యిలా సమతూక ఆహారం యివ్వడం సాధ్యం కాని పని

దీనికి పరిష్కారం ?

సెరిలాక్ ఇది పాపాయిలకు యిచ్చేందుకు పోషణ రూపేణా సమతూకమైన ఘన ఆహారం వారికి నాలుగు నెలల నుంచి యిచ్చేందుకు ఎందుకంటే పిల్లలకు ఆ వయసు నుంచి పాలు ఒక్కటే చాలవు

సెరిలాక్ ఎ డి ఎ బి కాంప్లెక్స్ మరియు ఇ విటమిన్లతో బలవర్ధకం చేయబడింది దీనిలో ప్రొటీన్లూ కొవ్వు పదార్థలూ కార్బొహైడ్రేట్లూ ఇనుము కాల్షియం కూడా ఉన్నాయి-అన్నీ మంచి సమపాళ్ళలో దాని రుచి పిల్లలకు చాలా యిష్టం కాబట్టి పోషణ నిచ్చే సమతూకంలోని సెరిలాక్ సమకూర్చే లాభాలన్నింటిని మీ పాపాయికి అందించండి పాపాయికి 6 నెలలు రాగానే వీట్-ఆపిల్ వీట్-ఆరెంజ్ వీట్ వెజిటబుల్ యొక్క అదనపు ప్రయోజనాన్ని పాపాయికి సమకూర్చండి

ప్యాక్ మీద యివ్వబడిన సూచనలను దయచేసి పాటించండి

ఉచితం సెరిలాక్ బేబీ కేర్ బుక్

వ్రాయండి సెరిలాక్ పోస్టుబాక్స్ నం 21 న్యూ ఢిల్లీ-110 029

నెస్లే వారి నాణ్యమైన ఉత్పాదన





మీ పాపాయికి అందించండి సెరిలాక్ లాభం.

జలుబు, దగ్గు, తుమ్ములు ఎందుకొస్తాయి?



డా. టి. వి. కృష్ణమాచారి.

శిశువు తల్లిగర్భంలో రూపుదిద్దుకుంటున్నప్పుడు ముందు ముక్కు, నోరు కలిసే ఉంటాయి. క్రమంగా ఇవి రెండూ వేరౌతాయి. గర్భధారణ జరిగిన ఎనిమిది వారాల తర్వాత ఇలా రెండూ విడిపోవడం ప్రారంభిస్తాయి.

ముందు ముక్కుకి, నోటికి మధ్య కవాటంలా అంగిలి ఏర్పడుతుంది తర్వాత ముక్కు పుటాలు లోతును సంతరించుకుంటాయి నోటి ద్వారము ఈ సోఫాగస్ ద్వారా కడుపులోకి వెళ్తుంది

మనం తీసుకునె ఆహారపదార్థాలు ఈ మార్గం ద్వారా లోపలికివెళ్లి ఆహారనాళంలో జీర్ణమవుతాయి జీర్ణమైన ఆహారపదార్థాల్ని రక్తం గ్రహిస్తె, జీర్ణం కాని వ్యర్థాలు ఆహారనాళ చివరి భాగమైన గుదము ద్వారా బయటకు విసర్జించబడతాయి

ముక్కు రంధ్రాలు గొంతు దగ్గర శ్వాస నాళాలలోకి (ట్రేకే) తెరువబడి వుంటాయి శ్వాసనాళాలు ఊపిరితిత్తుల లోకి కలుస్తాయి కాబట్టి మనం ముక్కు ద్వారా పీల్చిన గాలి శ్వాసనాళాల ద్వారా ఊపిరి తిత్తులలోకి వెళ్తుంది అక్కడ రక్తం ఆక్సిజన్‌ని తీసుకుని కార్బన్‌డయాక్సైడ్‌ని విడిచి పెడుతుంది ఆ కార్బన్‌డయాక్సైడ్ నిశ్వాస రూపంలో బయటికొచ్చేస్తుంటుంది గొంతులో ఈసోఫాగస్, ట్రేకియా ప్రక్క ప్రక్కనే వుంటాయి ఇలా చెవి, గొంతు, ముక్కు మూడింటి మధ్యా సంబంధముంది

ఏ ఒక్క దానికి ఇన్‌ఫెక్షన్ వచ్చినా అది మిగతా వాటికి వ్యాపించే అపాయముంది అంటారు చెవి, గొంతు, ముక్కు స్పెషలిస్టు డాక్టర్ టి వి కృష్ణారావుగారు

ముక్కు గురించి ముచ్చటిస్తూ "ముక్కు లోపల సన్నని వెంట్రుకలు ఉంటాయి ఇవి లోపలికి వెళ్లె గాలిలోని దుమ్ము, ధూళికణాల్ని అడ్డుకుంటాయి తర్వాత ముక్కు లోపల సన్నని రక్తనాళాలు అధికం ఇవి ముక్కులోంచి ఊపిరితిత్తులకు చేరే గాలిని సందర్భాన్ని బట్టి తడిగాను, వెచ్చగాను వుండెలా చేస్తాయి నోటిలో నవలడానికి, రుచిని తెలుసుకోవడానికి అవసరమైన నిర్మాణమే వుంది కాబట్టి నోటి ద్వారా గాలి పీలిస్తే దుమ్ము, ధూళిలోపలికి వెళ్లిపోయి అనారోగ్యాలు కలుగడానికి అవకాశం ఎక్కువ" అంటారు డా కృష్ణారావుగారు

ఆఛ్ఛీ!

"సూక్ష్మజీవులు, వైరస్‌లో ముక్కు ద్వారా లోపలికివెళ్లెప్పుడు- వాటిని బయటకు వెళ్లగొట్టడానికి శరీరంలో జరిగే సేఫ్టీ మెకానిజమే తుమ్ము ఈ తుమ్ము ద్వారా శరీరం వాటిని బయటకు వెళ్లగొడుతుందన్నమాట అందుకే వైరల్ ఇన్‌ఫెక్షన్ ద్వారా జలుబు చేసినా, దుమ్ము, ధూళి కణాల్ని ఎక్కువగా పీల్చినా, వెంటనే తుమ్ములు వస్తుంటాయి గాలి పీల్చి అలసిపోయిన ముక్కు అప్పుడప్పుడు తుమ్ముతుంటుంది తుమ్ములు రావడం వలనె శరీరం రోగాల పాలవకుండా కాపాడబడుతుంది"


మరి, దగ్గు

"ఈ సోఫాగస్‌లోకి ఇన్‌ఫెక్షన్ వచ్చే కారణమయిన సూక్ష్మక్రిముల్ని బయటకి నెట్టే క్రియ దగ్గు అంటె నోరు, గొంతు ద్వారా లోపలకు ప్రవేశించాలనుకున్న వాటిని బయటికి నెట్టివేసే పద్ధతన్నమాట"

పొలమారడం

"నోటిలోంచి ఆహారపదార్థాల ఈ సోఫాగస్‌లోకి వెళ్లకుండా ఒక్కోసారి మనం కూర్చున్న పద్ధతులవల్ల కాని, మరే కారణాలవల్ల కానీ శ్వాసనాళంలోకి వెళ్లవచ్చు శ్వాసనాళంలోకి గాలి తప్ప మరేది ప్రవేశించినా వెంటనే వెనక్కి నెట్టివేయబడుతుంది కాబట్టి ఆహారం శ్వాస నాళంలోకి ప్రవేశిస్తె వెంటనే వెనక్కి నెట్టివేయబడుతుంది అప్పుడు ఆ ఆహారం నోటి ద్వారా, ముక్కుద్వారా వెనక్కి వచ్చేస్తుంది ఇదే కొరపోవడం లేదా పొలకమారడం అందుకనె మనం ఏదైనా తీసుకునేప్పుడు పడుకొని, తలప్రక్కకు వుంచి, ఎలాపడితే అలా తీసుకోకూడదు శరీరాన్ని నిటారుగా వుంచి కూర్చుని భోంచెయ్యాలి అప్పుడు

సైనస్ పంక్చర్



తిన్న ఆహారం సరాసరి ఆహారనాళంలోకే వెళ్తుంది కారపోవడం జరుగదు ”

జలుబు సంగతి

“జలుబు చుట్టూ వున్న వాతావరణ స్థితిలో మార్పులు కలగడంవల్ల రావచ్చు జనసామర్థ్యం అధికంగా ఉండేచోట్ల తిరుగుతున్నప్పుడూ రావచ్చు గాలి, వెలుతురు, సరిగ్గాలేని ప్రాంతాల్లో వున్నా రావచ్చు వైరస్ కారణంగా ఈ వ్యాధి ప్రబలుతుంది సాధారణంగా వారం రోజుల్లో ఇది తగ్గిపోతుంది ఒకళ్లనుంచి మరొకళ్లకి సునాయాసంగా అంటుకుంటుంది జలుబు ప్రారంభంలో ముక్కు దురదగా వుండి, ముక్కులోంచి నీరు కారవచ్చు తెల్లటి చీమూ రావచ్చు జలుబు తగ్గడానికి యాంటీబయాటిక్స్ వాడకూడదు వీలైనంత ఎక్కువ విశ్రాంతి తీసుకోవాలి జలుబుతో తలనొప్పి, వొళ్లునొప్పులుంటే యాస్ప్రిన్ లాంటి మందులు వాడవచ్చు ముక్కు దిబ్బళ్లు తగ్గి, శ్వాస సక్రమంగా జరగడానికి ముక్కులో 1/2 శాతం ఎపిడ్రిన్ చుక్కలు వేసుకోవచ్చు బెంజాయిన్‌ను మరిగే నీళ్లలో వేసి ఆవిరి పట్టాలి వారం దాటినా తగ్గకపోతే అప్పుడు తప్పక వైద్యుడి దగ్గరకు వెళ్లాలి లేకపోతే క్రమంగా సైనస్ ఇన్ఫెక్షన్ రావచ్చు ”

సైనస్ ఇన్ఫెక్షన్ అంటే ఏమిటండీ?

“ముక్కుకి రెండువైపులా ‘సైనసిస్’ అనే ఖాళీ ప్రదేశాలు ఎముకల్లోపలుంటాయి వీటిలో కేవలం గాలి మాత్రమే వుంటుంది సైనసిస్ లోపల పొర వుంటుంది ఈ పొరకి ఇన్ఫెక్షన్ వస్తే సైనసిస్ వ్యాధి వస్తుంది నిర్లక్ష్యం చేస్తే చెవి, గొంతు, ఊపిరి తిత్తులకూ ఈ ఇన్ఫెక్షన్ వ్యాపించే ప్రమాదం వుంది ఎడినాయిడ్స్ వున్న పిల్లలకు జలుబు ఎక్కువగా వస్తుంటుంది నేసోఫేరింక్స్‌లో వుండే ఏడినాయిడ్స్ వచ్చి 3-7 సం పిల్లలు బాధపడుతుంటారు ”

ఎలర్జీవల్లా జలుబు రావచ్చంటారా?

“ఎలర్జీకి, జలుబుకి చాలా తేడా వుంది కొంతమందికి కొన్ని వాతావరణాలు, పదార్థాలు పడవు అప్పుడు తుమ్ములు అధికంగా వస్తాయి ముక్కు వెంట నీరు కారవచ్చు ఎలర్జీ అయితే ముక్కువెంట నిరు మాత్రమే కారుతుంది జలుబులో చీము కూడా కారుతుంది ఇదే ప్రధాన తేడా! ఎలర్జీ అయితే ఎంత అకస్మాత్తుగా వచ్చిందో అంత అకస్మాత్తుగాను తగ్గిపోతుంది ఆయా పరిస్థితులకు, పదార్థాలకు దూరంగా వుండడమే ఎలర్జీ నివారణోపాయం ఎలర్జీ వల్ల ముక్కులో మాంసం పెరిగే ప్రమాదం వుంది దీన్ని తీసివేయవచ్చు తరచుగా వచ్చే జలుబుని కూడా కొంత మంది సైనస్ ఇన్ఫెక్షన్ అని భ్రమపడుతుంటారు సైనస్ ఇన్ఫెక్షన్ అయితే 10-15 రోజుల దాకా ముక్కు నుంచి చీము కారుతూనే వుంటుంది ”



గొంతులోని ఎడినాయిడ్స్ పరీక్ష

చెవి అనారోగ్యాల గురించి

“ముక్కు, గొంతు అపరిశుభ్రంగా వున్నా సైనస్ ఇన్ఫెక్షన్, ఎడినాయిడ్స్, వ్యాధిగ్రస్తమయిన టాన్సిల్స్ వున్నా వెంటనే చికిత్స చేయించుకోవాలి లేకపోతే వాటివల్ల మధ్య చెవిలో చీము పట్టవచ్చు ముఖ్యంగా చెవి వ్యాధి గ్రస్తమైతే లోపలికి నీళ్లు, నూనె పోకుండా జాగ్రత్త పడాలి మధ్య చెవి వ్యాధిగ్రస్తమయితే చీము పరిసరావయవాలకి ప్రాకి, బయట చెవి వెనక వున్న మాస్టాయిడ్ ఎముకకు ఆ చీము చేరుకుంటుంది ఈ జబ్బు ఎల్ల కసురెప్పలు కూడా వాలిపోవచ్చు తొలి దశల్లోనే ఏ వ్యాధికయినా చికిత్స చేయించాలి వినికిడి జ్ఞానం తగ్గుతున్నట్లనిపిస్తే వెంటనే డాక్టర్‌కి చూపించాలి 90 డిసిబుల్స్ దాటిన శబ్దాల్ని వినడం మంచిది కాదు అలాగే తరచు గొంతు బొంగురుపోతున్నా వెంటనే డాక్టర్‌కి చూపించాలి ఇన్ఫెక్షన్ వల్ల బొంగురుపోయిన గొంతయితే త్వరలోనే తగ్గిపోతుంది అలాగే టాన్సిల్స్ మామూలుగా అందరికీ గొంతులో కుడివైపున ఒకటి, ఎడమ వైపున ఒకటి బాదంకాయ ఆకారంలో వుంటాయి చిన్నపిల్లల్లో ముఖ్యంగా రెండేళ్ల వయస్సులో ఇవి పెస్తుంటాయి అప్పుడే ఇబ్బంది వచ్చేవి మామూలుగా ఇవి రోగనిరోధానికి తోడ్పడుతుంటాయి అట్లాంటిది ఇవే రోగగ్రస్తమయితే? వీటికి చీము పడితే? అవి రక్తనాళాల ద్వారా ఇతర అవయవాలకి సోకే ప్రమాదం వుంది టాన్సిల్స్ వస్తే ఆహారం మింగాలంటే బాధగా వుంటుంది జ్వరం రావచ్చు విశ్రాంతి తీసుకోవాలి ఉప్పు నీళ్లతో పుక్కిలిస్తుండాలి శస్త్ర చికిత్స ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు కొంతమందికి కొండనాలుక బాగా పెరగడం వల్ల గొంతులో అడ్డుపడ్డట్లుంటుంది దీన్ని శస్త్ర చికిత్సతో నయం చేయవచ్చు నోటిలో పళ్లు పదునుగా వున్నా ఇబ్బందే నాలుకను కోస్తుంటాయి అప్పుడు పళ్లు పదునుని తగ్గించుకోవాలి ” అంటారు గొంతు, ముక్కు, చెవిలకు వచ్చే వ్యాధుల్ని, వాటి నివారణల్ని వివరించారు డాక్టర్ టి వి కృష్ణారావు

-వేదగిరి రాంబాబు

-ఫొటోలు భీమారావు

ఎంతో అన్యోన్యంగా ఉండే సుబ్బారావు, సుందరి ఉండే వాటాలోంచి కేకలు చప్పుళ్ళు వినిపించే సరికి పాపారావుకు మతి పోయింది.

కలగాని కనడం లేదు కదా అని గిల్లి చూసుకున్నా డతను. ఊహూఁ!! కలకాదు నిజమే.

"ఏమిటండీ.... ఏమిటి మీరనేది? మా పుట్టింటి వాళ్ళు ఎన్ని ఇచ్చినా తృప్తి లేదు. పైగా అది ... ఇది కావాలి అని అడుగుతారు. మనిషికి సిగ్గుండాలి" అంది సుందరి.

"నోర్ముయ్... పెద్ద పుట్టింటి వాళ్ళను వెనకేసు కొస్తున్నావు. పూచిక పుల్ల లిచ్చి ప్లేను కొనిచ్చినట్టు చెప్పుకుంటారు" కస్సుమన్నాడు సుబ్బారావు.

"మీ వాళ్ళకంటే నయమే కదా. ఆ పుల్లలకి కూడా గతిలేదు."

"ఏమన్నావు!!..." చెంప ఛెళ్ళుమన్న శబ్దం.

పాపారావు ఒకసారి చెంప తడిమి చూసుకున్నాడు. అతనికి చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే సుందరి, సుబ్బారావు చిలకా, గోరింకల్లా ఉంటే చూసి సహించలేని ఆ వీధి వాళ్ళలో అతనూ ఒకడు. పాపారావుకి పెళ్ళి అయింది. అందమైన పెళ్ళాం ఉంది. అతని పరిస్థితి అన్ని విధాలా బాగుంది. అయినా ఎంత సేపూ ఒకళ్ళని చూసి ఈర్ష్యపడే రకం. అతనికి ఆ విషయంలో అతని భార్య నిజంగా సహ ధర్మచారిణి!!

పాపారావు భార్య క్వొశ్చన్ మార్క్‌లా మొహం పెట్టి "ఏమిటీ?" అన్నట్టు చూసింది.

"ఏమో" అన్నట్టు భుజా లెగరేసాడు పాపారావు.


పక్క వాటాలో రాను రాను గొడవ పెరిగి పోతోంది. సుందరి ఏడుపు తారాస్థాయిని చేరుకుంది. ఆ ఇంట్లో ఉండే మిగతా ఏడు వాటాల వాళ్ళకు ఖర్చులేని వినోదంలా ఉంది ఆ గొడవ. ఆ భార్యా భర్తల కీచులాట చిలికి చిలికి గాలి వాన అయింది. కొంత సేపటికి సుందరి పెట్టెతో బయటకు వచ్చి "నేను మా పుట్టింటికి పోతాను. నేను అక్కర్లే దన్నారుగా... ఎవరిని కావాలను కుంటున్నారో వాళ్ళనే కట్టుకు ఊరేగండి" అంటూ ముక్కు గట్టిగా చీదేసరికి ఆఖరి వాటాలో అవతారం గారి చంటి పిల్లాడు ఉలిక్కిపడి ఏడుపు లంకించు కున్నాడు.

"అయ్యో! పాపం ఆ పిల్లని అలా బాధ పెట్టడం అన్యాయం" ఒక ముసలావిడ జాలి.

"అయినా మగాడికి బుద్ధి లేదనుకుందాం. ఆడది సర్దుకు పోనక్కర్లా" ఒక నడి వయస్కుని మందలింపు.


"ఏమోనమ్మా ఏదో సరదాగా ఉన్నారనుకున్నాం గానీ ఇలా వీధిన పడతారనుకో లేదు" ఒక అమ్మలక్క రాగం తీసింది.


"ఇప్పుడు బుద్ధొచ్చింది. లేకపోతే పెళ్ళాం తన కొక్కడికే ఉందను కున్నాడు" ఒక బ్రహ్మచారి అక్కసు. ఇలా రకరకాల వ్యాఖ్యానాలు సాగాయి.





ఇంటాయన పరంధామయ్య, ఆయన భార్య పరుగున వచ్చి ఏదో నచ్చ జెప్పబోయారు. సుందరి, సుబ్బారావులు ససేమిరా వినలేదు. పైపెచ్చు ఇద్దరికీ పట్టుదలలు పెరిగి పోయాయి. సుందరి విసురుగా బయటికి నడిచింది.





రెండు రోజులు గడిచాయి. ఆ ఇంటిలోని ఏడు వాటాల వాళ్ళేకాక, ఆ వీధి వాళ్ళంతా జరిగిన విషయం గూర్చి తర్జన భర్జన జరిపారు. సుందరిని కొందరు సపోర్టు చేస్తే సుబ్బారావు రైటని కొందరన్నారు. జరిగిన దానికి బాధపడే వాళ్ళు కొందరైతే, సంతోషించే వాళ్ళు కొందరయ్యారు.

మూడవ రోజున సాయంకాలానికి సుందరి, ఆమె తండ్రి రామారావు వచ్చారు.

"ఏమిటయ్యా సుబ్బారావు నువ్వూ అమ్మాయి ఏదో గొడవ పడ్డారుట. కబురు కాకరకాయ లేకుండా ఇది ఊడిపడేసరికి హడలి చచ్చామనుకో. ఇంతకీ ఏమయ్యింది!?" అని ఆదుర్దాగా అడిగాడు రామారావు.

"ఏం! మీ అమ్మాయి చెప్పలేదా!? లేదా నా నోటి నుంచే చెప్పించాలనా!?" అన్నాడు సుబ్బారావు తీవ్రంగా.

"అదేం చెప్పలేదు బాబు. తప్పంతా మా అమ్మాయిదే అని తెలుసు. అందుకే పరిగెత్తు కొచ్చాను."

"ఏం మీ అమ్మాయిని కనుక్కునే ధైర్యం లేదేమిటి?"

"అదికాదు...."

"ఇంటిలో ఈ విషయాలన్నీ ఎందుకుగానీ రండి అలా ఏదైనా హోటల్‌కి వెళ్ళి మాట్లాడు కుందాము."

"అలాగే, రామ్మా" అంటూ అమ్మాయి చెయ్యి పుచ్చుకుని బయటికి నడిచారు. ముగ్గురూ హోటల్ కెళ్ళి భోజనం చేసారు.

"సుబ్బారావు....." అంటూ ఆగి పోయాడు రామారావు.

అంతవరకూ సీరియస్‌గా ఉన్న సుబ్బారావు ఒక్కసారిగా నవ్వుతూ "చెప్పేయనా సుందరి?" అని అడిగాడు.

"ఊఁ" అంది సుందరి తాను కూడా నవ్వుతూ. రామారావుకు మతి పోయింది.

"ఏమీలేదు మామగారూ. మా ఇద్దరి మధ్య ఎటువంటి గొడవలు లేవు. మేము హాయిగా ఉన్నాం.... ఈ మధ్య మమ్మల్ని చూసి ఏడిచేవాళ్ళు ఎక్కువయి పోయారు. మేము గొడవలు పడుతూంటే వాళ్ళ కడుపు మంట కాస్త తగ్గుతుంది కదా, మా మీద దృష్టి కేంద్రీకరించడం మానేస్తారు అని ఈఅయిడియా వేసాం. ఇద్దరం గొడవ పడినట్టు నటించాం. ఈసారి నెల రోజుల్లో గొడవ పడతాం. అప్పుడు అత్తగారిని పంపండి. ప్రతీసారి మీరు రావాలంటే కష్టం కదా" అన్నాడు సుబ్బారావు నవ్వుతూ.

"అబ్బ! మీ గొడవల్లోని అంతర్యం ఇదన్న మాట. భలే కంగారు పెట్టేసారు" అన్నాడు రామారావు గుండెల మీద చెయ్యి వేసుకుంటూ.

"ఈ రహస్యం మా ఇతర వాటాల వాళ్ళకి తెలియ కూడదు. ఇప్పుడే కాదు ఎప్పటికీ" అంటూ బిల్లు అందుకున్నాడు సుబ్బారావు.

సీరియల్

మోహినీ తాండవం

డా. కొత్త రవీంద్రబాబు

తారానాథ్ మాతా మోటార్స్ ఆఫీస్‌కు వెళ్లే సరికి ఎవరూ లేరక్కడ. పని వాళ్లు ఎనిమిది తర్వాతగాని రారు. చేతులకు రేసింగ్ గ్లౌవ్స్ తొడుక్కుని గ్యారేజి వైపు బయలుదేరాడు.

గ్యారేజీ మధ్యలో కొత్త మొబైక్ సవారీకి సిద్ధమై మెరుస్తున్నది! గ్యారేజీలో అడుగెట్టగానే పెట్రోల్ ఆల్కహాల్ యింజన్ ఆయిల్‌ల వాసన తారానాథ్ నాసికను తాకింది.

చంద్రిక శరీరం నుండి వెలువడే రోజ్ లావెండర్ పరిమళం ఎలా అతన్ని కవ్విస్తుందో అలాగే గ్యారేజీలో వచ్చే వాసనా కవ్విస్తుంది.

"ఇంటి దగ్గర చంద్రికను వదలి వచ్చానని బాధపడకుండా ఎదురయ్యావు!" అనుకుంటూ మిలమిల మెరుస్తున్న మొబైక్ సీటు మీద చేయివేసి బహు సున్నితంగా నిమురసాగాడు తారానాథ్.

అడుగుల చప్పుడు విని వెనుదిరిగాడు తారానాథ్. రుస్తుంజీ కనపడ్డాడు.

అభినందన సూచకంగా చిన్నగా నవ్వాడు తారానాథ్. రుస్తుంజీకి ఫార్మల్‌గా విష్ చేయడం ఎప్పుడో మానివేసాడతను.

"అరేయ్ అందరు వర్కర్స్‌లా నువ్వూ విష్ చెయ్యకు రా" అని రుస్తుంజీ

[గత సంచిక తరువాయి]

చెప్పిన దగ్గర్నుంచీ ఆయనను చూడగానే సెల్యూట్ చేయడం మానేసాడు.

కొత్త మొబైక్ ట్రయల్ రన్ చూద్దామని- వచ్చాడాయన. రుస్తుంజీకి అరవై అయిదేళ్ల వయసుందని, ఎడమ చేయిలేదని చెబితే ఎవరూ నమ్మరు.

నూతనోత్సాహంతో చక చక నడుస్తూ ఫ్యాక్టరీలన్నిటినీ సందర్శిస్తూ డిజైనర్లకు, మెకానిక్‌లకు, మేనేజర్లకు కొత్త కొత్త సూచనలిస్తూ అన్నింటా తానే అయి సంచరిస్తుంటాడు రుస్తుంజీ.

బహు చిన్నతనంలోనే గుర్రపు స్వారీ మీద మోజుతో ఎక్కడెక్కడ మకురు గుర్రాల్ని మచ్చికచేసుకుంటూ స్వారీ చేస్తుండేవాడు రుస్తుంజీ.

"గుర్రపు స్వారీ వుంటే చాలు తిండి నిద్ర అక్కర్లా రుస్తుంకు" అనుకునేవాడు రుస్తుంజీ తండ్రి.

రుస్తుంజీ పదిహేనో ఏట సిమ్లాలో ఆర్మీ ఆఫీసర్లతో పోలో ఆట ఆడుతూ పరమ పొగరుబోతు గుర్రం బిజిలీ మీద స్వారీ చేస్తున్నప్పుడు జరిగిన ఏక్సిడెంట్ అతని జీవిత గమనాన్ని మార్చివేసింది.

ఎవరికీ లొంగని బిజిలీని మచ్చిక చేసుకుని జీనువేసి స్వారీ చేస్తూ పోలో గ్రౌండ్‌కు వచ్చాడు.

పిస్టల్ గుండులా దూసుకువస్తున్న బిజిలీని చూచి నివ్వెరపోయారు బ్రిటీష్ ఆఫీసర్లు.

"గుర్రం అంటే అదీ గుర్రం. మనం స్వారీ చేస్తున్నవి గాడిదలతోబుట్టువులు" అని అనుకున్నారు.

బిజిలీ మీద స్వారీ చేస్తున్న రుస్తుంజీ మనసు మహోత్సాహంగా వుండి విజృంభించి పోలో ఆడసాగాడు.

పోలో గ్రౌండ్స్ పక్కనే ఆయుధ గిడ్డంగి వుంది. ఫిరంగి గుండు సామాను పొరపాటున పేలి గిడ్డంగి మొత్తం పెద్ద శబ్దంతో మండిపోసాగింది.

పోలో గ్రౌండ్‌లోని గుర్రాలు చెల్లాచెదరుగా పరుగెత్తిపోసాగాయి.

బిజిలీ సంగతి చెప్పనవసరం లేకుండా పోయింది. అడ్డదిడ్డంగా చెట్లలో గుట్టల్లో పడి పరుగెడుతున్న బిజిలీ మీద నుండి కింద పడిపోకుండా వుండాలని ఎంత ప్రయత్నం చేసినా వీలుగాక పక్కనున్న చెట్టు కొమ్మను పట్టుకో బోయాడు రుస్తుంజీ.

రాక్షస బలంతో పరుగెడుతున్న బిజిలీ జీను స్టిరప్స్‌లో యిరుక్కుపోయి వున్నాయి అతని కాళ్లు! ఫెళక్కున చెట్టు కొమ్మ కొమ్మతో పాటు చెయ్యి విరిగిపోయింది. నుజ్జునుజ్జయిన అతని ఎడమ చేతిని మోచేయి పైవరకు తీసేశారు డాక్టర్లు.

అప్పట్నించీ గుర్రపు సవారీ మానివేసినా వేగంగా పరుగెత్తే మోటార్ బైక్స్‌ను తయారు చేయిస్తూ ఆ విధంగా తన మనసులోని గుర్రపు స్వారీ కాంక్షను తీర్చుకోసాగాడు రుస్తుంజీ.

కొత్త మొబైక్ చంద్రిక తయారీలో అన్ని దశలలోనూ తారానాథ్‌కు సలహాలిస్తూ వచ్చాడు రుస్తుంజీ.

<u>ఇంతవరకూసాగిన కథ-2 :</u> ఆమె పేరు మోహిని. సినిమా థియేటర్‌లో తనను కలుసుకున్న అతన్ని తన అపార్టుమెంటుకు తీసుకువెళ్తుంది. ప్రణవనాథ్‌గా గుర్తించిన ఆమె అతన్ని తన పిస్తోలుకు బలి చేస్తుంది. మాతా మోటారు కంపెనీలో పని చేసే తారానాథ్‌ను ప్లాస్టిక్ బాంబుతో కాల్చి చంపేందుకు ద్రాక్షారామం తంగమణి యింట్లో తిష్ట వేస్తాడు.

పిల్లలు లేని రుస్తుంజీ తారానాధ్‌ను కన్నకొడుకు కన్న మిన్నగా భావించేవాడు!

ముగ్గుబుట్టలా నెరసిపోయిన జుట్టు, నీట్‌గా ట్రిం చేసిన గడ్డం మీసం సిల్కు లాల్చీ పైజమా, ఎడమ చేతి మొండేనికి తగిలించిన ప్రొస్తెసిస్ చివర భాగం అంటే ప్లాస్టిక్ వేళ్ళు లాల్చీ ఎడమ జేబులో తగిలించుకుని నడుస్తుంటే రుస్తుంజీకి ఎడమ చేయిలేదని అనుకోలేరెవరూ!

రుస్తుంజీ తన ఎడమ చేయి పోయిందని ఎప్పుడూ దిగులుపడలేదు కూడాను.

చంద్రిక పేరుతో మార్కెట్‌లోకి వదలబోయే మొబైక్‌ను ఒక అసాధారణ ద్విచక్ర వాహనంగా వూహించి రూపు దిద్ది తయారు చేయించడంలో తారానాధ్‌కు అనేక సలహాలిచ్చి వున్నాడు రుస్తుంజీ.

"అరేయ్- కొత్త మొబైక్ మీద ప్రయాణం చేస్తుంటే పంచ కళ్యాణి మీద సవారీ చేస్తున్నట్లుండాలిరా! అశ్వ హృదయం తెలిసిన రౌతు చేతిలో పంచ కళ్యాణి ఎలా ఏ మాత్రం అదలింపు బెదలింపు లేకుండా దౌడు తీస్తుందో అలాగే హుషారైన యువకుడు నడుపుతున్నప్పుడు మొబైక్ ఏ మాత్రం ఔడుదుడుకులు లేకుండా సాఫీగా సజావుగా పరుగెత్తుకుపోవాలి. మొబైక్ మీద ప్రయాణం అంటే ఇష్ట సఖితో ముచ్చటలాడినట్లుండాలిరా" రుస్తుంజీ చెప్పిన మాటలు మరీ మరీ గుర్తుకు రాసాగాయి తారానాధ్‌కు.

"బాబూజీ ట్రయల్ రన్‌కు వస్తారా?" రుస్తుంజీ నడిగాడు తారానాధ్.


"ఏమిత్రా అలా అడుగుతావు - నేను లేకుండా ఎప్పుడైనా కొత్త బండి ట్రయల్ రన్ వేసావా?"

"అది కాదు బాబూజీ - యిది సూపర్ ఫాస్ట్ బండిగదా - మీరు వెనక సీట్లో కూర్చోలేరేమోనని!"

"ఓరి ఓరి నేనేం ముసలాడిని కాలేదురా! లెట్ మీ షేర్ యువర్ ప్లెజర్"

"సరే బాబూజీ రండి" చంద్రికను స్టార్టు చేస్తూ అన్నాడు తారానాధ్. రుస్తుంజీ మొబైక్ వెనుక సీట్‌లో కూర్చుని కుడి చేత్తో సీటు పట్టీని పట్టుకున్నాడు.

తారానాధ్ క్లచ్ వదలి బండిని ముందుకుపోనిచ్చాడు. తారు రోడ్డు మీద సంధించి వదలిన బాణంలా దూసుకుపో



యింది చంద్రిక.

*** *** *** ***

మూడో అంతస్తు గది కిటికీలోంచి తారానాధ్ రుస్తుంజీ ట్రయల్ రన్‌పై బయల్దేరడం గమనించాడు ద్రాక్షారామం. ఎలక్ట్రానిక్ ఎక్స్‌పర్ట్ అయినందు వలన కలిగే ప్రయోగాలు అనుభవంలోకి రాసా గాయతనికి.

చంద్రిక ట్రయల్ రన్‌లో ఎంతవే గంతో ప్రయాణిస్తున్నదీ మినీ స్క్రీన్ మీద గమనించసాగాడు.

"ట్రయల్ రన్‌లో గంటకు వంద కిలో మీటర్ల వేగంతో ప్రయాణిస్తాడా?" అన్న ప్రశ్న మెదిలిందతని మనసులో.

"అరే ద్రాక్షారామం - నువ్వెంత వెర్రి వాడివిరా! తారానాధ్ తాను డిజైన్ చేసిన మొబైక్ ట్రయల్ రన్‌లో అందు లోనూ వెనక రుస్తుంజీ కూర్చుని వున్న ప్పుడు మేక్సిమం స్పీడు పోక లంకణాల బోటులా బండిని నడుపుతాడంటారా?!"

"ఏమో? బండిలో ఏదైనా లోపాలు గమనించి స్పీడు తక్కువలో నడుపవచ్చు గదా?"

మోహినీ తాండవం

"అలా అయితే రైఫిల్ షెల్‌తో బ్లాస్ట్ చేసేస్తాను"

"నీ అభిమాన హీరో తారానాధ్‌ను నీ చేతుల్తో బ్లాస్ట్ చేస్తావా?"

"తారానాధ్‌కు రుస్తుంజీకి యీ లోకంలో నూకలు చెల్లాయి. నా చేతుల్తో కాల్చకపోతే మరే విధంగానైనా యిద్దరూ పరలోక యాత్ర చేయడం ఖాయం."

"బాంబు ప్రేలి వాళ్ళిద్దరూ చస్తే బాగుండును" ద్రాక్షారామం మనసులో తర్జన భర్జన పడుతున్న సమయంలో తంగ మణి వచ్చి తలుపుతడుతూ

"సామీ అయ్యప్ప సామీ" అని పిలి చింది.

"పానకంలో పుడకలా యీ ముసల్ది ఎక్కడదాపురించింది" అని మనసులో తిట్టుకుంటూ

"అమా - పూజలో వుంటి నాను కదల రాదు. గంట ఆగి రామా"

"ఆమ-అలాగే-శివుని ప్రసాదం యిస్తా మని వచ్చి పూడిస్తి"

తంగమణి కిందకు దిగివెళ్తున్నట్లు అడుగుల శబ్దం విని వూపిరి పీల్చుకు న్నాడు ద్రాక్షారామం.

*** *** *** ***

"స్పీడెంతరా?"

"ముప్పై కిలో మీటర్లుంది బాబూజీ"

"వెనక చక్రంలో ఏదో చిన్న శబ్దం మొదలైందిరా"

"ట్రయల్ రన్ అయ్యాక చూద్దాంలే బాబూజీ-ఏదైనా నట్టు లూజయిందేమో"

స్పీడు యాభై కిలో మీటర్లు దాటిన ప్పుడు ముందు చక్రంలో ఏదో గరగరమని శబ్దం రావటం రుస్తుంజీ తోపాటు తారా నాధ్ విన్నాడు.

"అరే బండి అపుతావా? ముందు చక్రంలోనూ శబ్దం వస్తుంది."

"అక్కర్లేదు బాబూజీ-అవన్నీ మైనర్ డిఫెక్ట్స్" బండి ముందుకు దూకించాడు తారానాధ్.

*** *** *** ***

కంప్యూటర్ స్క్రీన్ మీద చంద్రిక వేగం **60** కిలో మీటర్లందుకుంది.

'గుడ్' అనుకున్నాడు ద్రాక్షారామం మనసులో.

65, 69, 73, 78, 81, 90, 94, 95

"దగ్గరకొస్తుంది"

సడెన్‌గా స్పీడ్ 89కి పడిపోయింది.

"అరెరె - ఏదో అడ్డం వచ్చి వుంటుంది"

91, 94, 96, 99

"వండర్‌ఫుల్" ద్రాక్షారామం మనసు సంతృప్తితో నిండుతున్న సమయంలో

"బాబూజీ స్పీడ్ గంటకు వంద కిలో మీటర్లు దాటుతున్నది" అన్నాడు తారానాధ్.

రుస్తుంజీ సమాధానం చెప్పే లోపల ముందు చక్రం ఏక్సిల్ విస్ఫోటనకు గురి అయి స్టీరింగు తారానాధ్ కంట్రోల్ తప్పింది.

"అరె-ఏమిటిది" అరిచాడు తారానాధ్.

అ క్షణాన మొబైక్ పెట్రోల్ టాంక్ విస్ఫోటనకు గురి అయి పెద్ద ఎత్తున మంటలు లేచాయి.

చూస్తుండగానే తారానాధ్, రుస్తుంజీ నిలువెత్తు మంటలలో మాడిపోసాగారు.

చంద్రిక ముందు వెనుక చక్రాలు స్టీరింగ్ వివిధ భాగాలు అగ్నిగోళాల్లా రోడ్డు నలువైపులా చెల్లా చెదురుగా పడిపోయాయి.

ఇక చూడలేక కళ్లు మూసుకున్నాడు ద్రాక్షారామం. అతని చేతులు సన్నగా కంపించసాగాయి.

ద్రాక్షారామం ఆటోలో సరాసరి సెంట్రల్ స్టేషన్‌కు బయల్దేరి వెళ్లాడు. దారిపొడుగూతా జనం గుంపులు గుంపులుగా జేరి మాట్లాడుకోవటం గమనించాడతను.

"యావిటి? యామైంది?" తనలో తను గొణుక్కున్నట్లున్నాడు ద్రాక్షారామం.

"ఆంధ్రానా?!" అని అడిగాడు ఆటో డ్రైవర్.

"అవు"

"నిండా ఘోరం జరిగి వూడ్చింది"

"ఆ!"

"తారానాధ్ చచ్చివూడ్చిండు!"


"అడడా-యామి జబ్బు?"

"జబ్బు యావీలా"

"మరెందుకు చచ్చె?"

"మోటారు సైకిల్ హీరో మోటార్ సైకిల్ నడుపుతా చచ్చివూడిచె. కొత్త మోడల్ బండి ట్రయల్ రన్ వెళ్తూ

"యస్"



కళాతపస్వి కె. విశ్వనాధ్ దర్శకత్వం వహించే ప్రతి చిత్రానికి టైటిల్‌లో "యస్" అక్షరం ముందుగా వచ్చేట్టు మకుటం నిర్ణయించటం- ఆయనకో సెంటిమెంటు. "సిరిసిరి మువ్వ"- "శంకరా భరణం", "సాగర సంగమం"- "స్వాతి ముత్యం"-"స్వయం కృషి" త్వరలో విడుదలయ్యే "సిరిమువ్వల సింహానాదం".

వుండె, టెక్నికల్ ఫాల్టోయామో పెట్రోల్ టాంక్ బద్దలయి తారానాధ్, మాతా మోటార్స్ ప్రొప్రయిటర్ రుస్తుంజీ అక్కడికక్కడే తగలబడి వూడ్చిరి!"

"స్వామియే శరణం అయ్యప్పా" సన్నగా కంపిస్తున్న చేతులతో చెవులు మూసుకున్నాడు ద్రాక్షారామం.

తనకు లభించబోయే పారితోషికం, మెచ్చుకోళ్లు కల్గించే సంతోషం ఒక వైపు ఆనందం కల్గిస్తుంటే మరో వైపు ఆరాధ్య హీరో మరణ కారకుడనయ్యాననే దుగ్ధ కృంగదీయసాగింది.

"రోట్లో తలదూర్చి రోకటి పోటుకు వెనుదీయుట మెందుకు? చెప్పిన పని చేయాలిగాని దాని మంచి చెడులతో నాకేం అవసరం?" అని మనసు కుదుర్చుకోవాలని విశ్వప్రయత్నం చేయసాగాడు.

సెంట్రల్ స్టేషన్ దగ్గర దిగి సూట్ కేస్ లాకర్ నెంబర్ 314లో వదలి వెళ్లి రైల్లో ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో కూర్చున్నాడు. రైలు కదిలింది. కూపే తలుపు వేసుకుని విగ్గూ, గెడ్డం, నల్ల లుంగీ, నల్ల లాల్చీ తీసి చుట్టచుట్టి బల్ల కింద వుంచాడు.

నల్ల దుస్తుల కింద తెల్ల ప్యాంట్ తెల్ల స్లాక్ వుంది! స్లాక్ జేబులో పర్స్ వందరూపాయల నోట్లతో నిండు గర్భిణీలా వున్నది.

ప్యాంట్ జేబులో రైలు టికెట్ వుంది.

రైలు మద్రాసు పొలిమేరలు దాటింది.

"తెల్లవారే పాటికి సూట్ కేస్ రైఫిల్ భాగాలను కరగించి ముక్కలు చేసివేస్తారు. సూట్ కేస్ పెట్రోల్ పోసి తగలెడతారు!" అనుకుంటూ రుద్రాక్షమాలలతోసహా నల్ల బట్టల మూటను కిటికీ లోంచి గిరవాటెట్టాడు ద్రాక్షారామం.

*** *** *** ***

ప్రపంచంలోని ఆయిల్ రిగ్స్‌లో రెండవది ఆసియా ఖండ సముద్ర తీరాల్లో కెల్లా పెద్దది అయిన "ఉషోదయ ఆయిల్ రిగ్" బల్క్ హెడ్ మీద పచార్లు చేస్తూ పోర్ట్ హోల్ గ్లాస్‌లోంచి ఉవ్వెత్తున ఎగసిపడుతున్న సముద్రపు టలలను గమనించిన జస్వంత్ "భయంకరమైన తుఫాను రాబోతుంది" అని మనసులో అనుకున్నాడు.

"ఇంతకంటే ప్రళయతరమైన తుఫాన్లను ఎన్నింటిని చూడలేదు!" వెంటనే మనసులో సమాధానపడ్డాడు.

భారతదేశ పశ్చిమ తీరానికి నూట యాభై మైళ్లదూరంలో అరేబియా మహాసముద్రంలో బొంబాయికి పశ్చిమ ఈశాన్య దిశలో వున్న ఉషోదయ జస్వంత్ మానస పుత్రిక. విమానంలో ప్రయాణం చేసే వారికి ఉషోదయ సముద్రంలో వాలిన పెద్ద యాగలా కన్పడుతుంది.

ఫర్లాంగు పొడవు అంతే వెడల్పు వుండే ఉషోదయ డెక్ సముద్రమట్టానికి యాభై అడుగులపైన వుంది. డెక్‌పైన నాలుగంతస్తుల సూపర్ స్ట్రక్చర్ వుంది.

సముద్ర గర్భం లోపల రెండు వందల అడుగుల లోతుకు చొచ్చుకు వెళ్లిన నాలుగు కాళ్లు కాంక్రీటుతో చేయబడి బహుబలిష్టంగా వున్నాయి. కాంక్రీటు దిమ్మల కింద మరో రెండు వందల అడుగుల లోతున స్టీలు కేబుల్సు చొచ్చుకు వెళ్లి ఉషోదయకు బహు బలిష్టమైన పునాదిని అమర్చిపెట్టాయి.

ఉషోదయలో పని చేసే నూటయాభై మంది సుఖంగా వుండటానికి కావలసినన్ని అపార్ట్‌మెంట్స్, రెండు భోజనశాలలు, మినీ థియేటర్, ప్రతి ఎపార్ట్‌మెంట్‌లోను టి.వి. సెట్, టెన్నిస్‌కోర్ట్ ఒకటేమిటి వర్కర్లు భారతదేశానికి దూరంగా వున్నామన్న భావన లేకుండా చేయటానికి కావలసిన అన్ని హంగులు అమర్చి వుంచాడు జస్వంత్.

జస్వంత్ ఉషోదయ ఛీఫ్ ఇంజనీరే కాదు మేనేజరు కూడా.

ఉషోదయ ఎంత బలంగా దృఢంగా వుందో జస్వంత్ కూడా ఉక్కు కడ్డీలా దృఢంగా వున్నాడు. నలభై ఏళ్లకే జుట్టు నెరసి మొఖం మీద గీతలు ప్రస్ఫుటంగా కనపడుతున్నా మనసు ఏ మాత్రం బడలిక లేకుండా పరిశ్రమిస్తూనే వుంటుంది.

భూగర్భ నిక్షిప్తమైన ఆయిల్‌ను ఎలా ఎక్కడ వెలికి తీయాలి అన్న విషయంలో సంపూర్ణ పరిజ్ఞానం కల్గిన కొద్ది మంది వ్యక్తుల్లో జస్వంత్ ఒకడు.

భారతదేశంలో పేదరికం రూపుమాపే కృషికి ఆయిల్ నిక్షేపాల వెలికితీతనే ఎంతో అవసరం అని గమనించాడు జస్వంత్

మోహినీతాండవం

భారత దేశాన్నుండి ఎన్నో ముడి పదార్థాలను ఎగుమతి చేసి సంపాదించిన విదేశీ మారక ద్రవ్యంలో ఎక్కువభాగం ఆయిల్ దిగుమతి చేసుకోవటానికి వినియోగించడంతో దేశం పురోగామి పథంలో చకచక ముందుకు వెళ్లడం లేదని గమనించి తన సర్వ శక్తి యుక్తులూ వెచ్చించి ఉషోదయను నిర్మించ గలిగాడతను.

మమత కంపెనీ అధినేత సోనేమల్‌ను తన శక్తి యుక్తులతో ఒప్పించి మెప్పించి భారత ప్రభుత్వంతో దాదాపు యుద్ధం చేసి కావలసిన ఎక్విప్‌మెంటు తెప్పించి అరేబియా మహాసముద్రంలో ఉషోదయను నెలకొల్ప గలిగాడు జస్వంత్.

జస్వంత్ ఉషోదయ బల్క్‌హెడ్ మీద పచార్లు చేస్తూ సముద్రంలో చెలరేగుతున్న తుఫానును గమనిస్తున్న సమయంలో పదిహేను నిలువుల లోతున నలుగురు వ్యక్తులు ఏకాగ్రతతో తమకు నిర్దేశించిన పనిని పూర్తి చేసుకుపోవాలనే కాంక్షతో శ్రమించసాగారు.

వాటర్‌ప్రూఫ్ సూట్లలో వున్న ఆ నల్గురూ బలిష్టమైన నైలాన్ తాడుతో ఒకరి నొకరు కట్టి వేసుకుని సముద్రగర్భంలో పయనించే స్కూటర్ సాయంతో ముందుకు వెళ్తున్నారు.

మూడడుగుల పొడవు, అడుగు వెడల్పు వున్న పెట్టెను నైలాన్ తాళ్లతో స్కూటర్‌కు కట్టారు.

సముద్రంపైన పది అడుగుల ఎత్తున ఎగసి పడుతున్న అలల ప్రభావంలోపల పయనిస్తున్న వ్యక్తులను కుదిపివేస్తున్నది.


నలుగురిలో ముందున్న వ్యక్తి ఆ బృందానికి నాయకుడు ముంజేతితో ఫేస్‌మాస్క్‌ను అదుముకున్నాడు. అతనికి తల ఎడమవైపున గొయ్యిలావున్నది. ఎడమ కన్ను చెవిలేవు. అవి వుండవలసిన స్థానంలో పుర్రె ఎముక భాగంతో సహా లేచిపోయింది పదిసంవత్సరాలనాడు వీధిలో జరిగిన బాంబు పోరాటంలో! ఎంతో డబ్బు ఖర్చుచేసి పుర్రె ఎముకలోని రంధ్రాన్ని స్టీల్‌ప్లేట్‌తో కప్పిపుచ్చి ఎన్నోమార్లు ప్లాస్టిక్ సర్జరీ చేసి వికృతాకారాన్ని తగ్గించగల్గారు గాని అప్పటికీ అతన్ని చూస్తే చిన్న పిల్లలు దడుచుకుని గోలగా ఏడుస్తారు. అందుకే అతను ముఖం ఎడమవైపున చిన్న మాస్క్‌తో మూసివేస్తుంటాడు. త్వరగా జనంలోకి రాడు.

తనమీద బాంబు విసిరిన వ్యక్తిని సకుటుంబంగా నాశనం చేసి కక్ష తీర్చుకున్నాడతను.

ఉషోదయ కాళ్లదగ్గరకు వెళ్లకుండా కొంత దూరంలో స్కూటర్‌ను నడుపసాగాడతను.

"పెద్ద అల విసురుగా తగిలిందంటే నేను, నాతోపాటు మనుష్యులు పరికరాలన్నీ బదాబదలయి పోతాయి" అనుకుంటుండగా స్పియర్‌గన్‌ను సిద్ధం చేసి గురి చూసి పేల్చాడు.

బల్లెం మొనలాంటి స్పియర్ ఉషోదయకాలును దాటి ఆగిపోయింది. బల్లెం మొనకంటుకుని వున్న నైలాన్‌తాడు అలల పోటుకు కాంక్రీటు కాలుకు చుట్టుకుంది.



జాగ్రత్త కోసం నైలాన్ తాడును మరో మూడుసార్లు కాంక్రీట్ కాలు (ఉషోదయకాలు) చుట్టూ తిప్పి రెండో కొనను స్కూటర్‌కు కట్టి స్కూటర్‌ను రిగ్‌కు దూరంగా వెళ్లేలా స్టార్ట్ చేసాడు.

కాంక్రీట్ కాలుకు, స్కూటర్‌కు మధ్య నైలాన్ తాడు బలంగా అమరి పోయింది.

స్కూటర్‌ను కంట్రోల్ చేస్తూ సహచరులకు సైగ చేసాడతను. ముగ్గురూ పెట్టెను జాగ్రత్తగా పొదవి పట్టుకుని నైలాన్ తాడు ఆసరాతో కాంక్రీటు కాలు వైపు వెళ్లసాగారు.

తన ఫ్లాట్‌కు వెళ్లి నిద్రపోయే ముందు ఆయిల్ రిగ్‌ను తనిఖీ చెయ్యడం జస్వంత్ కలవాటు.

కంట్రోల్ రూమ్‌లో అడుగిడగానే బారుగా వున్న కంప్యూటర్లు కనపడ్డాయి. చుట్టూ పాతిక మైళ్ల దూరంలోపల సముద్ర గర్భంలో వున్న చమురుబావుల నుండి రిగ్గు చుట్టూరా వున్న స్టోరేజి టాంకుల లోనికి చమురు తోడడం, స్టోరేజి టాంకుల నుండి యాభై మైళ్ల దూరంలోని చిన్న దీవిలోనికి పది అంగుళాల వ్యాసం గల పైపు ద్వారా నిత్యం ఆయిల్ పంప్ చెయ్యడం అంతా కంప్యూటర్‌లలో కనవడసాగింది.

ఉషోదయ పని చేయడం మొదలెట్టి నెలరోజులయింది. నెలరోజులుగా చిన్న చిన్న తలనొప్పులు తప్ప పెద్ద అవాంతరాలేం రాలేదు.

బారులు తీర్చిన కంప్యూటర్ల ముందు కూర్చున్న నాగేశ్ జస్వంత్‌ను చూచి లేచి నిలబడి "ఈవెనింగ్ సార్" అన్నాడు.

"ఈవెనింగ్ నాగేశ్- కూర్చో- పెద్ద తుఫాన్ వచ్చేట్లుందే".

"అవున్సార్ గంటకు వందమైళ్ల వేగంతో గాలి వీస్తున్నది. ముప్పై అడుగుల ఎత్తున అలలు వచ్చేట్లున్నాయి."

"ఇంతకంటే పెద్ద తుఫాన్లను యింత కంటే చిన్నరిగ్గులలో ఎదుర్కొన్నాను. ఈ తుఫాన్ ఉషోదయను ఏమీ చేయలేదు. దున్నపోతు మీద వాన చినుకుపడితే ఎంతో ఇదీ అంతే."

"కానిసార్ టి.వి. స్క్రీన్‌లో సముద్రపుటలల బీభత్సం చూస్తుంటే వళ్లు గగుర్పొడుస్తుంది."

"డోంట్ వర్రీ నాగేశ్. ఒకవేళ ఒంటరిగా వుండటానికి భయంగా వుంటే చెప్పు రాధానో రాజునో పంపిస్తాను."

"అక్కర్లేదు సార్. ఇంత పెద్ద తుఫాన్‌ను ఇంత దగ్గరగా చూడ్డం యిదే మొదలు అంతే".

"థియేటర్‌లో ఏమి సినిమా చూపిస్తున్నారు" టాపిక్ మారుస్తూ యధాలాపంగా అడిగాడు జస్వంత్.

"రాజ్‌కపూర్ నటించిన శ్రీ 420" జవాబిచ్చాడు నాగేశ్.

"ఏం? పాత సినిమా చూపిస్తున్నారే? కొత్త హిందీ సినిమాలు తెప్పించమన్నానే."

"మనవాళ్లంతా అదే కావాలన్నారు సార్".

"సర్లే- నాకూ రాజ్‌కపూర్ సినిమాలంటే యిష్టమే" ముందుకు కదుల్తూ అన్నాడు జస్వంత్.

"సార్ కరెంట్ ఫ్లక్చుయేట్ అవుతున్నది."

"తుఫాన్ ప్రమాదం అంతకన్నా మరేం వుండదులే! వోల్టేజి స్టెబిలైజర్లన్నింటికీ పని కల్పించు. రిజర్వ్ స్టెబిలైజర్లను కూడా కమిషన్ చెయ్యి."

మెట్లెక్కి రెండో అంతస్తులోని బార్‌లోకి వెళ్లబోతూంటే స్టెనోగ్రాఫర్ నళిని ఎదురైంది.

"హై నళినీ- ఏమిటి నువ్వూ బార్‌కు వస్తావా ఏం?"

"ఉహూ మీ కోసం అంతా గాలించాను- ఎక్కడా కనబడకపోతే యిటొచ్చాను"

"ఏమిటి విశేషం?"

"సోనేమల్‌జీకి మంత్లీ రిపోర్ట్ పంపుదామన్నారు."

"అప్పుడే తయారు చేసావా?"

"ఊ- చదివి వినిపిద్దామని వచ్చాను."

"గుడ్- పద రూముకు వెళ్దాం"

నళిని ఆఫీస్ రూం వైపుగా కదుల్తుంటే చూచి "నా రూంకు వెళ్దాం- ఆఫీసు రూంకు కాదు." అంటూ ముందుకు దారి తీసాడు జస్వంత్.

ఫ్లాట్ తలుపు తాళంతో తెరచి "రా నళినీ రాలోపలకు" అంటూ లోపల వున్న డైనింగ్ టేబిల్ దగ్గరకు వెళ్లాడు.

ఫ్లాస్క్‌లోని బ్లాక్‌టీ రెండు కప్పుల్లోకి వంపి తీసుకువస్తూ "రా నళినీ లోపలకురా కొత్త పెళ్లికూతుర్లా సిగ్గు పడతావేం?"

తలవంచుకుని వచ్చి లోపల వున్న సోఫాలో కూర్చుంటూ, "ఎవరయినా చూస్తారేమో" అంది నెమ్మదిగా.

(ఇంకావుంది)

వేకువ నడక



హైదరాబాదులోని జూబ్లీ హిల్స్ కొండల నడుమ-

ఒకవేపు పద్మాలయ- రామానాయుడు స్టూడియోలు-

వాటికి ఎదురుగా "అపోలో ఆస్పత్రి" భవన సముదాయాలు- నింగిని చుంబిస్తూంటే-

72, 73, 74, 75 క్రాస్ రోడ్ల మధ్య ప్రతి తెల్లవారు ఝాము 5-30 గంటల నుండి 6-30 గంటల వరకు "వాక్ అండ్ టాక్"-- (వేకువ నడక) కార్యక్రమం- ఓ ప్రత్యేక ఆకర్షణ..

ప్రభుత్వం ప్రకటించిన రాయితీలకు ప్రతి స్పందనగా- తెలుగు చలన చిత్ర పరిశ్రమ హైదరాబాదుకు దాదాపుగా తరలి వెళ్లిందని చెప్పడానికి ఉదాహరణగా- "వాక్ అండ్ టాక్" కార్యక్రమంలో- నిర్మాతలు డి రామానాయుడు, డి వి యస్ రాజు, రాఘవ, మురళీమోహన్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, మున్నగు వారు ఆ వేకువ నడకకు కెప్టెన్‌గా డాక్టర్ సి నారాయణరెడ్డి ముందుండడం- ప్రతి ఉదయం "జూబ్లీ హిల్స్"లో కన్పించే ఓ ముచ్చటైన దృశ్యం!

సాధన


సినిమా...సినిమా...

బాపు రమణల 'పెళ్ళి పుస్తకం''లో రాజేంద్రప్రసాద్

కొన్ని కథలు పెళ్ళితో ప్రారంభమవుతాయి ఎంత ప్రేమించి పెళ్ళి చేసుకున్నా, సంసారం ఆరంభమయ్యాక అసలు జీవితాలు కనిపిస్తాయి. ఒకళ్ళ నొకళ్ళు అర్థం చేసుకున్నాక రియల్ లైఫ్ ప్రారంభమౌతుంది ఇద్దరు ఉద్యోగాలు చేసుకునే ఆలూ మగల కథ హాస్య ప్రధానమైన చిత్రం అక్టోబర్ 10 నుంచి 15 వరకు హైదరాబాద్‌లో మొదటి షెడ్యూల్ జరుగుతుంది రెండోది అక్టోబర్ 25 నుంచి నవంబర్ 30తో పూర్తవుతుంది సమగ్ర ఆంధ్ర 'సాహిత్యం' గ్రంథ రచనతో బిజీగా ఉన్న ఆరుద్ర ఆరేళ్ళ విరామం తర్వాత ఈ చిత్రానికి పాటలు రాయడం విశేషం అన్నారు ముళ్ళపూడి వెంకటరమణ ఈయన స్క్రీన్‌ప్లే మాటలు రాసి నిర్మించే శ్రీ సీతారామ ఎలమ్స్ 'పెళ్ళి పుస్తకం' లో రాజేంద్రప్రసాద్ దివ్యవాణి శుభలేఖ సుధాకర్ ఎంయూజ గుమ్మడ రావికొండలరావు సాక్షి రంగారావు సంగీత రాధాకుమారి పాత్రధారులు కథా మూలం రావికొండలరావు కె వి మహదేవన్ సంగీతం ఆర్ కె రాజు ఛాయ రామలింగేశ్వరరావు శిల్పం అనిల్ మల్నాడ్ కూర్పుతో బాపు దర్శకుడు



"పద్మావతీ 'కల్యాణం" లోని ఒక దృశ్యం



"శ్రీ విజయ ప్రసన్న ఫిలింస్ చిత్రంలో ఒక దృశ్యం

త్వరలో "పద్మావతీ కల్యాణం"

రేలంగి నరసింహారావు స్క్రీన్ప్లే దర్శకత్వంలో వై హరికృష్ణ నేతృత్వంలో తయారైన శ్రీ కమల్ ప్రొడక్షన్స్ పద్మావతీ కల్యాణం చిత్రం అతి త్వరలో విడుదలవుతుంది ఇందులో నరేష్ సుమా రంగనాద్ చంద్రమోహన్ గొల్లపూడి మారుతీరావు, జగ్గయ్య సత్యనారాయణ చక్రవర్తి, వేలు బ్రహ్మానందం రాళ్ళపల్లి చిట్టిబాబు, ఏచూరి మాడా శ్రీవిద్య మంజుల అంజన పండరీబాయి హైదరాబాద్ అన్నపూర్ణ నటించారు గొల్లపూడి మారుతీరావు మాటలు జాలాది పాటలు చక్రవర్తి సంగీతం ఆర్ రామారావు చాయ సోమనాద్ శిల్పం నందం హరిశ్చంద్రరావు సంయుక్త దర్శకత్వం గంగాదరరావు ప్రొడక్షన్, యలమంచిలి చిన్నబ్బాయి నిర్వహణ గౌతంరాజు కూర్పుతో పి ఎన్ గోవిందరాజులు సమర్పణ

కరుమారి ఆర్ట్ ఫిలిమ్స్

మనలోనే ఉంటూ మన కోసం ప్రతి క్షణం పాటుపడే మంచి మనిషిని మనం గుర్తించకుండా దూరపు కొండలు నునుపు అన్నట్టుగా ఎక్కడో ఉన్న వ్యక్తి గొప్పతనం గురించి చెప్పుకుంటూ ఉంటాం ఈ అంశాన్ని తీసుకుని ఓ మంచి మనిషి జీవితాన్నే కదగా రూపొందించి తీస్తున్న చిత్రం" అన్నారు పి ఎన్ రామచంద్రరావు ఈయన స్క్రీన్ప్లే దర్శకత్వంలో నటుడు ఎస్ చక్రపాణి నిర్మించే కరుమారి ఆర్ట్ పిలిమ్స్ చిత్రంలో వినోద్‌కుమార్ కల్యాణచక్రవర్తి సుదాకర్ వేలు బాబూ మోహన్ వంకాయల, సాయికుమార్ కాంతారావు గౌరవ పాత్రల్లో,రావుగోపాలరావు రాజనాల ఓ విశిష్టమైన పాత్రలో సిల్క్‌స్మిత పాత్రదారులు టి మదు విద్యాసాగర్ జానీలాల్, తార- శివశంకర్ శివసత్యరాజా వెంకట్ కిశోర్ రాజ్‌కుమార్ మురళి- గోపి ప్రభృత సాంకేతిక వర్గంతో కె గణపతి నిర్వహణతో కె గీతాపావని సమర్పణ

"ప్రేమఖైదీ"

హైదరాబాద్ విశాఖలో రెండు షెడ్యూల్స్‌తో పూర్తవుతుంది' టీనేజ్ ప్రణయ గాద అన్నారు డి రామానాయుడు ఈయన నిర్మించే సురేష్ ప్రొడక్షన్స్ ప్రేమఖైదీ' చిత్రంలో హరి, శ్రీదుర్గ గిరిబాబు చలపతిరావు ఊర్వశి శారద ఆదిగాగల వారు పాల్గొంటున్నారు పరుచూరి సోదరుల రచన వేటూరి గీతాలు రవి చాయ రాజన్- నాగేంద్ర సంగీతం, అశోక్ శిల్పం, మార్తాండ్ కూర్పు తెర వెనుక హంగులు

-జి.వి.జి

హాస్య నాటిక

సమరంలో సల్లాపం



అంగర సూర్యారావు

పాత్రలు:- మాధవీలత, హరికృష్ణ, వామనరావు, గణపతిరావు, వెంకటపతి, పాండు.
స్థలం:- ఆఫీసు గది: సమయం:- 8 గంటలు

(గదిలో ఒక టేబులూ, మూడు కుర్చీలు వున్నాయి. టేబులు మీద కొన్ని రిజిస్టర్లు, పత్రికలు వున్నాయి. టేబులుకు వెనక వున్న కుర్చీలో వామనరావు కూర్చుని వున్నాడు. పేపరు చదువుకుంటున్నాడు-గణపతిరావు లోపలికి వస్తాడు.)

గణపతి:- (వస్తూనే) వామన రావూ! నీ ఎడ్రస్ పట్టుకొని గంట నుంచి తిరుగుతున్నాన్రా!

వామనరావు:- (అతన్ని చూడగానే సంతోషంతో కుర్చీలోంచి లేచి) వచ్చావురా గణపతీ! నువ్వు యింత తొందరగా వస్తావనుకోలేదు. -అలా చూస్తున్నావేమిటి? కూర్చో!

గణపతి:- (చుట్టూ చూస్తూ) ఇది నీ ఆఫీసా? దీనికి మేనేజరు ఎవరు? యజమాని ఎవరు?

వామ:- ఈ ఆఫీసుకి యజమాని, మేనేజరు, గుమాస్తా అన్నీ నేనే! నాకు తోడు ఒక ఆఫీసుబాయ్ వున్నాడు. అంతే!

గణ:- అయితే యీ ఆఫీసు నీదే అన్నమాట!

వామ:- అవును. నాదే! ఐదేళ్లపాటు ఉద్యోగాల కోసం వెతికి వెతికి అలిసిపోయాను. ఇక లాభం లేదని బతుకుతెరువుకోసం యీ ఆఫీసు పెట్టాను.

గణ:- (కూర్చుని) ఈ ఆఫీసు ఏమిటి? ఇది చేసే పనేమిటి? దీని నుంచి ఏమైనా ఆదాయం వస్తుందా? వస్తే అది ఎంత?

వామ:- చెబుతాను. అంతా ఒక వరస నుంచి చెబుతాను. (టేబులు మీద వున్న ఒక వారపత్రిక తీసి- కొన్ని పేజీలు తిప్పిన తర్వాత- ఒక పేజీ చూపిస్తూ) ఈ ప్రకటన చదువు!

గణ:- (పత్రిక తీసుకొని ప్రకటన చదువుతూ) "వరుడు కావాలా? వధువు కావాలా?- అనుకూలవతియైన వధువుకోసం మీరు వెతుకుతున్నారా? అయితే మీరు శ్రమపడకండి.- ఒకవేళ వరుడి కోసం తిరుగుతున్నారా? ఆ శ్రమ కూడా మీకు వద్దు!" (చదవడం ఆపుచేసి వామనరావు కేసి చూస్తూ) అంటే నువ్వు "పెళ్ళిళ్ల పేరయ్య" పని చేస్తున్నావన్నమాట!

వామ:- ఇంచుమించుగా అలాంటి పనే! కానీ ఆ పనిని యీ కాలానికి సరిపోయేలాగ మార్చాను. పూర్వ కాలంలో తిరిగినట్టు యివ్వాడు చెప్పులు అరిగేలాగ తిరిగే ఓపిక పెళ్లి పెద్దలకు లేదు. మనం అడిగిన ఫీజు మనకు యిచ్చి- వాళ్లకు వరుడే కావాలో, వధువే కావాలో- వాళ్లకు వుండవలసిన యోగ్యతలూ, లక్షణాలూ ఏమిటో- మనకు చెప్పి వెళ్లిపోతే చాలు! అంతే! మిగిలిన పనంతా మనదే!

గణ:- బోధపడింది ఇప్పటికి నాకు కొంతవరకూ బోధపడింది - మరి దీనివల్ల నీకేమైనా ఆదాయం వస్తోందా?

వామ:- ఫర్వాలేదు. నెలనెలా ఆదాయం పెరుగుతోంది.

గణ:- బాగుంది. మా అందరికంటే నీ పని చాలా బాగుంది.

వామ:- ఈ వృత్తికి మంచి భవిష్యత్తు వుంది. రోజు రోజుకీ పని పెరుగుతూనే వుంది కాని తగ్గడం లేదు. చివరికి యీ పని నేను ఒక్కడినే చేసుకోలేని పరిస్థితి వచ్చింది. అందుకే నిన్ను వెంటనే బయలుదేరి రమ్మని ఉత్తరం రాశాను.

గణ:- సరే! ఇప్పుడు నన్నేం చెయ్యమంటావు?

వామ:- నీకు ఎక్కడైనా ఉద్యోగం దొరికే వరకూ నాకు అసిస్టెంటుగా వుండు.

(కుడివైపు నుంచి ఆఫీసుబాయ్ పాండు వస్తాడు.- వయసు 16 సంవత్సరాలు.)

పాండు:- (వస్తూనే) భలే యాక్సిడెంటు జరిగింది సార్! ఒక అమ్మాయి- షాంపూ చేసుకున్న జుత్తు గాలికి ఎగిరిపోతూ వుంటే- 'రయ్' మంటూ స్కూటరు మీద వచ్చి- మరో స్కూటర్ని గుద్దించేసింది సార్! రోడ్డంతా జనమే!

వామ:- ఆలస్యంగా వచ్చింది చాలక మళ్లా కథలెందుకురా చెబుతావు?

పాండు:- కథ కాదు సార్! నిజం! ఆ అమ్మాయి ఎవరోకాదు. మన దగ్గర పేరు రిజిస్టర్ చేయించుకున్న అమ్మాయి!

వామ:- కొంపతీసి ఆ పిల్లకి కాలో చెయ్యో విరగలేదు కదా?

పాండు:- అదే గొప్ప విశేషం సార్! చిన్న దెబ్బయినా తగలలేదు.

వామ:- నువ్వు హోటలుకు వెళ్లి కాఫీ పట్టుకురా! (పర్సు తెరచి ఐదు రూపాయల నోటు యిచ్చి) ఈయన్ని చూశావా? ఈయన పేరు గణపతిరావు గారు! ఈవేళటి నుంచీ మన ఆఫీసులో మనతోపాటు ఈయన కూడా పని చేస్తారు.

పాండు:- బాగుంది సార్! ఇక మన ఆఫీసుకి కళ వస్తుంది. మనం యిద్దరమే వుండడం- నేను పైకి వెళ్లిపోతే బిక్కు బిక్కుమంటూ మీరు ఒక్కరే వుండడం మన ఆఫీసుకి వెలితిగా వుంది సార్! ఇప్పుడు బాగుంది సార్!

వామ:- ముందు కాఫీ పట్టుకురా! వెళ్లు!

పాండు:- (బయటకు వెళ్లి- వెంటనే తిరిగి వచ్చి) సార్! ఎవరో అమ్మాయిగారు వచ్చి అవతల నిలబడ్డారు.

వామ:- లోపలికి రమ్మను.

(పాండు తిరిగి వెళ్ళిపోతాడు. మాధవీలత వస్తుంది. చేతిలో హేండ్‌బ్యాగ్ వుంది.)

వామ: రండి! కూర్చోండి!

మాధవీలత:(కూర్చుని - హేండ్ బ్యాగ్ టేబులుమీద పెట్టి- ఆఫీసంతా పరికించి చూసి) మీ ఆఫీసు గురించి పేపర్లో చదివానండి. నా పేరు రిజిస్టరు చేయించుకోడానికి వచ్చాను.

వామ: మీరు మైనరు కాకపోతే మీ పేరు రిజిస్టర్ చెయ్యడానికి మాకు అభ్యంతరం లేదు

మాధవి: మీ ప్రకటనలో మీరు కావాలన్న వివరాలన్నీ సర్టిఫికేట్లతో సహా పట్టుకువచ్చానండి. ఫొటో మాత్రమే తేలేదు. ఫొటో కూడా నిన్న తీయించాను. ఆ ఫొటోగ్రాఫరు యివేళ ఫొటో యిస్తానన్నాడు- అతనింకా తలుపు తెరవ లేదు.

వామ: ఫర్వాలేదు మీ ఫొటో తర్వాత యివ్వవచ్చు. ముందు మీ వివరాలు చెప్పండి. (ఒక రిజిస్టరు తెరిచి పెన్ను తీసి) మీ పేరు?

మాధవి: మాధవీ లత!

(ఆమె చెపుతూవుంటే అతను రాస్తూ వుంటాడు.)

వామ: మీ వయసు?

మాధవి: ఇరవై యేళ్ళు!

వామ: మీ క్వాలిఫికేషన్సు చెప్పండి. మీరేం చదివారు?

మాధవి: ఇంకా చదువు పూర్తి కాలేదు. ప్రస్తుతం బి.ఏ. ఫైనలియర్ చదువుతున్నాను. (హేండ్ బేగ్‌లోంచి ఒక సర్టిఫికేట్ తీసి) ఇదుగో! మా ప్రిన్సిపాల్‌గారు యిచ్చిన సర్టిఫికేట్! ఇందులో నా పేరు, మా నాన్నగారి పేరు, నేను చదువుతున్న క్లాసు, నా వయసు వగైరా అన్ని వివరాలూ వున్నాయి. (సర్టిఫికేట్ ఇస్తుంది.)

వామ:(తీసుకొని) మీరు చదువు పూర్తయ్యాక- అంటే ఫైనలియర్ ఎగ్జామ్స్ అయ్యాక పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నారా?

మాధవి: అలాంటి ఉద్దేశం లేదు. మంచి సంబంధం దొరికితే యీలోపునే పెళ్ళి చేసుకోడానికి నాకు అభ్యంతరం లేదు.

వామ: మంచి సంబంధం అంటే ఏమిటి? మీరేం కావాలనుకుంటున్నారు?

మాధవి: పెళ్ళికొడుకు కట్నం అడగకూడదు. అది మొదటి షరతు! ఆ తర్వాత పెళ్ళికొడుకుకు వుండవలసిన యోగ్యతలూ, లక్షణాలు (హేండ్ బ్యాగ్‌లోంచి మరో కాగితం తీసి) ఇదిగో- ఇందులో రాశాను. (యిస్తుంది)

వామ: (తీసుకొని చదివి నిరుత్సాహంతో) గ్రాడ్యుయేటు అయివుండి- నెలకు రెండువేల రూపాయలకు తక్కువకాని జీతం తెచ్చుకొనేవాడు- కట్నం లేకుండా ఈ రోజులలో దొరకడం చాలా కష్టం!

గణ: (వామనరావు చేతిలో వున్న కాగితం తీసుకొని చదివి) మీరు కావాలన్న యోగ్యతలూ లక్షణాలూ వున్నవాడు కనీసం లక్ష రూపాయలైనా కట్నం పుచ్చుకుంటాడు.

మాధవి: కట్నం యిచ్చి పెళ్ళి చేసుకొనే ఉద్దేశం వుంటే మీ దగ్గరకు రావలసిన అవసరం నాకు లేదు. మా అమ్మగారూ, నాన్నగారూ అలాంటి సంబంధాలు -యిప్పటికే అరడజను తెచ్చారు. అరేంజ్డ్ మ్యారేజెస్ వల్లనే ఈ దురాచారం ఎక్కువవుతోంది. అందుకే నా అంతట నేనే వెతకడానికి వచ్చాను. ఆడవాళ్ళ డబ్బుకోసం ఆశపడని పౌరుషవంతుడైన యువకుడు దొరికినప్పుడే నేను పెళ్ళి చేసుకుంటాను. ఎంత ఆలస్యం అయినా ఫర్వాలేదు. (క్షణం ఆగి) ఏమిటి? ఆలోచిస్తున్నారు?


వామ: సరే! ప్రయత్నిస్తాం! పోనీ మీ ఆస్తి, ఆర్థిక పరిస్థితులూ చెబుతారా?

మాధవి: చెప్పను. నా ఆస్తిని, నా ఆర్థిక పరిస్థితుల్ని చూసి నన్ను పెళ్ళి చేసుకోడానికి యిష్టపడేవాడు నాకు అక్కర్లేదు.

వామ: చూడండి మాధవీ లత గారూ! మేం యీ ఆఫీసు పెట్టిన తర్వాత మీలాంటి అమ్మాయి మాకింతవరకూ తారసపడలేదు.

మాధవి: అయితే నాపేరు మీరు రిజిస్టరు చేసుకోరా?

వామ: తప్పకుండా చేస్తాం. అప్పుడే మీ పేరు రిజిస్టర్ చేసేశాం. మీలాంటి కచ్చితమైన- రాజీపడని అభిప్రాయాలు వున్న యువతి- మాకింతవరకూ కనిపించలేదని



చెబుతున్నాను. అంతే!

మాధవి: మీ రిజిస్ట్రేషన్ ఫీజు ఎంత?

వామ: వంద రూపాయలు.

మాధవి:(హేండ్‌బ్యాగ్‌లోంచి వంద రూపాయల నోటు తీసి యిచ్చి) నేను మరో పదినిమిషాలలో నా ఫొటో పట్టుకు వచ్చి యిస్తాను.

వామ: సాయంత్రంలోగా యిచ్చినా ఫర్వాలేదు.

మాధవి: అవసరంలేదు. ఇప్పుడే తీసుకువస్తాను. (మాధవీలత వెళ్ళిపో తుంది.)

గణ: (ఆమె వెళ్ళేవరకూ ఆగి) ఒరేయ్! వామనరావూ! ఈ పిల్లకు పెళ్ళవుతుందా?

వామ:చెప్పలేం! ఇలాంటి పిచ్చివాడె వడైనా దొరికితే అవుతుంది.

గణ: ఏమో! నాకుమాత్రం నమ్మ కంలేదు.

(పాండు రెండు గ్లాసులతో కాఫీ పట్టు కొని వస్తాడు.)

పాండు: (గ్లాసులు టేబులు మీద పెడుతూ) హోటల్లో ఫైటింగ్ జరిగింది సార్!

వామ: ఒరేయ్ పాండూ! నువ్వు డిటెక్టివ్ నవలలు చదవడం, స్టంట్ సినీ మాలు చూడ్డం- యీ రెండూ మానె య్యాలి. (గణపతిరావుకు ఒక గ్లాసు యిచ్చి తను కూడా కాఫీ తాగుతూ వుంటాడు.)

పాండు: మా యింట్లో మా తాతయ్య కూడా యిలాగే అంటున్నా

సమరంలో సల్లాపం

డండి! మానేద్దామనుకున్నా మానలేకపో తున్నానండి. (కారు ఆగిన చప్పుడు విని పిస్తుంది. అటుచూసి) కారులో ఎవరో వచ్చారు సార్!

(ఇద్దరూ వీధికేసి చూస్తారు. - పాండు కాళీగ్లాసులు లోపల పెట్టి తిరిగి వస్తాడు. ఒక యువకుడు ఠీవిగా లోపలికి వస్తాడు. చేతిలో బ్రీఫ్ కేసు వుంది.)

యువకుడు: (ముందుకు వచ్చి) నేను మీ ప్రకటన చూసి వచ్చాను.

వామ: కూర్చోండి.

యువ: (బ్రీఫ్ కేసు టేబులుమీద పెట్టి- గణపతిరావుకు ఎదురుగా వున్న కుర్చీలో కూర్చుని- జేబులోంచి వందరూ పాయలనోటు తీసి వామనరావుకు యిస్తూ) ఈ వంద రూపాయిలూ మీ రిజిస్ట్రేషన్ ఫీజు! నా పేరు రిజిస్టర్ చెయ్యండి.

వామ: (వందరూపాయల నోటు తీసుకొని- టేబులు సొరుగులో పెట్టి- రిజి స్టరు తెరచి) మీ పేరు చెప్పండి.

యువ: హరికృష్ణ!

వామ: (రాస్తూ) మీ వయసు?

హరికృష్ణ: ఇరవై అయిదు!

వామ: మీ క్వాలిఫికేషన్స్?

హరి: ఎం.ఎస్.సి.

వామ: మీరు నిరుద్యోగా? ఏమైనా ఉద్యోగం చేస్తున్నారా?

హరి: బొంబాయిలో ఒక కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. (బ్రీఫ్‌కేసు తెరచి- ఒక విజిటింగ్ కార్డుపైకి తీసి అతనికి యిస్తూ) ఈ విజిటింగ్ కార్డు మీదగ్గరవుం చండి. ఇందులో నా డిజిగ్నేషన్, ఎడ్రస్, నేను పనిచేస్తున్న కంపెనీ పేరూ అన్నీ వున్నాయి. (బ్రీఫ్ కేసు మూసేస్తాడు)

వామ: (కార్డు చూసి- అతని ఎడ్రస్ వగైరా రాసి) మీ జీతం ఎంత?

హరి: నెలకు రెండు వేల ఐదు వందలు! ఇతర అలవెన్సులతో కలిపి మొత్తం మూడు వేలు.

వామ: మూడు వేలని రాయమం టారా?

హరి: ఓ! నిరభ్యంతరంగా రాయ వచ్చు.

వామ: మీకు ఎటువంటి పెళ్లికూ తురు కావాలి?

హరి:అంటే!

వామ:మీరు పెళ్లికూతుర్లో వుండాల నుకుంటున్న యోగ్యతలూ, లక్షణాలు..

హరి: కాళీగా యింట్లో కూర్చున్న అమ్మాయి పనికిరాదు.

వామ:ఉద్యోగం చేసే యువతి కావాలా?

హరి:ఉద్యోగం చేసే అమ్మాయి అసలు వద్దు.

వామ:ఖాళీగా కూర్చోకూడదంటారు! ఉద్యోగం చెయ్యకూడదంటారు! మరేం చెయ్యాలంటారు!

హరి:ఇంకా చదువుకుంటూ వుండాలి.

వామ:ఈ షరతు కొత్తగా ఉంది.

హరి:అవును. చదువు పూర్తి కాకుండా- యింకా కాలేజీలో చదువు కుంటూ వున్న అమ్మాయిని పెళ్లి చేసు కోవాలని నా కోరిక.


వామ:సరే! అలాగే కానివ్వండి. (రిజిష్టరులో రాస్తాడు)

హరి:తర్వాత- పెళ్లికూతురులో మెత కతనం,మొహమాటం, భయం వుండకూ డదు.

వామ:వుండకూడని లక్షణాలు చెప్ప కండి. మీకు కాబోయే పెళ్లికూతురులో ఏ లక్షణాలు కావాలనుకుంటున్నారో అవే చెప్పండి.

హరి:పెళ్లికూతురు చురుకుగా కరు కుగా వుండాలి. ఎందరిలోనైనా భయం లేకుండా చకచకా మాట్లాడగలగాలి! అవ సరమైనప్పుడు పోట్లాడాలి.

వామ:హరిగారూ! ఇది మీరు స్వయంగా పెళ్లికూతుర్ని పరీక్ష చేసి తెలు సుకోవలసిన లక్షణం- ఇది రాయడం కుద



రదు.

గణ:(కలగచేసుకొని) అసలు యీ షరతు మీరు ఎందుకు పెడుతున్నారు?

హరి:నేను ఉద్యోగం చేస్తున్నది పరాయి రాష్ట్రంలో! ముక్కూ మొహం తెలియనివాళ్ల మధ్య మసలుకోవాలి. సిగ్గుతో ముడుచుకుపోయి మూలకూర్చునే పూర్వకాలపు పెళ్లికూతురు నాకు వద్దు. నేను ఎప్పుడైనా వూరు వదిలిపెట్టి క్యాంపు వెళితే- ఆమె ఒక్కతే నిర్భయంగా వుండాలి.

వామ:బాగుంది మీ ఉద్దేశం. బోధపడింది. మీ యోగ్యతలకూ, మీ వయసుకు, మీ ఆదాయానికి సరిపోయే కాలేజీ విద్యార్థినిని చూసి మీకు ఉత్తరం రాస్తాం.

హరి:ఉత్తరాలు రాయడం, కరస్పాండెన్సులాంటి రెడ్ టేప్ వ్యవహారం వద్దు. అలాగైతే మీదగ్గరకు రావలసిన అవసరం లేదు. నాకు బంధువులూ, స్నేహితులూ బోల్డుమంది వున్నారు. వాళ్లకు ఉత్తరాలు రాస్తే చాలు! స్థిమితంగా మావాళ్లే చూడగలరు!

వామ:పోనీ వారం రోజులలో ఐదారుగురు పెళ్లికూతుళ్లను చూపించమంటారా!

హరి:ఒక్క రోజు కూడా ఆలస్యం అవ్వడానికి వీల్లేదు. ఇప్పటికిప్పుడు వెంటనే- మీదగ్గర రిజిస్టర్ చేయించుకున్న అమ్మాయిలలో- ఇద్దర్నో ముగ్గుర్నో పిలిపించండి.

వామ:ప్రయత్నం చేస్తాం. రేపు యీ టైముకు రండి.

హరి:రాలేను. (రిస్టు వాచీ చూసి) మరో రెండు గంటలలో మీరు ఎవరినైనా చూపించగలరా?

గణ: (కలగజేసుకొని) హరికృష్ణ గారూ! పెళ్లంటే జీవితకాలం మెడకు చుట్టుకొని వుండే బంధం. నిదానంగా అన్ని విషయాలూ పరిశీలించి చూడాలి. తొందరపడకూడదు.

హరి: మీరు చెప్పింది నిజమే. కానీ నా సమస్యవేరు! మధ్యాహ్నం రెండు గంటలవరకే నేను యీవూళ్లో వుండగలను. ఆ తర్వాత ఒక్కక్షణం కూడా వుండడానికి వీల్లేదు. నేను ఉద్యోగంలో చేరి నెలరోజులే అయ్యింది. నాకు ఒక్క రోజే సెలవు దొరికింది. నిన్న మధ్యాహ్నం వరకూ ఉద్యోగం చేసి మూడు గంటలకు బొంబాయిలో విమానం ఎక్కాను. నిన్న సాయంత్రం యిక్కడ దిగగానే- ఇవే

ళటి తిరుగు ప్రయాణానికి నాకూ, నాకు కాబోయే శ్రీమతికి రెండు టిక్కెట్లు రిజర్వు చేయించేశాను.

వామ:పెళ్లి జరక్కుండా, పెళ్లి కూతురు పేరు తెలియకుండా టిక్కెట్ ఎలా రిజర్వు చేయించారు?

హరి: అదేమీ పెద్ద సమస్యకాదు. 'మిస్టర్, అండ్ మిసెస్ హరికృష్ణ' అని రిజర్వు చేయించాను. ఒకవేళ పెళ్లి జరిగిందనుకోండి. అప్పటికప్పుడు విమానంలో టిక్కెట్టు కావాలంటే దొరకదు. అలాంటి చిక్కు రాకుండా నేను ముందే జాగ్రత్త పడ్డాను. ఇప్పుడు పెళ్లి జరగకపోయినా పెద్ద నష్టం లేదు. రిజర్వేషన్ కేన్సిల్ చేసుకోవచ్చు.

వామ:మీకు టిక్కెట్టు దగ్గరవున్న ముందు చూపు పెళ్లి విషయంలో కూడా వుంటే ఎంతో మంచిది.

హరి:మంచిదే. కానీ నాకు వుండే సమస్యలు నాకు వున్నాయి. నేను ఒక్కణ్ణే అక్కడ వుండలేకపోతున్నాను. నాకు అర్థం టుగా ఒక తోడు కావాలి- ఒంటరి జీవితంలో భోజనం దగ్గర్నుంచి అన్నీ యిబ్బందులే! అసలు- యీ పెళ్లి చేసుకోవాలన్న ఆలోచన కూడా- నాకు రెండు రోజుల క్రితమే వచ్చింది. అప్పుడైనా రాకపోను. మీ ప్రకటన వీక్లీలో చూడగానే- నాకు ఏదో మరచిపోయిన సంగతి గుర్తుకు వచ్చినట్టయ్యింది. మీలాంటి పెద్ద వివాహ సంస్థలో చాలామంది పెళ్లికావలసిన అమ్మాయిల వివరాలు వుంటాయని వచ్చాను.

గణ:వామనరావూ! వీరు మనమీద చాలా నమ్మకం పెట్టుకొని బొంబాయి నుంచి పనిగట్టుకొని వచ్చారు కనక- మనం కొంచెం వీరి పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోడం న్యాయం అని నాకు అనిపిస్తోంది.

వామ: నాకూ ఆ ఉద్దేశమే వుంది. మన దగ్గర రిజిస్టరు చేయించుకున్న వాళ్లలో యీ వూళ్లో వున్న అమ్మాయిలకు ఇంటర్వ్యూ కార్డులు పంపేమనుకో! ఆడపిల్లలు- అందులోనూ పెళ్లి చూపులకు వస్తున్న వాళ్లు- వాళ్లు ముస్తాబు అవ్వడానికి- వాళ్ల పెద్ద వాళ్లలో ఎవరినో ఒకర్ని తోడుతీసుకొని యిక్కడికి రావడానికి- కనీసం మూడు నాలుగు గంటలు పడుతుంది. ఆ తర్వాత రెండు పార్టీలు మాట్లాడుకోవడం, పెళ్ళికి ఏర్పాట్లు చేసుకోడం, పెళ్లి జరిపించడం- యీ పనులన్నీ మధ్యాహ్నం మూడుగంటల లోపున జరగడం సాధ్యమా?

హరి: మీరు పెళ్లికూతుర్ని చూపిస్తే చాలు! మీ ద్వారా నాక్కావలసింది సంబంధం కుదర్చటం ఒకటే! పెళ్లి ఏర్పాట్లు చెయ్యడానికి, పెళ్లి జరిపించడానికి, నా స్నేహితులు వున్నారు. ఆ విషయాలన్నీ మేమే స్వయంగా చూసుకుంటాం.

వామ: పాండూ!

పాండు: సార్! (వస్తాడు)

వామ: (రిజిస్టరు తెరిచిచూస్తూ) ఇంటర్వ్యూ కార్డులు నాలుగు యిస్తాను. (తలపైకెత్తి పాండుకేసి చూస్తూ) అది పోస్టు చెయ్యకూడదు. నువ్వు స్వయంగా పట్టుకువెళ్ళి యివ్వాలి.

పాండు: అర్జంటుగా సైకిలు మీద వెళ్లి అరగంటలో యిచ్చివస్తాను. ఇవ్వండి. (వామనరావు రిజిస్టరు పేజీలు తిప్పుతూ వుంటాడు. ఆ సమయంలో మాధవీలత వస్తుంది)

మాధవి: (టేబులు ముందు నిల బడి హేండ్‌బ్యాగ్ తెరిచి) నా ఫొటో! (కవరు తీసి వామనరావుకు యిస్తుంది.)

వామ: (కవరులోంచి ఫొటో పైకి తీసిచూసి) ఈ ఫొటో వెనక మీ పేరూ ఎడ్రసూ రాయండి.

మాధవి: (రాసియిచ్చి) ఇక నేను వెళ్లొచ్చా?

గణ: (సంశయిస్తూ) మాధవీలత గారూ!

మాధవి: (అతనికేసి తిరిగి) ఏమిటి?

గణ: ఒక సంబంధం యిప్పుడు చూడడానికి మీకేమైనా అభ్యంతరంవుందా?

మాధవి: చూడ్డానికి నాకేమీ అభ్యం తరం లేదు. ఎవరినైనా చూడొచ్చు. ఎప్పుడైనా చూడొచ్చు.

గణ: వామనరావూ! – ఆ అబ్బా యిని పరిచయం చెయ్యి.

వామ: చూడండి మాధవీలతగారూ! (హరిని చూపిస్తూ) ఈ అబ్బాయి పేరు హరికృష్ణ! వీరు బొంబాయిలో కొత్తగా ఉద్యోగంలో చేరారు. ఇప్పుడే మా దగ్గర పేరు రిజిష్టర్ చేయించారు. మీరు కావా లన్న లక్షణాలు కొన్ని వీరిలో వున్నాయి. (హరితో) హరికృష్ణగారూ! ఈ అమ్మాయి పేరు మాధవీలత! ఇక్కడ కాలేజీలో ఫైన లియర్ బి.ఏ. చదువుతున్నారు.

మాధవి: (హరికేసి తిరిగి)నమ స్కారం.

హరి: నమస్కారం.

వామ: మా అందరి ముందూ మాట్లాడ్డానికి మీకేమైనా యిబ్బందిగా వుంటే (ఎడమవైపు చూపిస్తూ) అదుగో! ఆ హాల్లో కూర్చుని మాట్లాడుకొనవచ్చు.

మాధవి: అది ఇప్పుడుకాదు. తర్వాత (హరికేసి తిరిగి) మీరు ఉద్యోగం చేస్తున్నట్లు ఏమిటి రుజువు?

హరి: (బ్రీఫ్ కేసు తెరిచి ఒక కాగితం తీసి యిస్తూ) ఇది నా అపాయింటు మెంట్ ఆర్డరు! నాక్వాలిఫికేషన్సు, నాకు వచ్చే నెల జీతం వివరాలు అన్నీ యిందులో వున్నాయి.

మాధవి: (ఆర్డరు కాపీ తీసుకొని- స్థిమితంగా చదివి తలపైకెత్తి) ఇది అపా యింట్‌మెంట్ ఆర్డర్! మీరు యీ ఉద్యోగంలో చేరారో లేదో ఎలా తెలు స్తుంది?

హరి: (బ్రీఫ్ కేసులోంచి- మరో కాగితం తీసి యిస్తూ) మా డైరక్టరు గారు నాకు యీ పేళ ఒక రోజు సెలవు సాంక్షన్ చేసిన ఆర్డర్ యిది!

మాధవి: (చదివి తిరిగి యిచ్చి వేస్తూ) మీరు ఆంధ్రదేశం అంతా వదిలి పెట్టి- బొంబాయి వెళ్లి ఎందుకు ఉద్యోగం చేస్తున్నారు?

హరి: నా అభిరుచికి, నా క్వాలి ఫికేషన్సుకు తగిన ఉద్యోగం అక్కడే దొరికింది. అందుకే దూరమైనా అక్కడికే వెళ్లి ఉద్యోగంలో చేరాను- నేను బొంబాయిలో ఉద్యోగం చెయ్యడం మీకే మైనా అభ్యంతరమా?

మాధవి: ఉద్యోగం ఎక్కడైనా చెయ్యవచ్చు. నాకేమీ అభ్యంతరం లేదు.

హరి: మీరు యిప్పుడు కాలేజీలో చదు వుతున్నట్టు రుజువు ఏమైనా వుందా?

మాధవి: (వామనరావుతో) ఇందాక మీకు నేను యిచ్చిన సర్టిఫికేట్ వీరికి చూపించండి.

వామ: (టేబులు మీద వున్న కాగితా లలో- సర్టిఫికేట్ వెలికితీసి హరికి యిచ్చి) చదువుతున్న క్లాసు, అమ్మాయి వయసు యిందులో వున్నాయి. చూడండి.

హరి: (చూసి తిరిగి వామనరావుకు యిచ్చి- మాధవీలతతో) మీకు నచ్చిన సంబంధం దొరికితే- మధ్యలో కాలేజీ మానెయ్యడానికి మీకేమైనా అభ్యంతరం వుందా?

మాధవి: అదేమీ పెద్ద సమస్యకాదు. ఇప్పుడు ఓపెన్ యూనివర్శిటీలు వున్నాయి. కరస్పాండెన్సు కోర్సులు ఉన్నాయి. కాలే జీకి వెళ్లకుండా యింట్లోనే కూర్చుని చదువు పూర్తి చేసుకోవచ్చు.

హరి: మీకు అన్ని విధాలా నచ్చిన సంబంధం వచ్చినప్పుడు- ఏ మాత్రం ఆలస్యం లేకుండా- వెంటనే పెళ్లి చేసు కోడానికి మీకేమైనా అభ్యంతరం వుందా!

మాధవి: అది కూడా పెద్ద సమ స్యకాదు-. ముందు నాకు నచ్చాలి. నేను పెట్టిన షరతులకు ఒప్పుకోవాలి.

వామ: (కలగచేసుకొని) మాధవీల తగారూ! వరుడు గ్రాడ్యుయేట్ కావా లన్నారు. ఈయన పోస్టు గ్రాడ్యుయేట్! తర్వాత రెండు వేల రూపాయలు జీతం వచ్చే ఉద్యోగం వుండాలన్నారు. వీరు నెలకు మూడు వేలు వచ్చే ఉద్యోగం చేస్తున్నారు.

మాధవి: మీరు ముఖ్యమైన షరతు విడిచి పెట్టేశారు.

హరి: ఆ ముఖ్యమైన షరతు ఏమిటో నాకు చెప్పండి.

మాధవి: నేను కట్నం యివ్వను.

హరి: నేను కట్నం అడగలేదు. అసలు నాకా ఆలోచనే లేదు.

మాధవి: కట్నం లేకుండా పెళ్లి చేసుకొని- గొప్ప త్యాగం చేశానని- ఆ తర్వాత ఫోజు పెట్టకూడదు.

హరి: ఆ షరతుకు నేను ఒప్పుకుం టున్నాను.

వామ: మీ యిద్దరి షరతులూ చాలా వరకూ సరిపోయాయి.

గణ: మీరు వచ్చిన వేళా విశేషం! అది ముహూర్త బలం?

వామ: ముఖ్యమైన షరతులు కుది రాయి కనక మీరిద్దరూ- ఒక నిర్ణయానికి వచ్చే ముందు- ఆ హాల్లో కూర్చుని- నిదా నంగా, స్థిమితంగా అన్ని విషయాలూ మాట్లాడుకోవడం మంచిది.

హరి: (మాధవి కేసి తిరిగి) ఏమం టారు?

మాధవి: పదండి.

(ఇద్దరూ ఎడమవైపు హాల్లోకి వెళ తారు).

అరుణోదయం

ఉదయానికి హృదయం
భానుమూర్తి సాక్షాత్కారం
షవళించే లోకం కళ్లకు
ఉదయం అవుతున్నా చకటిమయం
ఎవరూ లేవలేదని ఆవేశం
జనాన్ని లేపుదామని ఉద్రేకం
అరచింది బిగ్గరగా
'కొక్కొరుకో క బదులు "రొప్పురొరొ"యని
ప్రజలింకా లేవలేదు అది ఏదో వింత పిట్ట విశేషమని
పెరుగుతున్నాడు సూరీడు మరింత వెలుగులోకి
ఏ వేళా విశేషమో లేచా నా పేటకు మున్ముందుగా
కోడినడిగాను అలా అరిచావేమని?
సజ్జలందు కల్తీ జరిగి అది స్వీకరించిన
నాకు 'రొప్పురొరో' రాక కొక్కొరుకో వస్తుందా అని
సమాదానమిచ్చింది'
భళ్ళున నాలో దీనమనే అరుణజ్యోతి వెల్గింది-

\- మాచనవఝుల సోమన్నకవి

పాండు: (ఇదంతా శ్రద్ధగా గమనిస్తూ- వాళ్ళిద్దరూ లోపలికి వెళ్ళగానే కుతూహలంతో) ఇది మంచి సస్పెన్సు నవల లాగా వుంది సార్. కథమలుపు తిరిగింది. ఇప్పుడేం జరుగుతుందో చూడాలి.

వామ: ఏం జరుగుతుందో తర్వాత చూద్దువుకాని- ముందు నువ్వు పైకి వెళ్లి కూర్చో! (పాండు కుడివైపు వెళ్లిపోతాడు.)

గణ: వాళ్ళిద్దరూ పెళ్లికి ఒప్పుకుంటే మనకి ఫీజు ఎంత వస్తుంది?

వామ: వెయ్యి రూపాయలు! కానీ- యీ పెళ్లికొడుకు ధోరణి చూస్తుంటే- నాకేదో అనుమానంగా వుంది.

గణ: లేనిపోని అనుమానాలు పెట్టుకొని- వెయ్యి రూపాయల ఆదాయం పోగొట్టుకోవద్దు.

వామ: ఆదాయం కంటే ముఖ్యం మన సంస్థ పరపతి!

గణ: ఇప్పుడు నీకొచ్చిన అనుమానం ఏమిటి!

వామ: అతను తొందరపడి- మనల్ని తొందరపెట్టి- ఒక పూటలో పెళ్లి చేసుకొని- అందులోనూ పెళ్లికూతుర్ని బొంబాయి తీసుకువెళ్లడంలో దగా ఏమైనా వుందా.....

గణ: అని నీ అనుమానం! అంతేనా? ప్రతి వ్యవహారం రాకెట్ స్పీడులో జరుగుతున్న కాలం యిది! ఫాస్టు ఫుడ్స్, ఇన్‌స్టాంట్ కాఫీలు- తినే తిళ్లు- తాగే పానీయాలు క్షణాల మీద తయారైపోతున్న రోజులివి- పెళ్లిళ్లు కూడా క్షణాల మీద జరిగి పోవడంలో వింత ఏమీ లేదు.

వామ: అనుమానం తీర్చుకోడం మంచిది. (ఎడమవైపు తిరిగి) హరికృష్ణగారూ!

హరి: (ఎడమవైపు నుంచి వస్తాడు. అతని చేతిలో లెటర్‌పాడ్, కలం వుంటాయి) ఏమిటి? ఏమైనా సందేహం వచ్చిందా? అడగండి!

మాధవి: (తొందరగా వచ్చి) ముందు హోమీ పత్రం పూర్తిచేసి- సంతకం పెట్టి నాకు యివ్వండి. తర్వాత సందేహాలు- సమాధానాలు తీరికగా చూసుకోవచ్చు.

వామ: ఏమీ లేదు. చిన్న మాట!- మాధవీలతగారూ! మీరు కూడా వినడం మంచిది.

మాధవి: చెప్పండి. నాకేం తొంద

రలేదు. ఆయనే తొందరపడుతున్నారు.

వామ: హరికృష్ణగారూ! అనుమానిస్తున్నామని అనుకోకపోతే- చిన్న సంగతి.

హరి: చెప్పండి! ఫర్వాలేదు! అనుమానాలు తీర్చుకోడంలో తప్పులేదు.

వామ: మీ స్వంత వూరు ఏమిటో- మీ బంధువులెవరో- మీ వివరాలు మరి కొన్ని కావాలి- మీకు యీ వూళ్లో ఎవరైనా బంధువులుంటే వారిలో ఒకరి పేరు చెప్పండి-

హరి: యూనివర్శిటీ ప్రొఫెసర్ రంగనాథరావుగారు నాకు చాలా దగ్గర బంధువు. నా గురించి మీరు ఆయన్ని అడిగి వివరాలు తెలుసుకోవచ్చు- 'ఫోన్'

చెయ్యమంటారా?

మాధవి: రంగనాథరావుగారు నాకు బాగా తెలుసు. వారికి అన్నదమ్ములెందరో చెప్పండి?

హరి: ఆయనకి ఒక్కడే తమ్ముడు వున్నాడు.

మాధవి: ఆయన పేరేమిటి? ఆయన యిప్పుడేం చేస్తున్నారు!

హరి: ఆయన పేరు రవీంద్రనాథ్! ఇప్పుడాయన మన దేశంలో లేరు. అమెరికాలో వుంటున్నారు.

మాధవి: వామనరావుగారూ! ఈయన చెప్పింది కరక్టే! ఈయన్ని మనం నమ్మవచ్చు. (హరితో) రండి హరికృష్ణగారూ! ముందు మీ హోమీ పత్రం పూర్తి చెయ్యండి.

(మాధవి, హరికృష్ణ తిరిగి ఎడమవైపు వెళ్ళిపోతారు)

వామ: (ఒక కాగితం తీసి- చకచకా నాలుగు వాక్యాలు రాసి) పాండూ!

పాండు: (కుడి వైపు నుంచి వస్తాడు. చేతిలో చిన్న సైజు డిటెక్టివ్ నవల వుంటుంది) సార్!

వామ: (ఉత్తరం మడతపెట్టి యిస్తూ) అర్జంటుగా సైకిలు మీద వెళ్లి - యీ ఉత్తరం రంగనాథరావుగారికి యిచ్చి - ఆయన దగ్గర్నుంచి జవాబు పట్టుకురా!

పాండు: (నవల మడచి పంట్లాం జేబులో పెట్టుకొని - ఉత్తరం తీసుకొని) వారి యిల్లు ఎక్కడండి?

వామ: ఎడ్రస్ స్పష్టంగా రాశాను. ఆ వీధిలోకి వెళ్ళి ప్రొఫెసర్ రంగనాథరావుగారి యిల్లంటే ఎవరైనా చెబుతారు. ఆలస్యం చెయ్యకు అర్జంటుగా తిరిగిరా! మనకింకా చాలా పనులున్నాయి.

పాండు: (ఎడ్రస్ చదివి చూసి) అలాగే నండి. (ఎడమ వైపు వెళ్లిపోతాడు)

వామ: వ్యవహారం సక్రమంగా జరిగితే యివేళ మన ఆదాయం పన్నెండు వందల రూపాయలు.

గణ: ఇంకా నీ సందేహం తీరలేదన్నమాట!

వామ: రంగనాథరావుగారి దగ్గర్నుంచి జవాబు వస్తే తీరిపోయినట్టే!

గణ: ఆ అమ్మాయి తెలివి తక్కువ పిల్లేమీ కాదు దగా పడడానికి ఆ కుర్రాడికంటే ఆ పిల్లే నాలుగాకులు ఎక్కువ చదివినట్టు కనిపిస్తోంది. తన మంచిచెడ్డలు తను చూసుకోగలదు.

(హరికృష్ణ, మాధవీలత యిద్దరూ మాట్లాడుకుంటూ లోపలి నుంచి వస్తారు.)

హరి: నేను తొందరపడుతున్నానని - మీరు షరతులు పెంచడం బాగాలేదు.

మాధవి: షరతులు రాతపూర్వకంగా వుండడం నాకేకాదు - మీకూ మంచిదే! (తన చేతిలో వున్న కాగితం యిచ్చి) ఈ హోమీ పత్రం మరొక కాపీ రాసి వీరికి యివ్వండి. వీరి దగ్గర కూడా ఒక కాపీ వుండడం మంచిది.

హరి: అదంతా తిరిగి కాపీ రాస్తూ కూర్చోడానికి నాకు టైంచాలదు. నాలుగు రోజులు పోయిన తర్వాత మీరు జెరాక్స్

"మదిలోని సొద"

నింగిలో వేలాడకూ
నిలువుదోపిడీ చేయకూ
శృంగభంగం కల్గినప్పుడు
రంగురంగులు మారినప్పుడు
దేశ సంపద తరిగినప్పుడు
దివ్యతేజము వలయునిప్పుడు
లోని మమతలు కొంచినావా?
లేని సమతలు పెంచినావా?
ఎందుకయ్యా పటాటోపం
ఎవరి కోసం ఆర్భాటం
మార్పు సహజం కానెకాదా?
తీర్పు చెప్పిన పోనెపోదా?
లోని వింతలు తెలుసుకో
కాని సంతలు మానుకో

కోరితెచ్చిన కష్టములకు
తీరుపుండదు నష్టములకు
పోరునష్టం పొందు లాభం
కోరుకుంటే కోటివరుసలు
లోకమంత యింతెగాదా
పోకడలు పోనే లేదా?
ఒక్కమాటే చెప్పుతాను
దిక్కులెంక చూడబోకు
మక్కువున్న మానవునకే
దక్కు సంపదలన్ని తుదకు
మనసు నుండి మాటవచ్చె
కనులు విచ్చిన కాంతి తెచ్చె

—కోగంటి గోపాలకృష్ణయ్య

కాపీ తీయించి వీరికి పోస్టులో పంపండి. (హోమీ పత్రం తిరిగి యిచ్చివేస్తూ) ఇది జాగర్త చెయ్యండి.

మాధవి: (హోమీపత్రం మడచి హాండ్ బేగ్‌లో పెట్టి) మేనేజరుగారూ! మీరు చూపించిన సంబంధం నిశ్చయమ య్యింది. మీ ఫీజు ఎంతో చెప్పండి.

వామ: మీరిద్దరూ చెరో ఐదువందలూ యివ్వాలి. ఇదికాక పెళ్లి ఖర్చులు - అంటే - పురోహితుడి ఖర్చూ వగైరా అదనం!

హరి: మీ పురోహితుడిప్పుడు వెంటనే రాగలడా?

వామ: చెప్పలేం! ప్రయత్నించాలి.

హరి: మీకు అలాంటి శ్రమ అవసరం లేదు. అన్ని ఏర్పాట్లూ మేం స్వయంగా చేసుకుంటాం - ఈ సరికి నా స్నేహితులు పెళ్లి జరగవలసిన గుడిని, పురోహితుణ్ణి నిశ్చయించి వుంటారు. - మీరు మాకు మ్యారేజ్ సర్టిఫికేట్ యిస్తే చాలు! నేను చేస్తున్న ఉద్యోగానికి మ్యారేజి అలవెన్స్ వుంది. ఆ అలవెన్సు తీసుకోడానికి సర్టిఫికేట్ కావాలి. - మీ సంస్థ తరపున యివేళ మేం యిద్దరం వివాహం చేసుకున్నట్టు సర్టిఫికేట్ యివ్వండి.

వామ: పెళ్లికాకుండా ముందే సర్టిఫికేట్ యిమ్మంటారా?

హరి: మీకు నా మీద నమ్మకం లేకపోతే ఒక పని చెయ్యండి.

వామ: ఏమిటది?

హరి: మీరు సర్టిఫికేట్ రాసి

సమరంలో సల్లాపం

సంతకం పెట్టి (గణపతిరావును చూపిస్తూ) మీ అసిస్టెంటుగారి చేతికి యివ్వండి. వీరు మాకూడా వచ్చి - పెళ్లి పూర్తయ్యే వరకూ వుండి - ఆ తర్వాతే ఆ సర్టిఫికేట్ మాకు యిస్తారు.

గణ: వామనరావు! ఫర్వాలేదు. ఆ సర్టిఫికేట్ ఏదో రాసి నాకియ్యి. నేను వీరితో వెళ్ళి పెళ్ళయిన తర్వాతే యిస్తాను.

వామ: సరే! మీరు ఫీజు యిస్తారా?

మాధవి: నా దగ్గర డబ్బు చాలదు. నా ఫీజు కూడా ఆయనే యిస్తారు.

హరి: (బ్రీఫ్‌కేసు తెరిచి - పది రూపాయల నోట్లకట్ట ఒకటి తీసి) మా యిద్దరి ఫీజూ వెయ్యి రూపాయలు! (యిస్తాడు)

వామ: (డబ్బు తీసుకొని - సర్టిఫికేట్ రాస్తూ) హరిగారూ! మీ తండ్రిగారి పేరు చెప్పండి.

హరి: వెంకటపతిగారు.

వామ: మాధవీలత గారూ! మీ తండ్రిగారి పేరు?

మాధవి: జగన్నాధరావుగారు!

వామ: మీరిద్దరూ యీ రిజిస్టరులో సంతకాలు పెట్టండి. (రిజిస్టరులో ఇద్దరూ సంతకాలు చేస్తారు. సర్టిఫికేట్ ఫారం నింపి సంతకం పెట్టి గణపతి రావుకు యిచ్చి - అతనితో) జాగర్త! బాధ్యత యికనీదే!

హరి: (తొందరపెడుతూ) గణపతి రావుగారూ! పదండి! కారులో కూర్చోండి. (అడుగు ముందుకు వేసి - వెనక్కి తిరిగి) మాధవీలతగారూ! ఏమిటి ఆలస్యం?

మాధవి: వస్తున్నాను. (వామనరావుతో) మేనేజరుగారూ! అన్ని వివరాలతో నా, థాంక్స్ మీకు పోస్టులో పంపుతాను. సెలవు.

వామ: శుభం. వెళ్లిరండి.

(గణపతిరావు, హరికృష్ణ, మాధవీలత కుడివైపు వెళ్లిపోతారు. కారు స్టార్టు అయి వెళుతున్న చప్పుడు వినిపిస్తుంది. - వామనరావు ఆ రోజు వచ్చిన పన్నెండు వందల రూపాయల ఆదాయం లెక్క పెట్టుకొని టేబులు సొరుగులో నోట్లు పెడతాడు. ఆ సమయంలో ఆయాసపడుతూ పాండు వస్తాడు.)

పాండు: (వగర్చుకుంటూ) కొంప మునిగిపోయింది సార్!

వామ: (భయంతో) ఏమిటి? ఏం జరిగింది?

పాండు: (ఇంకా ఆయాసపడుతూ) ఆగండి సార్! ఇంకా నా గుండెలు కొట్టుకుంటూనే వున్నాయి.

వామ: త్వరగా చెప్పరా బాబూ! ఆ హరికృష్ణ ఏమైనా దగా మనిషా?

పాండు: దగా మనిషి కాదండి. వాళ్ళ మనిషే!

వామ: మరి అనవసరంగా గాభరా పెడతావెందుకు?

పాండు: గాభరా కాకపోతే మరేమిటండీ? వాళ్ళు నన్ను తన్నబోయారు.

వామ: ఎందుకు?

పాండు: మీరు ఆ ఉత్తరంలో పెళ్ళికూతురి పేరూ, పెళ్ళి కూతురి తండ్రి పేరూ రాశారా?

వామ: అవును. రాశాను.

పాండు: అదే యిప్పుడు కొంప ముంచింది!

వామ: నీ వెధవ సస్పెన్సు కట్టిపెట్టి అసలు జరిగిందేమిటో చెప్పు!

పాండు: హరికృష్ణగారు రహస్యంగా పెళ్లి చేసుకుంటున్నట్టు - వారికి నిన్న సాయంత్రం తెలిసిందటండీ! కానీ పెళ్ళికూతురెవరో పెళ్ళి ఎక్కడ జరుగుతుందో వాళ్ళకు తెలియదటండీ ఈ పెళ్ళి ఎక్కడ జరుగుతున్నా - నిముషాల మీద పెళ్ళి అవు చేయించడానికి కొందరు అక్కడ కర్రలు పట్టుకొని కూర్చున్నారు. మరి కొందరు వూరంతా వెతుకుతున్నారు - అలాంటి కొంపలు మునిగిపోతున్న సమ

యంలో మీరు నన్ను అక్కడికి పంపారు.

వామ: పంపితే యిప్పుడేమయ్యింది?

పాండు: ... ందంటారేమిటి? నాకు చావు దెబ్బలు ... అందులో ఒకాయన మీ ఉత్తరం చూడగానే అగ్గిమీద గుగ్గిలం అయిపోయాడు. నన్ను కొట్టెయ్యడానికి కర్రెత్తగానే - ప్రొఫెసరుగారు అపు చేశారు. "వీణ్ణి కొట్టడం తప్పు! ముందు వెళ్ళండి. పెళ్ళి ఎక్కడ జరుగుతుందో తెలుసుకోండి. పెళ్ళి అపు చెయ్యండి" అన్నారు. - దాన్తో ఆయన కర్ర దించి గుడ్లురిమి చేసి "పెళ్ళి ఎక్కడరా జరుగుతోంది?" అని అడిగారు. "నాకు తెలియదు్సార్!" అని చెప్పాను. తెలుసుకోడం కోసం వాళ్ళంతా కర్రలు పట్టుకొని యిక్కడికి వస్తున్నారు. మనం ఆఫీసుకి తాళం వేసి పారిపోవడం మంచిదిసార్!

వామ: వాళ్ళకంత కోపం రావడానికి కారణం ఏమిటి? పెద్దవాళ్ళకు చెప్పకుండా పెళ్ళి చేసుకుంటున్నారనా? రావలసిన కట్నం సొమ్ము పోయిందనా?

పాండు: అదేమీ కాదు్సార్! పెళ్ళికొడుకుదీ - పెళ్ళికూతురుదీ ఒక వూరే అని చెప్పుకుంటున్నారండి. ఆ వూరు పేరు కూడా చెప్పారండి నాకు జ్ఞాపకం లేదు - పదేళ్ళ క్రితం పెళ్ళి కొడుకు మేనమామని పెళ్ళి కూతురి చిన్నాన్న మర్డర్ చేశాడటండి! ఆ తర్వాత వాళ్ళ చిన్నాన్నని వీళ్ళ బావమరిది ఖూనీ చేశాడటండీ! అప్పటి నుంచి యిప్పటి వరకూ - అవతల పార్టీ వాళ్ళు ఎనిమిది హత్యలూ, ఇవతల పార్టీ వాళ్ళు పది ఖూనీలూ చేశారంటండీ. పదేళ్ళ నుంచి ఆగకుండా రెండు కుటుంబాల మధ్యా ఖూనీలూ, దొమ్మీ కేసులూ జరుగుతూనే వున్నాయటండీ! ఇప్పుడు వాళ్ళ హిట్ లిస్టులో పెళ్ళి కూతురి తండ్రి పేరూ, వీళ్ల హిట్ లిస్టులో పెళ్లి కొడుకు తండ్రి పేరూ వున్నాయటండీ! అలాంటి బద్ధ శత్రువులిద్దర్నీ మీరు వియ్యంకుల్ని చేస్తే వూరుకుంటారా సార్! - అరుగో సార్! - లోపలికి వచ్చేస్తున్నారు.

(అవతల కలకలం వినిపిస్తుంది. - "ఇదే! ఇదే! ఈ యిల్లే!" - "అందరూ లోపలికి రావద్దు. మీరు యిక్కడ నిలబడండి." - మాటలు వినిపిస్తాయి. లోపలికి వెంకటపతి వస్తాడు. వయసు 50. లాల్చి, పంచె, చేతికి ఉంగరాలు - ధనవంతుడని తెలుస్తుంది.)

వెంకటపతి: (పాండుకేసి తిరిగి) ఏరా! మీ మేనేజరుగారన్నావు. ఎవరు?

వామ: నేనేనండి!

వెంకట: నా కొడుక్కి పెళ్ళి చేసే హక్కు నీకెవడిచ్చాడు?

వామ: వెంకటపతిగారు తమరేనా?

వెంకట: నాకు చెప్పకుండా, నేను ఒప్పుకోకుండా నా కొడుక్కి పెళ్లి చెయ్యడానికి నువ్వెవడవు?

వామ: పెళ్ళి కొడుకు, పెళ్ళి కూతురూ యిద్దరూ ఒప్పుకున్నారు. వాళ్ళు మైనర్లు కాదు.

వెంకట: పెద్దవాళ్ళకు చెప్పవలసిన పూచీ నీకు లేదా? పెళ్ళి అయిన తర్వాత వచ్చే లావాదేవీలు నేను భరిస్తానా? నువ్వు భరిస్తావా? - అందులోనూ నా స్వంత తమ్ముణ్ణి ఎవడైతే చంపాడో - వాడి కూతురికి నా కొడుకునిచ్చి పెళ్ళి చేస్తావా?

వామ: ఆ అబ్బాయి ఎవరో, ఆ అమ్మాయి ఎవరో మాకు అసలు తెలియదండి. ఎంక్వయిరీ చెయ్యడానికి కూడా మీ



హరికృష్ణగారు మాకు అవకాశం ఇవ్వలేదు. మీరు ఒక ఐదు నిముషాలు కూర్చుంటే జరిగిన సంగతంతా వివరంగా మీకు చెబుతాను.

వెంకటటు: ఒక్క క్షణం కూడా కూర్చోను! ముందు పెళ్ళి అవు చెయ్యాలి! - చెప్పు! పెళ్ళి ఎక్కడ జరిపిస్తున్నావు?

రాము: మేం జరిపించడంలేదండి. - వీళ్ళే ఒక గుడిలో వాళ్ళే జరిపించుకుంటామన్నారు.

వెంకటటు: ఏ గుడి?

రాము: గుడి పేరు చెప్పలేదండి!

వెంకటటు: పలుగుర్ని నాలుగు మూలలకీ పంపించి - ఊళ్ళో వున్న దేవాలయాలన్నీ వెతికించి - వాళ్ళని పట్టుకుని ఈడ్చుకువచ్చి - వాళ్ళ సంగతి మీ సంగతి ఇక్కడే తేల్చేస్తాను. (అవతలకు వెళ్ళిపోయి - తన మనుషులతో) అర్జంటుగా నాలుగు టాక్సీలు పిలుచుకురండిరా! పదండి!

(కేకలు వేస్తూ వెంకటపతి కుర్చీలో వెళ్ళిపోతాడు)

రాము: హరికృష్ణ ఎందుకు ఇలాగ చేశాడో ఆశ్చర్యంగా వుంది.

[illegible]

పొందు: ఇందులో ఇంకా ఏదో రహస్యం వుంది సార్!

రాము: అన్నీ సంగతులూ తెలుసు కాని వాళ్ళు అన్నదమ్ములైనా వచ్చే - ఇలాగ రహస్యం అంటావేమిటిరా?

పొందు: పెద్దవాళ్ళ మధ్య వున్న విరోధం - పెళ్ళి కొడుక్కీ, పెళ్ళి కూతురికీ తెలియదేమో!

రాము: ఇద్దరిదీ ఒకే ఊరు అయినప్పుడు తెలియకుండా ఎలా వుంటుంది?

పొందు: పెళ్ళి కొడుకు, పెళ్ళి కూతురూ చిన్నప్పటి నుంచీ ఈ ఊళ్ళోనే వున్నారటండీ! కొన్నేళ్ళు నుంచి కలిసే రాకా - ఇక్కడే - ఒకే మూలా వుండి - చదువుకొని - పెరిగి పెద్ద వాళ్ళయ్యారని - అసలు వాళ్ళిద్దరికీ పరిచయమే లేదని - మనమే వాళ్ళిద్దర్నీ ఒకరికొకర్ని పరిచయం చేసి - ఇలా పెళ్ళి జరిపించేస్తున్నాము - వాళ్ళు ఇల్లుగుద్ది చెబుతున్నారండి.

రాము: మరి మధ్యేం చెప్పావు?

పొందు: మేమే పరిచయం చేశాం. వారికే కాదు. అలాంటి వారికెందరికో మేం పరిచయం చేశాం. ఇంకా పరిచయం చేస్తూనే వున్నాం. అసలు మా వృత్తి అదే సార్! అది చెప్పొచ్చండి.


రాము : కొంపముంచావు. ఇలాగ ఎందుకు చెప్పావురా?

పొందు : మరి అబద్ధం ఎలాగ చెప్పమంటారు సార్! మనం ఇప్పటికి చాలా పెళ్ళిళ్ళు చేయించాం. కాని మనకింత వరకా-ఇలాంటి స్టంట్ కేసు తగల్లేదు. (క్షణం ఆగి) సార్! ఇప్పుడు మరొక పెద్ద ప్రమాదం వుంది సార్!

రాము : ఏమిటది?

పొందు : ఇప్పుడు మనమీదికి మగ పెళ్ళివాళ్ళు యుద్ధానికి వచ్చారు. ఈ కబురందగానే ఆడపెళ్ళివాళ్ళు వస్తారు. వాళ్ళ మీద తర్కొట్టకుండా వాడేమన్ చెప్పారు. పెళ్ళి కర్రలు పట్టుకువచ్చారు. కాని వాళ్ళు కత్తులు తెచ్చే ప్రమాదం వుంది. - ఇప్పుడైనా లేదండి సార్! వాళ్ళు వచ్చే లోపున మనం ఇక్కడికి తాళం వేసుకొని వెళ్ళిపోదాం.

రాము : గండికోరావును ప్రమాదంలో పడితే-మనం పారిపోదాము





టావా?- అతన్నిరానియ్!

పాండు : (కుడివైపు చూస్తూ) అరుగో! సాగ్! ఆయన కూడా వచ్చేస్తున్నారు. ఇక మీదే ఆలస్యం!

(గణపతిరావు కుడివైపు నుంచి ఉత్సాహంతో వస్తాడు.)

గణ : (లోపలికి వస్తూనే) వామనరావూ! అంతా దివ్యంగా జరిగిపోయిందిరా!

వామ : పెళ్లి జరిగిపోయింతా?

గణ : జరగడంలో మామూలుగా జరగలేదు. తక్కువ సమయంలో అంత గొప్పగా ఎలా జరిగిందో నాకు ఆశ్చర్యంగా వుంది.

వామ : ఏ గుళ్ళో జరిగింది?

గణ : గుళ్ళోకాదు. అదేదో కల్యాణ మండపంలో జరిగింది. మేం కారులో వెళ్లేసరికి-అక్కడ దాదాపు వందమంది మా కోసం ఎదురు చూస్తున్నారు. వాళ్లలో ఆడపిల్లలు కూడా వున్నారు. వాళ్లు వీళ్లకు స్నేహితులో, బంధువులో తెలియదు. మేం కారు దిగగానే అన్ని పనులూ చకచకా జరిగిపోయాయి.

వామ : పెళ్లి ఆపు చెయ్యడానికి అక్కడి కెవరూ రాలేదా?

గణ : ఎవరూ రాలేదు-మంగళ సూత్రం కట్టడం, దండలు మార్చుకోడం అన్నీ నిముషాల మీద జరిగిపోయాయి-పెళ్లి అవ్వగానే పెళ్లి కొడుక్కి మేరేజీ సర్టిఫికేట్ యిచ్చేశాను. నీకు యిమ్మని ఒక ఉత్తరం, ఒక స్వీట్ల పేకెట్టూ యిచ్చారు. ఇదిగో! తీసుకో!

(పేకెట్ టేబులుమీద పెట్టి-కవరు అతని చేతికి యిస్తాడు.)

వామ : (కవరు చింపి-ఉత్తరం చదువుతాడు.)


శ్రీ వామనరావుగారికి, నమస్కారం!

మీరు అనుకుంటున్నట్టు మేం ఘుద్దరం అపరిచితులం కాము. ఘోరంగా ఒకర్ని ఒకరు చంపుకుంటున్న రెండు కుటుంబాలలోంచి మేం యిద్దరం వచ్చాం. మా పెళ్లికి ఏ పరిస్థితులలోనూ మా పెద్దవాళ్లు ఒప్పుకోరు. ఒక వేళ రహస్యంగా మేం పెళ్లి చేసుకున్నా-మా పెద్దవాళ్లు మమ్మల్ని పట్టుకొని- చిత్రహింసలకు గురిచేసి-మా పెళ్లి బలవంతంగా రద్దుచేసే ప్రమాదం వుంది. - అందుకే ముందు జాగర్త కోసం-మీ మేరేజీ బ్యూరో ద్వారా మేం పెళ్లి చేసుకున్నట్టు మీ దగ్గర నుంచి సర్టిఫికేట్ తీసుకున్నాం. మీ ప్రతినిధి సమక్షంలో పెళ్లి చేసుకున్నాం.- మా స్వంత పూచీమీద-మేంయిద్దరం యిష్టపడి యీ వివాహం చేసుకున్నాం. ఇందులో యితరుల ప్రోత్సాహంకాని, బలవంతం కానీ లేవు. ఈ పెళ్లి ద్వారా కలిగే పరిణామాలన్నిటికీ మేం యిద్దరం పూర్తి బాధ్యత వహిస్తున్నాం. మరొక గంటలో మేం బొంబాయి వెళ్లిపోతున్నాం. ఇక మా పెద్దలు మా యిద్దర్నీ ఏమీ చెయ్యలేరు. -కానీ దౌర్జన్య కాండకు అలవాటుపడ్డ మా ఉభయుల పెద్దలూ మిమ్మల్ని యిబ్బంది పెట్టే ప్రమాదం వుంది. అందుకే యీ ఉత్తరం రాస్తున్నాం. మిమ్మల్ని మా పెద్దలు నిలదీసినప్పుడు యీ ఉత్తరం చూపించండి.-ఇప్పటికైనా దారి మార్చుకొని-పనికిమాలిన తగువులతో కాలం వృధా చెయ్యవద్దని చెప్పండి.- రెండు కుటుంభాల మధ్య వీధి పోరాటాలు ఆగిపోయి-సత్సంబంధాలు ఏర్పడే వరకూ- మేం తిరిగి రామని-మా యిళ్ల గడపలు తొక్కమని చెప్పండి. - సెలవు.

మాధవీలత
హరికృష్ణ.



లవ్ గేమ్



చల్లా సుబ్రహ్మణ్యం

(గత సంచిక తరువాయి)

కామేష్ రెండు చేతులో్తు ముఖం కప్పుకుని ఏడు స్తు్నాడు.

నవ్య అతన్నే చూసో్తుంది

ఆమె మనస్సు కల్లోల సాగరమే అయింది.

వేయి తుఫానుల ప్రభంజనం ఆమె గుండెల్లో రేగుతోంది.

తన మొండితనం- 'నిజానిజాలు తెలుసుకోకుండా ఓ మనిషిని అవమానించడం దారుణం' అన్న స్వాగత్ మాటలు...

తన తప్పేవిటో తెలుసుకుని-

అతన్నెంత చిత్రవధకు గురి చేసిందో అర్థమై-

కన్నీరు కూడా కరువై....

అలాగే చూసో్తుంది

"నీకూ బావగారికీ మధ్య కలతలు సృష్టించిన సుధ మరణం గురించి పూర్తి వివరాలు సేకరించానక్కా. కామేష్ దీనికంతటికీ కారకుడని తెలుసు కున్నాను. అయితే అతన్ని పట్టుకోవడమే కాస్త ఆలస్యమైంది-" చెప్పాడు సూర్యం.

సావిత్రి- మీనాక్షి- వగైరాలంతా దిమ్మెర పోయి- ఆశ్చర్యంతో చూస్తు్నారు.

నవ్య ఆలోచిసో్తుంది,

ఆమె మనస్సులో పేరుకుపోయిన స్తబ్దతలో చిన్న కుదుపు- ఆమె గుండె గదుల్లో ఆవరించిన శూన్యంలో ఏదో చిన్న వెలుగు- ఆమె నిస్తేజమైన చూపుల్లో ఓ చైతన్య కిరణం- హఠాత్తుగా సుడిగాలిలా ఆమెను చుట్టేసి- ఆమెను నిలువునా వణికింప చేసిందో శోక కెరటం-

అంతే- సోఫాలో కూలబడి- వెక్కి వెక్కి ఏడుసో్తుందామె.

తృప్తిగా నిట్టూర్చాడు సూర్యం.

కామేష్ వెళ్ళిపోయాడు.

శ్రీమతి నవ్య పక్కనే కూర్చుని- ఆమె తల మీద చెయ్యేసి ఓదారుసో్తుంది.

సరిగ్గా అప్పుడు-

మేడ మీద నుంచి సూట్‌కేస్ పట్టుకుని దిగాడు స్వాగత్. అంతా అతన్ని ఆశ్చర్యంగా చూస్తు్నారు.

అతనెవరితోనూ మాట్లాడలేదు- అందర్నీ చూశాడు.

ఏడుస్తు్న నవ్యను కూడా చూశాడు. దోర్ దగ్గరకొచ్చి వెనక్కి తిరిగి చూశాడు.

నవ్య అప్పుడే అతన్ని చూసింది.

ఇద్దరి చూపులూ క్షణంలో సగం సేపు కలుసుకున్నాయి స్వాగత్ తల తిప్పుకుని- విసురుగా వెళ్ళి కారులో కూర్చుని- స్టార్ట్ చేసి వేగంగా వెళ్ళిపోయాడు

"ఎక్కడికెళ్తు్నాడు?" ఆశ్చర్యం మంచి తేరుకుని అడిగింది సావిత్రి అందరూ ముఖాలు చూసుకున్నారు.

నవ్య ఏదో అర్థమైన దానిలా చివాలున లేచి రివ్వున మేడ మీద కెళ్ళింది. అక్కడ అతని గది తలుపులు తీసి వున్నాయి. వేగంగా- అదురుతున్న గుండెతో లోపలికెళ్ళింది.

అక్కడ-

టేబుల్ మీద- పేపర్ వెయిట్ కింద- గులాబీ రంగు కాయితం గాలికి రెపరెపలాడుతోంది తటాలున వెళ్ళి అందుకుంది నవ్య-

"నవ్యా....

భార్యాభర్తల మధ్య అవగాహననేది మనస్సుల మీద ఆధారపడి వుంటుందని నా నమ్మకం. వారి మధ్య కావాల్సింది నిజాయితీ- ఒకరి మీద ఒకరికి విశ్వాసం- అది కరువైనప్పుడు అది దాంపత్యం అనిపించుకోదు.

ఇప్పటికయినా నిజానిజాలు నీకు తెలిసే వుంటాయని నా నమ్మకం. నేనింత కాలం పోరాడిందీ- కష్టపడిందీ- నిన్ను నమ్మించాలనీ లేక నీ ముందు నా నిజాయితీని నిరూపించుకోవాలనీ కాదు. అదే ఏ స్నేహితుడో- ఇంకెవరో అయితే కేవలం నేను నిర్దోషినని నిరూపించు కోడానికి ఇంత కష్టపడే వాడినేమో-

<u>ఇంతవరకూసాగిన కథ-**24** :</u> నవ్య తనను వ్యతిరేకిస్తున్నప్పటికీ ఆమెను శైలజ హత్య కేసు నుంచి విడిపించేందుకు స్వాగత్ ప్రయత్నిస్తుంటాడు. అందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వాగత్‌కు సలహాలిస్తాడు. శైలజను గురించిన వివరాలు తెలుసుకుంటుండగా స్వాగత్ పి.ఆర్.ఒ. పవన్ కుమార్ హత్యకు గురవుతాడు. ఇన్నాళ్లూ నవ్యలో విషబీజాలు నాటిన భాగ్యరాజ్ బండారాన్ని శ్రీమతిగా నటిస్తున్న స్వాగత్ మరదలు వల్లవి బయటపెడుతుంది. భాగ్యరాజ్ - భార్గవి నాటకానికి తెరపడి జైలుపాలవుతారు.


కానీ- అనుమానించే భార్యకు- భర్త నేను నిర్దోషినని నిరూపించుకోవడాన్ని మించిన నికృష్టమైన చర్య ఇంకొకటి లేదని నా ఉద్దేశం ఇద్దరి మధ్య ఆ అవగాహన లోపించినప్పుడు- ఆ నిజాయితీ కరువైనప్పుడు రుజువులతో సాక్ష్యాలతో సంసారం ఈదడం కంటే దారుణమైంది మరొకటి లేదు.

కానీ- నేనెందుకు కష్టపడ్డానో తెలుసా?

అగ్నిసాక్షిగా- వేదమంత్రాల ఘోషతో నీ మెడలో మూడు ముళ్ళు వేసినందుకు! అది నేను పంతంతో- పందెంతో వేయలేదనీ- నిజాయితీగా- నా జీవితంలోకి మనసా వాచా కర్మల నిన్ను ఆహ్వానించే ఏడడుగులు నీతో నడిచాననీ నిరూపించుకోవడానికేసుమా!

అందుకే 'మిస్' నవ్వా

భర్తగా నా భార్యను రక్షించుకోవాలనీ- అది నా కర్తవ్య మనీ- సాంప్రదాయం నాకు నూరిపోసిన బాధ్యతనీ తెలుసుకుని- నిన్ను ఆ హత్య కేసు* నుంచి తప్పించాలని ప్రయత్నించాను. అంతేకాదు సుధ



ఆత్మహత్యకూ- నాకూ ఎలాంటి సంబంధం లేదని ఇప్పటికైనా నువ్వు గ్రహిస్తే సంతోషం.

చెప్పానుగా-

నిరూపణలతో- సాక్ష్యాలతో- సంసారం చేయడం నాకష్టం లేదని! సో- ఇప్పటికి నీకు ఇంకా అర్థమై వుంటుంది అర్థమైన తర్వాత పశ్చాత్తాపపడి క్షమాపణలు కోరుకోవడం అందరూ చేసే పనే- అయితే ఆ పశ్చాత్తాపానికి వున్న గౌరవమెంత? ఆ క్షమాపణకున్న విలువెంత?

ఇద్దరి స్నేహితుల మధ్య ఇదే సన్నివేశం ఏర్పడితే- దానికి గౌరవం విలువా వుంటాయని నా ఉద్దేశం.

కానీ నవ్యా- మనిద్దరం భార్యా భర్తలం అఫ్‌కోర్స్ ఆ మాట తలచుకోవడానికే నీ కసహ్యంగా వుండొచ్చు. మనకెలా వున్నా అందరి ముందూ- ఈ దేశ సాంప్రదాయం ప్రకారం- మూడు ముళ్ళు వేయించు కుని- నాతో కలిసి ఏడడుగులు వేసిన భార్యవు నువ్వు

అందుకే-

మనిద్దరి మధ్య పందెంలో నేను ఓడిపోయానని మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాను నా ఓటమిని హృదయపూర్వకంగా ఒప్పుకుంటున్నాను.

కానీ ఒక్క విషయం-

మన పందెంలో నేను ఓడిపోయినా- జీవితంలో ఓటమి నాకిష్టం లేదు అందుకే వెళ్ళిపోతున్నాను నా ఆస్తి - నా బిజినెస్- మొత్తం నీ పేరు మీదుగా రాసి- డాక్యుమెంట్స్ లాకర్‌లో పెట్టాను. ఈ క్షణం నుంచీ నా సామ్రాజ్యానికి నువ్వే రాణివి. అంతేకాదు. మరొక్క విషయం-

లవ్ గేమ్

విడాకుల పత్రం మీద నా సంతకం చేసి సిద్ధంగా పెట్టాను మరో అర్నెల్లలో- నువ్వెంతో కాలం నుంచి ఎదురు చూస్తున్న నీ గెలుపు నీస్వంత మవుతుంది. సో- బి. హేపీ!

నేను తిరిగి లండన్ వెళ్ళిపోతున్నాను. అక్కడే స్థిరపడి జీవితంలో- మరో ఆడదానికి స్థానమిచ్చే ధైర్యం లేక- ఇలాగే ఒంటరిగా ఆ దేశంలో బ్రతకాలని నిర్ణయించుకున్నాను

సో- అన్ని విధాల గెలుపు నీదే-

అందుకు నిన్ను హృదయ పూర్వకంగా అభినందిస్తూ- ఇంత కాలం నా ఉనికిని భరించలేని నీకు- శాశ్వతంగా ఆ కష్టాన్ని దూరం చేస్తూ-

ఎప్పటికీ నీ వాడు కాలేని-

స్వాగత్"

ఆమె ఒకటి కాదు. మూడు నాలుగు సార్లు చదివింది. టేబుల్ మీద విడాకుల పత్రాలు ఆమెను చూసి నవ్వుతున్నాయి. భరించలేని ఉద్విగ్నతతో - సర్వశక్తులూ కేంద్రీకరించి ఒక్కసారిగా అరిచింది.

"నో - అలా జరగడానికి వీల్లేదు-"

ఆమె కేక విని-

అంతా ఒక్క ఉదుటున ఆమె దగ్గరకొచ్చారు హిస్టీరియా పేషెంట్‌లా వణికిపోతున్న ఆమెను కంగారుగా చూసి- ఆమె చేతిలోని ఉత్తరాన్ని అందుకుని చదివింది శ్రీమతి. వెంటనే అంది.

"స్వాగత్- ఈ దేశం వదిలి- లండన్ వెళ్ళిపోతున్నాడట" అంతా పిడుగు పడినట్టు అదిరిపడ్డారు.

"వద్దు. ఆయన వెళ్ళడానికి వీల్లేదు శ్రీమతీ- ఆయన్ని పిల్చుకురా- ప్లీజ్ నీ కాళ్ళు పట్టుకుంటాను-"

నిగ్రహించుకోలేని దుఃఖంతో పెద్దగా ఏడుస్తూ శ్రీమతిని కుదపేస్తోంది నవ్య.

"ప్లీజ్ కంట్రోల్ యువర్‌సెల్ఫ్ నవ్యా .. పద ఎయిర్‌పోర్ట్ కెళ్దాం.." మరుక్షణం అంతా కారులో కూర్చున్నారు.

శ్రీమతి శరవేగంతో డ్రైవ్ చేస్తోంది

నవ్య వెక్కిళ్ళు హృదయ విదారకంగా వినిపిస్తున్నాయి ఐదు నిముషాల్లో ఎయిర్‌పోర్ట్ చేరుకున్నారు. సూర్యం శ్రీమతి మెరుపు వేగంతో రిసెప్షన్ దగ్గరకెళ్ళి అడిగాడు. రిసెప్షనిస్ట్ వాళ్ళ కంగారును చూసి చెప్పింది.

"సారీ మేడం బొంబే ఫ్లైట్ రెండు నిముషాల క్రితమే వెళ్ళిపోయింది"- నిస్సహాయంగా- సర్వశక్తులూ కోల్పోయిన దానిలా నిలబడిపోయింది శ్రీమతి.

"అక్కడ్నుంచి లండన్ ఫ్లైట్ ఎన్ని గంటలకుందో చెప్పగలరా?" సూర్యం అడిగాడు.

ఆమె చార్ట్ తీసి చూసి చిన్నగా నవ్వి అంది.

"ఈ ఫ్లైట్ అక్కడ చేరిన పది నిముషాలకు హీత్రూకి డైరెక్ట్ ఫ్లైటుంది-"

సూర్యం శ్రీమతిని చూశాడు.

శ్రీమతి ఉబికివస్తున్న కన్నీటిని తుడుచుకుంటూ- కారు వేపు నడిచింది.

అక్కడ నవ్య నిలబడి ఆతృతగా చూస్తోంది.

"సారీ అక్కా- బావగారు

వెళ్ళిపోయారు మరో గంటలో ఆయన బ్రిటీష్ ఎయిర్ వేస్ ఫ్లైట్‌లో ఉంటారు "

నవ్య మాట్లాడలేదు

ఆమె కళ్ళల్లో ఏ భావమూ లేదు నిర్జీవంగా, శూన్యాన్ని చూస్తున్నాయి ఆమె కళ్ళు

శ్రీమతి కంగారుగా ఆమెను కుదిపి అంది

"నవ్యా"

ఆమె నిర్వేదంగాశ్రీమతిని చూసింది

సావిత్రి- మీనాక్షిలు పైట కొంగులు అడ్డు పెట్టుకుని ఏడుస్తున్నారు సుందరమూర్తి- మన్మథరావ్‌లు అయోమయంగా చూస్తున్నారు

రెండు నిముషాల్లో అంతా కారులో కూర్చున్నారు నవ్య వెనక సీట్లో కూర్చుని బయటకు చూస్తోంది

"సారీ యంగ్‌మన్- అసలు విషయం తెలిసిందిగా- అయాం సారీ-" అంది శ్రీమతి. సూర్యం తల దించుకున్నాడు

"నేను సారీ చెప్పాలి మేడం- మీరు పరోక్షంగా నన్ను హెచ్చరిస్తున్నా- అర్థం చేసుకోకుండా మీ మీద ఆశలు పెంచుకున్నాను. అనవసరంగా మిమ్మల్ని బాధపెట్టాను-" అన్నాడు.

బోధగా నవ్వింది శ్రీమతి

ఐదు నిముషాల్లో అంతా ఇంటికొచ్చారు.

కలలో మనిషిలా- సమాధిలో యోగినిలా కారు దిగి- లోపలి కొచ్చింది నవ్య

నెమ్మదిగా మేడ మెట్లెక్కసాగింది.

"అదేమైనా అఘాయిత్యం చేసుకుంటుందేమో తల్లీ.. కాస్త చూడు" అంది సావిత్రి

శ్రీమతి మాట్లాడలేదు. ఆమెనే చూస్తోంది.

నవ్య మెట్లెక్కి స్వాగత్ గది దగ్గర కొచ్చి తలుపు నెట్టింది. నెమ్మదిగా తలుపు తెరుచుకుంది

లోపలికి అడుగు పెట్టింది నవ్య

ఎదురుగా టేబుల్ మీద స్వాగత్ ఫోటో ఆమెనే చూసి నవ్వుతోంది. ఆర్తిగా- దాన్నందుకుని- పిచ్చిగా- వెర్రిగా- దాన్ని ముద్దుల్తో నింపేస్తోందామె

"ప్రాణంలేని ఫోటోని కాదు నవ్యా- నాకే ఆ అదృష్టాన్ని ప్రసాదించు-" చివాలున వెనక్కి తిరిగిందామె

ఎదురుగా-

స్వాగత్!!

నవ్వుతూ అల్లరిగా ఆమెను చూస్తూ-

ఆమె చూస్తోంది

కలలో కనిపించిన వ్యక్తి- కళ్ళు తెరిచేసరికి ఎదురుగా ఉన్నట్టు పోగొట్టుకున్న పెన్నిధి హాయిగా కళ్ల ముందు ప్రత్యక్షమైనట్టు- విభ్రాంతిగా- విచిత్రంగా-

తన కళ్లను తానే నమ్మలేక-

తన ఉనికిని తానే గ్రహించలేక-



సర్వం మరచి-

ఈ సృష్టిలో -

అతనూ- ఆమె మిగిలినట్టు-

అపురూపంగా- అనురాగంగా కరిగిన గుండె స్పందించిన కన్నీటి బిందువులా ఆమె అతన్ని చూస్తోంది.

అతను నవ్వుతున్నాడు చిలిపిగా- ఆత్మీయంగా- ప్రేమగా- అచ్చు స్వాగత్‌లా!!

అంతే-

మెరుపులా వెళ్ళి- మెరుపు తీగెలా అతన్ని అల్లుకుని- అతన్ని గాఢంగా- ఎవ్వరూ ఏ శక్తీ- అతన్ని తన దగ్గర్నుంచి వేరు చేయకూడదన్న తమకంతో - పిచ్చిగా- బలంగా అతన్ని హత్తుకుని- అతనికి హత్తుకు పోతూ- అతని ముఖాన్ని ముద్దులతో నింపేస్తూ-

ఏడుస్తూ- నవ్వుతూ-

నవ్వుతూ- ఏడుస్తూ

ఫలపరిస్తున్నట్టు అందామె-

"ఎంత నాటకమాడావ్ నేస్తం!"

సరిగ్గా అప్పుడే ఆ గదిలోకి తొంగిచూసిన శ్రీమతి-

ఆనందంగా నవ్వుకుంటూ మెట్లు దిగి కిందకొచ్చింది

★ ★ ★ ★ ★ ★

"మళ్ళీ అమెరికా వెళ్ళి ఏం చేస్తావ్? మాతో ఉండరాదూ?" అంది నవ్య

శ్రీమతి ఫకాల్న నవ్వి అంది

"వింటున్నావా బావా- మీతో ఉండాలట నేను-"

"ఏం ఉండకూడదా? ఎవరూ లేనట్టు అంత దూరం ఎందుకు వెళ్లడం?" అన్నాడు స్వాగత్.

"అమ్మో- వద్దు బాబూ- అప్పుడు నువ్వు సవతి పోరుతో సతమతమై- నిజంగానే లండన్ వెళ్ళిపోతే ." అంది భయంగా శ్రీమతి.

అంతా పెద్దగా నవ్వారు

ఫ్లైట్ బయల్దేర బోతున్నట్టు మరోసారి ఎనౌన్స్‌మెంట్ వినిపించింది

సూట్‌కేస్ అందుకుని-

అందర్నీ చూసి నవ్వుతూ అంది శ్రీమతి

"నేనెవరో తెలిసీ- నేను చేసిందేంటో కూడా తెలిసీ- నన్ను క్షమించి మీలో కలుపుకున్న మీ అందరికీ కృతజ్ఞతలు ."

అందరూ బాధగా చూస్తున్నారు

శ్రీమతి నవ్య- స్వాగత్‌ల దగ్గర కొచ్చి అంది

"ఓకే మైడియర్ స్టుపిడ్- ఎప్పుడన్నా మా బావ నిన్ను కొట్టినా తిట్టినా ఈ శ్రీమతిని తలచుకో- వెంటనే ప్రత్యక్షమై నీ కష్టాలు తీరుస్తాను-"

నవ్య మాట్లాడలేదు బాధగా ఆమె చేతులు పట్టుకుంది.

"ఇంక బాధెందుకే ప్రేమించే మొగుడొచ్చాడుగా . ఏమంటావ్ బావా?" అంది శ్రీమతి

స్వాగత్ నవ్వాడు



అనిల్‌కు ఎదురుదెబ్బ

బిగ్బిన్ కంటే నేను గొప్పవాడినని విర్రవీగే అనిల్ ఎదురుదెబ్బతిన్నాడు ఆగస్టులో ఒకే కాలంలో విడుదలైన ఈ యిద్దరు హీరోల సినిమాలపై ప్రజాభిప్రాయం వింటే అది నిజమనిపిస్తుంది అనిల్‌కపూర్ చిత్రం "జీవన్ ఏక్ సంఘర్ష్" విడుదలైన మూడవరోజే ఫ్లాప్ అయి ప్రేక్షకులు కరువైపోయారు కాని అమితాబ్ చిత్రం "ఆజ్ కా అర్జున్" తాలూకు టికెట్లు 10 రోజుల ముందే అమ్ముడయిపోయాయట మరి దీన్ని బట్టి అయినా సూపర్‌స్టార్ ఎవరో యిప్పటికైనా అనిల్ గ్రహిస్తే మంచిదే!

అప్పుడు చూసింది శ్రీమతి

అందరికీ దూరంగా నిలబడి– తననే చూస్తున్న సూర్యాన్ని!

అతని దగ్గరకెళ్ళి– అతని భుజం తట్టి అంది

బాధ పడకు సూర్యం– మనిద్దరి అనుబంధం నువ్వూహించిన విధంగా కాక అక్కా తమ్ముళ్ళమయ్యాం అవ్‌కోర్స్– మొదట్నుంచి నిన్ను నా తమ్ముడిగానే ప్రేమించాను అమెరికా నుంచి వచ్చేటప్పుడు నీకో మాంచి అమెరికా అమ్మాయిని తెస్తాను పెళ్ళి చేసుకో–

సూర్యం నవ్వాడు

"వెరీగుడ్– కీపిటప్ యంగ్‌మాన్– గుడ్ బై

అతని చెంపమీద ముద్దాడి– అతని చేతిని ఆప్యాయంగా నొక్కి అందర్నీ ఓ సారి చూసి చేయి ఊపి–

ఆగివున్న విమానం వేపు వేగంగా వెళ్ళిపోయింది

మరునిముషం విమానం ఆకాశంలో వేగంగా దూసుకుపోయింది

* * * * * *

నవ్యా

ఊ

ఇది కలా? నిజమా?

కలలాంటి నిజం'

'అవును నవ్యాతి నవ్యమైన మన జీవితానికి ఈ రాత్రే స్వాగతం

లవ్ గేమ్

పలుకుతాం

ఆమె నవ్వింది

చటుక్కున కిటికీ లోంచి బయటకు చూశాడు స్వాగత్

ఎందుకు నవ్వుతావ్? కోపంగా అడిగింది నవ్య

నువ్వు నవ్వే సరికి చంద్రుడు సిగ్గుపడి– మేఘాల చాటుకెళ్ళి పోయాడు పాపం

నవ్య అందంగా సిగ్గుపడింది

వాట్ నీకు సిగ్గుపడడం కూడా తెలుసా? ఆశ్చర్యంగా అడిగాడు

నీకు సిగ్గు లేనప్పుడు– నేనన్నా సిగ్గుపడాలిగా అంది

అబ్బ– అలా సిగ్గుపడుతుంటే నువ్వెంత అందంగా ఉన్నావో తెలుసా?

ఆమె నడుము మీద చేయి వేసి దగరకు లాక్కుంటూ అన్నాడు

ఆమె అతన్ని గాడంగా హత్తుకుపోయింది

మంచానికున్న మల్లె పూలతోరణాలు ఆనందంగా నవ్వాయి అగరొత్తులు తమ పరిమళాన్ని గదంతా వ్యాపింపజేస్తున్నాయి

ఆమె మత్తుగా అతని గుండెల మీద తల అన్చి కళ్ళు మూసుకుంది–

అంతలో –

ఉలిక్కిపడ్డాడు స్వాగత్

చివాలున ఆమెను విదిలించాడు

ఆమె ఆశ్చర్యంగా చూస్తోందతన్ని అతని ముఖం కోపంతో కందగడ్డలా మారింది ఆవేశంతో నిలువునా వణికిపోతున్నాడు కళ్ళలో ఎర్ర జీరలు కనిపిస్తున్నాయి పెదవులు వణుకుతున్నాయి పిడికిళ్ళు బిగుసుకున్నాయి

నవ్య అతన్ని భయంగా కంగారుగా చూస్తోంది

అతను మంచం కిందున్న కర్ర అందుకున్నాడు

నవ్య నిర్ఘాంత పోయింది

అతను మంచం ఎక్కి–

కర్ర తీసుకుని– గోడ మీద కొట్టాడు

అప్పుడు చూసింది నవ్య– గోడ మీద బల్లి భయంగా వెంటిలేటర్ లోకి పారిపోవడం!

ఫకాలున నవ్వింది నవ్య–

హాయిగా ఊపిరి పీల్చి– ఆనందంగా నవ్వుతూ ఆమెను రెండు చేతులతో ఎత్తి బెడ్ మీద పడేసి– ఆమె మీదకు ఒరిగాడు స్వాగత్–

చంద్రుడు మబ్బుల చాటు నుంచి వచ్చి తొంగి చూశాడు?

(అయిపోయింది)


1.7 లక్షల కి.మీ. పరుగెత్తి గిన్నీసుబుక్ అవార్డుసాధించినభారతీయుడు

ఈ తరం యువతీ యువకులు గట్టిగా పది అడుగులు వెయలేరు పదిమైళ్ళు నడిచి వెళ్ళాలంటే భయం మనజాతి అనారోగ్య చిహ్నాలు నేటి యువతరం కాని ఉత్తర ప్రదేశ్‌లోని మజీపూర్‌కు చెందిన 26 ఏళ్ళ యువకుడు రాజేంద్ర ప్రసాద్‌గుప్తా ఒక లక్ష డెబ్బై వేల కిలోమీటర్లు పరుగెత్తి ప్రపంచ రికార్డు నెలకొల్పి గిన్నీస్‌బుక్ అవార్డు 1991 జనవరి 30న అందుకోనుచున్నాడు అంతేగాక సాధించిన విజయంతో సంతృప్తి చెందక గిన్నీస్‌బుక్ అవార్డు అందుకొనుటకు లండన్ వరకు పరుగెత్త నిశ్చయించుకున్నాడు రాజేంద్రప్రసాద్ గుప్తా ఈ ఏడు గాంధి జయంతి నాడు రాజఘాట్ నుండి చేత త్రివర్ణ పతాకం పుచ్చుకొని అవబోయే తన జీవిత భాగస్వామి బొంబాయికి చెందిన గీతాపాటిల్ తోడుగా బయలుదేరి 9900 కి మీ పరుగెత్తి డిసెంబరు ఆఖరికి లండన్ చేరుటకు ఆలోచించాడు గిన్నిస్‌బుక్ అవార్డుగా షుమారు 45 లక్షల బహుమతి లభించకలదు ఇది వరలో మనదేశంలోనే గాక చైనా నేపాల్ టిబెట్ ప్రాంతములలో కూడా చలిలో పరుగెత్తాడు రాజేంద్రప్రసాద్‌గుప్తా

గుప్తా విద్యార్థిగా యుండగా పాఠశాల పోటీలలో దూరపు పరుగు పోటీలలో పరుగెత్తి బహుమతులు పొందాడు 1984లో అప్పటి రికార్డు నెలకొల్పిన మాతాతాషి తన ప్రపంచ పరుగుయాత్రలో మజీపూర్ వచ్చాడు అక్కడ ఒక ఇష్టాగోష్ఠి సమావేశంలో 'భారతీయులు తినడం నిద్రపోవడం మినహాయించి ఏమిచేయలేరని వారికి సాహసయాత్రలలో పాల్గొనుట భయం, అని హేళనగా మాట్లాడినాడు అప్పుడే యవ్వనంలో అడుగుపెట్టిన రాజేంద్ర ప్రసాద్‌గుప్తాకు ఆ మాటలు బాధ కలిగించుటయే గాక భారతజాతిని అవమానించుచు అన్న మాటలు అతనిలో పట్టుదల ఉత్తేజము కలిగించాయి జపాన్‌దేశస్థుడు అయిన మాతాతాషి అన్న మాటలు యదార్థము కాదని నిరూపించ నిచ్చయించుకున్నాడు గుప్తా మాతాతాషి రికార్డు 1,20 000 కి మీ మాత్రమే అంతకన్న దూరము పరుగెత్త నిశ్చయించుకున్నాడు గుప్తా గుప్తా శపదం విన్నవారు అతనికి పిచ్చి పట్టినదని, సాధించలేడని అన్నారు అయినా అతను వాటిని లెక్కించక పట్టుదలతో ఆశయం సాధించాడు ఒకప్పుడు విమర్శించిన వారు యిప్పుడు గుప్తాను కొనియాడుచున్నారు

స్టేడియం కోసం

గుప్తా తనకు లభించనున్న 45 లక్షల నుండి కొంత వ్యయం చేసి తన గ్రామంలో చిన్న స్టేడియం నిర్మించ తలపెట్టాడు దానికి హిందుస్థాన్ కే బచ్చే



(హిందూ దేశపు పిల్లలు) అని పేరుపెట్ట నిశ్చయించాడు అక్కడకు వచ్చు బాలబాలికలకు ఉచిత భోజన నివాస విద్య అవకాశాలు కల్పిస్తాడు క్రీడలయందు ఆసక్తిగల పేదవారిని ప్రోత్సహించుట అతని సంకల్పము తాను లండన్‌కు చేయనున్న సాహసపరుగు యాత్రలో విజయం పొంది బ్రతికిబయటపడకలిగితేనే యివి సాధ్యము అన్నాడు మంచు పర్వతాలపై చలిలో పరుగెత్తవలసియున్నది రోజుకు 60–70 కి మీ పరుగెత్తకలిగితేనే అతను అనుకున్న సమయానికి లండన్ చేరగలడు ఇదివరలో 1984 మే 25న పరుగు ప్రారంభించినప్పుడు రోజుకు 80 కి మీ షుమారు ఆరుగంటలు పరుగెత్తి నాలుగు గంటలు నడిచిసాధించాడు నేపాల్ చైనా సరిహద్దులో మంచు పర్వతాలపై కూడా పరుగెత్తాడు ఈసారి లండన్ పరుగును హిందూస్థాన్ టైమ్స్' వారు స్పాన్సర్ చేసారు

గుప్తాకు అవబోయే జీవిత భాగస్వామి 21 ఏళ్ళ బొంబాయివాసి గీతాపాటిల్ యిదివరలో పూనావిశ్వవిద్యాలయ ఎదెలెట్ ఆమె బొంబాయిలో తర్ఫీదు పొందుచున్నది ఆమె కూడా తనతో పూర్తి పరుగు యాత్రలో పాల్గొనకలదని గుప్తా ఆశిస్తున్నాడు

ఇది వరలో 1984 నుండ అయిదు సంవత్సరాల కాలములో 1 70 000 కి మీ పరుగెత్తుట వలన గుప్తా బరువు 50 కిలోల నుండి 35 కిలోలకు తగ్గినది లండన్ యాత్రకు ముందు రాజేంద్ర ప్రసాద్‌గుప్తా గీతాపాటిల్ సెప్టెంబరులో బొంబాయిలో వివాహం చేసుకుంటారు

పట్టుదలతో ఏదైనా సాధించగలమని నిరూపించిన భారతీయ క్రీడారత్నం రాజేంద్రప్రసాద్‌గుప్తా

–ముఖరమ్

నరసింహం కథ



పి. చంద్రశేఖర అజాద్

“అన్నా” అంటూ వచ్చి కౌగలించుకున్నాడు!

ఆ పిలుపులోని ఆర్ద్రతకు నేను కదిలిపోయాను కొన్ని దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న పెన్నిధి దొరికినప్పుడు ఎంతటి ఉద్విగ్నతకు లోనవుతారో వాడూ అదే పరిస్థితిలో ఉన్నాడు

'వాడు' అంటున్నాను నిజంగానే వాడంటే నాకంత స్వతంత్రత, ఆపేక్షా ఉన్నాయి తలచినది జరగదు జరిగేది తలవకుంటూ ఓ కవి అన్నాడు వాణ్ని చూసినప్పుడల్లా అది వాస్తవమే అనిపిస్తూంటుంది

నా భుజం తడిసిపోతోంది

వాడు నన్ను కౌగలించుకొని ఏడుస్తూండటం నాకు కొంచెం ఇబ్బందికరంగానే ఉంది అయినా సరే ఆ బావం వాడికి తెలియటం నాకిష్టం లేదు నేను వాడి భుజం తడుతూనే ఉన్నాను అనునయంగా కొంచెం సేపటికి తేరుకున్నాడు కళ్ళు తుడుచుకున్నాడు మొఖం మీద కన్నీటి చారికలు ఎబ్బెట్టుగా ఉన్నట్టు కనిపించాయి

“మొఖం కడుక్కురా” అన్నాను

“రాజీ” పిల్చాను

రాజీ నా బార్య అసలు పేరు రాజ్యం రాజ్యానికి కూడా నరసింహంతో పరిచయం ఉంది మేం వాణ్ని 'సింహం' అంటుంటాం నిజానికి సింహం ఈ రోజు ఇలా వచ్చి కలవగలడని నేను భావించలేదు

“ఏమిటండి” అంటూ వచ్చింది రాజీ

మార్పులేని వినోద్



పెండ్లి అయిం తర్వాత వినోద్‌లో మార్పు వస్తుందనుకున్నారు కాని అతని వ్యవహారం షరా మామూలేనట. హానీమూన్ నుంచి తిరిగి వచ్చినా నిర్మాతలు యితని కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. సత్తిశౌరి, రమేష్‌సిప్పీలు ఆర్థికంగా కూడా వినోద్‌వల్ల దెబ్బతిన్నారట. వినోద్ వ్యవహారం వాళ్లకు విసుగు పుట్టిస్తోంది. మరి తమ సినిమాల్లోంచి వినోద్‌ను తొలగించేస్తారేమో!

'మన సింహం'' అన్నాను

' ఎప్పుడు బాబూ రావటం'' అంది

'ఇప్పుడే వస్తున్నానమ్మా సరాసరి జైలు నుండి ఇక్కడికొ నా జారికు కూడా వంటికే కళ్లలో నీళ్లు తిరిగాయి

ఒంటి ఎవరూ రాలేదా''' అంది

' నాకెవరున్నారని వస్తారు శూన్యంలోకి చూస్తూ అన్నాడు ఉలిక్కిపడ్డాను నేను

''వాస్తవానికి సింహం ఆ మాటలు నన్ను ఉద్దేశించి అన్నవి కావు వాళ్ళ కుటుంబం గురించె అయినాసరె నెను గిల్టీగా ఫీలయ్యాను వాడు నన్ను ఎంతగా స్వంత అన్నలా బావిస్తుండబట్టి, పన్నెండు సంవత్సరాల జైలు జీవితం గడిపాక మొట్టమొదటి సారిగా నా దగ్గర కొస్తాడు!

సింహం గురించి నెను మరికొంత శ్రద్ధ తీసుకొని ఉండాల్సింది తనెప్పుడు విడుదల అవుతాడో ఆ వివరాలు సెకరించి, జైలు తలుపులు తెరుచుకొని వాడు విశాల ప్రపంచంలోకి అడుగుపెట్టిన మరుక్షణమె నెను సింహం కళ్ళకు కనపడితే ఆ లేత, హృదయం ఎంత సంతోషపడెదో'

నిజంగానే నాది నిర్లక్ష్యం నన్ను నేనే తిట్టుకున్నాను

ఇప్పుడు సింహం గెడ్డం, మీసాలో, చురుకైన కళ్ళతో, విశాల ప్రపంచంలోకి చూస్తుంటే తిరిగి అదే ఫీలింగ్ వాడ్ని చూస్తుంటే విశ్వాసం ఎచ్చి నమ్మకం

'సింహం ఎప్పుడైనా సెన్సేషన్ క్రియేట్ చేస్తాడు'

అప్పుడు క్రియేట్ చేశాడు

పదమూడు సంవత్సరాల క్రితం'

అప్పట్లో అందరూ సింహం చరిత్ర ముగిసిపోయిందని బావించారు నా ఆశ మాత్రం చావలేదు

నాకు తెలుసు సింహం ఎప్పటికైనా ఆ మృగం యొక్క రీవిని కాపాడుకుంటూ వస్తాడని

' నీళ్లు ఇవ్వు అన్నాను రాజ్యంతో

రా బాబూ బాత్‌రూం ఉంది అంటూ ఆమె లోనకు నడిచింది సింహం ఇంట్లోకి వెళ్ళి మొఖం కడుక్కొచ్చాక కొంత రిలీఫ్‌గా కూర్చున్నాడు ఇన్ని సంవత్సరాల జైలు జీవితం యొక్క వివిద రకాల అనుబవాలు ఆ క్షణంలో వాడ్ని వెంటాడటం లేదు

''చెప్పు సింహం ' అన్నాను వాడ్ని ఆసాంతం పరికిస్తూ

''ఇప్పుడు నాకు చాలా ఆనందంగా ఉందన్నా నా కోసం ఆరాటపడే వ్యక్తులున్నారనే ఆశ నాలో పట్టుదలను పెంచింది''

' నువ్వు విడుదలవుతున్నావని నాకు తెలియదు లేకుంటె అక్కడకే వచ్చేవాడిని సంజాయిషీ ఇస్తున్నట్లు అన్నాను

సింహం నిశ్శబ్దంగా నవ్వాడు

'నిజమే ఈ విషయం మీకు నేను రాయాల్సింది కానీ ఒక్కసారిగా మిమ్మల్ని ఆశ్చర్యంలో ముంచెత్తాలనిపించింది మరో కారణం జైలు జీవిత ప్రబావం నా మీద ఉండి ఉంటుంది ఇన్ని సంవత్సరాలు సమాజానికి దూరంగా జైల్లో ఉన్నాను తిరిగి వంటరిగానే సమాజంలోకి అడుగుపెట్టి మిమ్మల్ని వెతుక్కుంటూ రావాలని'

సింహం ఆగిపోయాడు

ఇప్పుడు వాడు చిన్ననాటి సింహం కాదు వాడు మాట్లాడుతున్న ప్రతిమాటా ఆ విషయాన్ని స్పష్టం చేస్తోంది

'జైలు జీవితం ఓ రకమైన వేదాంతాన్ని బోధిస్తుందా' అన్నాను

' కావచ్చు ఆ ఏకాంతం కొందర్ని వేదాంతులుగా చేస్తే మరికొందరిని ఎర్రివాళ్ళుగా మారుస్తుంది అన్నా నా జైలు జీవితం ఓ విచిత్రమైన అనుబవం నాకు జైల్లో అడుగు పెట్టే దాకా జీవితమంటే ఏమిటో తెలియదు జైల్లోకి వెళ్ళాక తెలిసింది

ఈ సమాజంలో రెండు రకాల జీవితాలున్నాయి

ఒకటి జైలు వెలుపల మరొకటి జైలు లోపల'

''అంత దారుణమైన పరిస్థితులుంటాయా జైలు లోపల'' అన్నాను కుతూహలంగా

''మీకు తెలియనిదేముంది జైళ్ళ చరిత్రలు దేశానికి స్వాతంత్ర్యం తేవటం నుండి, మనుషుల కళ్ళు పొడవటం దాకా అన్నాడు సింహం

ఒక్కసారిగా నాకెందుకో శరీరం జలదరించింది సింహం జైలు లోపల చాలా విషయాలు నేర్చుకున్నాడని తెలుస్తూనే ఉంది బయటి జీవితం నేర్పని ఎన్నో విషయాలు అక్కడ తెలుస్తాయి కాబోలు

''నీ జైలు జీవితం గురించి ఏమైనా రాయకూడదూ'' అన్నాను

''రాస్తానన్నా తప్పకుండా రాస్తాను ఈ జైళ్ళు మారాలి ఈ జైళ్ళలో సంస్కరణలు రానిదే కనీసం మనం రాసుకున్న చట్టాలకు విలువుండదు నా ఖచ్చితమైన ఉద్దేశ్యం ప్రకారం ఈ జైళ్ళు ఎందుకు ఏర్పాటు చేశారంటే, తమ కిష్టం లేని, తమ అస్థిత్వాన్ని కుదిపి వేసే వాళ్ళని నిర్బంధించటానికి సాదారణ నేరస్థులంటారా వారి పట్ల ఓ రకంగా సమాజమే సరిగ్గా ప్రవర్తిస్తుంది- కొంత అసహ్యించుకున్నా- కొంత బయపడి'' అన్నాడు సింహం

జైళ్ళలో జరుగుతున్న నేరాల గురించి నాకు తెలుసు అయితే సింహం మాటల్లో అంతర్లీనంగా రాజకీయ అంశాలున్నట్లుగా తోచింది

''టీ తీసుకోండి ' అంది రాజీ కప్పులు అందిస్తూ

''ఏం చేయాలనుకుంటున్నావ్?'' అన్నాను

రాజీ కూడా లోనకి వెళ్ళి కప్పు తెచ్చుకొని మాతో పాటే టీ తాగటం ఆరంభించింది నా ప్రశ్నకు ఆమె కూడా ఆసక్తికరంగా సింహం ఏం చెబుతాడా అని చూస్తోంది

' ఏం చేసినా ముందో పని చెయాలనుకుంటున్నాను'' అన్నాడు

ఈ సారి నేనూ కుతూహలంగా చూశాను

రామయ్యగారి కుటుంబానికి సహాయం

చేయాలి అప్పుడాయనకు చిన్నపిల్లలు వారెలా ఉన్నారో, ఎక్కడున్నారో కూడా తెలియదు వారి గురించి తెలుసుకోవటం నా మొదటి పని రెండవ పని నా వాటా నేను పంచుకోవటం. నా వాటాకు వచ్చిన డబ్బుతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి వాళ్ళ అమ్మాయిల పెళ్ళిళ్ళు చేయాలి ఆ తర్వాత నా గురించి ఆలోచిస్తాను సంటరితనం నాకు అలవాటయింది ' నా కోసం నేను జీవించదలచుకోలేదు– అన్నాడు సింహం

"అంటే పెళ్ళి చేసుకోవా?" అంది రాజీ

"పెళ్ళా?" అని చిన్నగా నవ్వాడు

'ఏమో! నన్ను నిజంగా అర్థం చేసుకుని, అవసరం కోసం కాకుండా నాతో కలసి నడవటానికి ఏ ఆడపిల్లయినా సిద్ధపడితే ఆలోచిస్తాను" అన్నాడు

"నీ ఆస్తి విషయంలో గొడవలవుతాయేమో" అన్నాను. సింహం నవ్వాడు

అది గతంలో అన్నా, ఇప్పుడు నేను మామూలు మనిషిని కాదని మా అన్నలకు తెలుసు. ఓ హత్య చేసి జైలు కెళ్ళినవాడ్ని 'లైఫ్' అనుభవించిన వాడ్ని మరోసారి జైలు కెళ్ళటం అంత కష్టం కాదని వారికి తెలుసు

ఆ భయం వారికి ఉంటుందేమో!

సింహం నాకు తెలిసిన పిల్లవాడు తను ఓ హంతకుడుగా మారటమే ఆశ్చర్యకరమైన విషయమైతే, జైలు జీవితం పూర్తి చేసి మరో వ్యక్తిగా రూపొందటం మరింత ఆశ్చర్యం.

మేం మాట్లాడుతుండగానే రాజీ వంట పూర్తి చేసింది మేమందరం కలిసే భోంచేశాం నా లుంగీ ఒకటి కట్టుకొని పడుకున్నాడు వెంటనే నిద్రలోకి జారిపోయాడు కొంచెం దూరంలో స్టూల్ మీద ఉంచిన ఫ్యాన్ చప్పుడు చేస్తూ తిరుగుతూంది

సింహం నుదుటి మీద పాయలు పాయలుగా పడ్డ వెంట్రుకలు ఎగురు తున్నాయి గాలికి వాడ్నలా చూస్తుంటే నా కెందుకో నుదుటి మీద గాఢంగా చుంబించాలని పించింది

నర 'సింహం' కథ

సింహం హంతకుడు!

ఓ నిండు ప్రాణాన్ని నడిబజార్లో నిట్ట నిలువునా తీశాడు!

ఆ కుటుంబంలో ఆరని మంటలు రేపాడు!

నిజమే చాలా మంది సింహం లాంటివారిని ఉరి తీయాలన్నారు

అయితే

సింహం పుట్టుకతో హంతకుడా?!

కాదు!

సింహం పెరిగిన పరిస్థితులు వాడ్ని హంతకుడిగా మార్చాయి

ఇందులో వాడినేరం ఉంది నిజమే వాడ్ని ఉరి తియ్యటంతో 'రాఘవయ్య'గారి కుటుంబ సమస్యలు తీరిపోవు

సింహం లాంటి వాళ్ళను తయారు చేస్తున్న సమాజాన్ని ఉరి తీయాలి అపరాధుల్ని కాదు శిక్షించాల్సింది అపరాధాన్ని అందుకు దోహదం చేసే పరిస్థితుల్ని

సింహం పట్ల ప్రేమ వెనుక నా అవగాహన అది

నా ఆలోచనలు గతంలోకి వెళ్ళాయి

(2)

శ్రీరామనవమి పండగ మా ఊర్లో బాగా చేస్తారు తొమ్మిది రోజులదాకా కూడా ప్రోగ్రామ్స్ జరుగు తుంటాయి మా ఊర్లో ప్రధానమైన కేంద్రాలు నాలుగు చోట్ల ఉన్నాయి చిన్న చిన్నవి దాదాపు ప్రతివార్డులోనూ ఉంటాయి అందుకోసం ఇంటింటికీ తిరిగి చందాలు వసూలు చేస్తారు ఇంకా డబ్బాల్తో వచ్చే పోయే మనుషుల్ని, రిక్షాల్ని, ఆగిన బస్సుల్లోకి సైతం ఎక్కి వసూలు చేస్తారు

ప్రధాన కేంద్రాల్లో పోటాపోటీగా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. ఓ చోట పాటకచేరి ఉంటే మరో చోట నాటకం ఉంటుంది ఇంకో చోట ప్రముఖ హరికథకుడి ప్రోగ్రాం ఉంటుంది ఆ రోజు మా వార్డులో చిన్న పిల్లలు ఏదో నాటిక వేస్తున్నారంటే నేను వెళ్ళాను

నిజానికి చిన్న పిల్లల నాటకాలు సరదాగా చూడాలి మూడు పంతుల మంది డైలాగులు అప్ప చెబుతారు అయినాసరే వారికి తగిలించే మీసాలు, కట్టే బట్టల్తో ఆకర్షణీయంగా ఉంటారు అంతకంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే వారు ఎలాంటి భయానికి లోనుకాకుండా నటించటానికి ప్రయత్నించటం

మొత్తం మీద అది సాంఘిక నాటకమే అందులో ఓ కుర్రాడు నన్ను బాగా ఆకర్షించాడు అందుకు కారణం వాడు నటనలో చూపిస్తున్న 'ఈజ్', సోడాలమ్మే వాడి పాత్రను అతను పోషిస్తున్నాడు ఆ నాటకం మరింతగా రక్తి కట్టటానికీ, వాస్తవికంగా ఉండటానికి కాబోలు ఓ సోడా కేస్ పట్టుకొచ్చారు అందులో మొత్తం ఓ డజను సోడా లున్నాయి

ఆ కుర్రాడు 'సోడా బాబూ' అనరుస్తూ అచ్చం సోడాలమ్మే కుర్రవాడిలా నటించాడు అంతకంటే ఆ దృశ్యానికి ప్రాణం పోసిన అంశం మరోటుంది వాడు డబ్బులు ఇచ్చాకే ప్రేక్షకులకు సోడాలు కొట్టిచ్చాడు కొందరి కయితే చిల్లరలేదు పొమ్మన్నాడు

"ఎవరా కుర్రాడు బాగా చేస్తున్నాడే' అన్నాను

"ఆడా సిసింద్రీగాడు అన్నా రెవరో

"ఇంటి పేరు' అన్నాను

ఆయన నావంక విచిత్రంగా చూసి - అన్నాడు నరసింహం. సింహమంటారాడ్ని చూట్టానికి చిట్టెలుకలా ఉంటాడు గానీ సింహం లాంటోడే


"ఎవరబ్బాయి"

"సుబ్బిగాడు లేడూ వాడి తమ్ముడు

'సుబ్బిగాడు' నాకు తెలుసు. వాడు నా క్లాస్‌మేట్ ఎనిమిదో తరగతిదాకా వాడు మాతో చదివాడు ఆ తర్వాత మానేశాడు వాడి అసలు పేరు సుబ్బారావు అందరూ సుబ్బిగాడనే అంటారు. నల్లగా, తుమ్మ మొద్దులా ఉండే సుబ్బిగాడికి పొలాలు, డబ్బు ధ్యాంధి తప్పితే చదువు మీద ధ్యాస ఉండేది కాదు

వాడి నాన్నకు కూడా వాడ్ని చదివించాలనే ఆరాటమేం లేదు కనీస లెక్కలు రాయటం, కూలీలకు డబ్బులివ్వటం, వడ్డీల కిచ్చిన వారి నుండి సక్రమంగా వసూలు చేసుకోవటం (సక్రమంగా అంటే తక్కువ కాకుండా అనే) వరకయినా నేర్చుకోవాలని చదివించాడు

ఆ కుటుంబానికి డబ్బులు కూడబెట్టడం అనే విషయం మించి ఎలాంటి అభిరుచీ లేనివారని మా పేటలో చాలామంది గుసగుసలాడు కుంటారు మొత్తం ఓ పాతిక ఎకరాల మాగాణి, మెట్టపొలం నలభై ఎకరాలూ ఓ పెద్ద మేడ ఉన్నాయి మేడ తాతల కాలం నాటిది సున్నం రాలిపోయి పెచ్చు లూడు తుంటుంది ఆ ఇంటి ముందు ధాన్యం కుప్పలు



'నా' కొడుకు కాదు.....!



రాజ్ కుమార్ కులు మనాలి షూటింగ్‌లో వుండగా కొత్త నటుడు వివేక్ ముష్రియన్ (రాజ్ కుమార్ కొడుకు) వచ్చినట్లు తెలుసుకున్నాడు ఆ కుర్రాడిని చూడాలి ఎక్కడవున్నాడో తీసుకురమ్మన్నాడు రాజ్ కుమార్ తనను గుర్తించేందుకు ఆ కుర్రాడు ఒక ఫర్లాంగు దూరంలో నిలబడ్డాడట అతన్ని నఖశిఖ పర్యంతం చూసిన రాజ్ కుమార్ "నా కొడుకు కాదు" పొమ్మన్నాడు. నటమేకాదు "అనుపమ్ ఖేర్ కొడుకు" అని డిక్లేర్ చేశాడు తన కొడుకునే 'నా' కొడుకు కాదు అన్నాడంటే యిదేదో మిస్టరీనే!

తప్పించి మంచి ముగ్గులయినా ఉండవు ఆ ఇంటి ముందూ వెనకనుండి వెళ్లే గేదెల పేడ కూడా పిడచి పెట్టరు దాంతో పిడకలు చేసి ఆ గోడలన్నీ ఖరాబు చేశారు అవసరానికి వాళ్ల దగ్గర పాలు పోయించుకునే వారు తిట్టని తిట్టులేదు అంతగా నీళ్లు కలుపుతారు ఇంత సంపాదించినా పొట్టకు తినరనేపేరు ఉంది

అలాంటి ఇంటి నుంచి కళాభిరుచి ఉన్న వ్యక్తి రావటం సంతోషకరమైనదే

సింహం పట్ల నా అభిమానం మొలకెత్తటానికి కారణం ఆ నాటకమే ఆ నాటకం అయ్యాక వాడికోసం ఆగి ఇంటికి వెళ్లేటప్పుడు కలసి అభినందించాను నాటకాలు వేయటంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించాను వాడినటనలో ఎక్కడ లోపాలున్నాయో కూడా చెప్పాను సింహం చాలా ఆసక్తిగా విన్నాడు

వాడికళ్లలో కొంత నిరాశ కూడా నేను గమనించకపోలేదు డబ్బుఖర్చుతో మిళితమైన ఎలాంటి అభిరుచుల్నీ వాళ్ల కుటుంబంలో దగ్గరకు రానీరు తనకా విషయం అప్పటికే అనుభవంలోకి వచ్చి ఉండవచ్చు

సుబ్బిగాడు ఆ తర్వాత ఓ రోజు కనబడితే అన్నాను ఏరా మీ సింహం మొన్న నాటకంలో బాగా నటించాడు చురుకైన కుర్రాడు కనీసం వాణ్ణయినా బాగా చదివించండిరా'

ఏడ్చాడులే అన్నాడు నిర్లక్ష్యంగా

'అలా మాట్లాడకురా అన్నాను

చలే చెప్పావులే చదువుకొని ఏం చేయాలి? మీరంతా చదువుకుంటున్నారుగా రేపేం చేస్తారో నేను చూస్తాగా అన్నాడు

అప్పటికి నేను స్కూల్ ఫైనల్ చదువుతున్నాను సింహం బహుశా నాలుగో తరగతి చదువుతున్నాడు

నాకు అటునుండి నరుక్కురావాలనిపించింది సుబ్బిగాడికి చదవాలన్నా ఎటూరాదు కనీసం వీణ్ణయినా చదివించేలా చేయాలి అందుకు ఒకటే మార్గం సింహాన్ని వాళ్లతో పోరాడేలా చేయటమే సుబ్బిగాణ్ణి ఎనిమిది దాకా చదివించాడు అందుకు కారణం వాడంత చదివితేగానీ వాటి బాబు ఆశించిన తెలివితేటలు కనబడలేదు. సింహాన్ని అంతదాకా చదివించగలడన్న నమ్మకం నాకులేదు. మహా అయితే మరో రెండేళ్లు... ఆ తర్వాత వాడుకూడా పాలంపనులు, డబ్బులు వడ్డీ కివ్వటం, కట్టలేని వారి చెంబూ, తపాళా ఎత్తుకు రావటం.... ఓ చురుకైన తెలివిగల బాలుడి శక్తులన్నీ పనికి రాకుండా చేయటం– అది!

ఓ రోజు సింహాన్ని కూర్చోబెట్టుకుని చెప్పాను. నువ్వు బాగా చదువుకోవాలి. చదువుకుంటేనే ప్రపంచం గురించి తెలుస్తుంది. జీవితం అంటే

జై! ఆంజనేయా!

ప్రతిధ్వని – 'రక్తతిలకం' లాంటి హిట్ చిత్రాలందించిన యువ దర్శకుడు బి గోపాల్‌కి ఆంజనేయస్వామి అంటే– అపరిమితమైన భక్తి తాను దర్శకత్వం వహించే ప్రతి కొత్త చిత్రం ప్రారంభోత్సవ ముహూర్తం నాడు, మద్రాసులోని నాగేశ్వరరావు పంతులు పార్కు పక్కన వున్న "పళని ఆంజనేయ స్వామి" టెంపుల్‌కి విధిగా వెళ్లి అర్చించి గాని ముహూర్తానికి హాజరు కారు

అలాగే– అవుట్ డోర్ షూటింగ్‌కు బయలుదేరేటప్పుడు అతని సతీమణి శ్రీమతి ఉమ ఎదురు రాకుండా అడుగు ముందుకు వేయరు

డబ్బు సంపాదించటం ఒకటేకాదు మొన్న నువ్వు నాటకంలో నీకు ఆనందం కలిగింది చూసినవాళ్లు ఆనందించారు అలా ఎదుటివారి జీవితానికి అవసరం మీ ఇంట్లో చదివించటానికి ఒప్పుకోరు అయితే నువ్వు ఊరుకోకూడదు చదువుకోవాలని గట్టిగా చెప్పాలి కావలిస్తే అన్నం మానేయాలి ఏమైనా సరే నువ్విలా అయినా చదువుకోవాలి ఏమ్మకోరేది ఇదే

చాలాసేపు ఏక్షపు లగా విన్నాక ఉత్సాహంగా అన్నాడు అలాగే అన్నా

తర్వాత వారం రోజులకు సుబ్బిగాడు కలిసి అన్నాడు

ఏరా నువ్వేమన్నా మా వాడికి నూరిపోశావా?

దేనిగురించి

చదువుకోమంటూ

ఎందుకిలా అడుగుతున్నావ్?

వాడు మొన్న గొడవ చేశాడు

అందువాణ్ణి అప్పుడే పెళ్ళిం చేస్తున్నారా?

మొన్న మాటల్లో డాక్టర్ చదువుతానంటూ రచ్చం

డాక్టరంటే ఏమనుకున్నాడో లక్షలు పోయాలి

పోయి చస్తావా చాలా ఉందిగా

అంటే నువ్వేనన్నమాట చిన్నతాటి కారణం

ఏడ్చావ్ వాణ్ణి నేనేం డాక్టర్ కోర్సు చదవమని చెప్పలేదు బాగా చదువుకోరా అన్నా అంతే

వాడికి బాగా ముదిరిపోయిందిరా నాటకాలూ చదువులంటూ మొదలుపెట్టాడు వాయగొట్టాం అన్నాడు

నా మనసు బాధతో మూలిగింది

చదువుకుంటానంటే కొట్టేవాళ్లను మిమ్మల్నే చూశాను అన్నాను కసిగా

ఒర్నీ యివ్వా నువ్వుకూడా చెప్పొచ్చావ్ నమాటలువింటే మేం కూడా దేశం మీదపడాల్సిందే అప్పులకోసం అనేసి వెళ్లిపోయాడు

అంతులేనంత కోపం వచ్చింది నాకు

మాకు కొన్ని అప్పులున్న మాట వాస్తవమే

అప్పులు చేయకుండా బతకటం వాళ్లలా అందరికీ సాధ్యం కాదుగదా. అయినా అప్పులు తీసుకునేవాళ్ళు ఉండబట్టేకదా ఏడాదికి రెండెకరాలు కొంటూంది.

"గొడ్డు వెధవ" అని తిట్టుకున్నాను కసిగా

(3)

నాకున్న కుటుంబ సమస్యల మూలంగానూ, చదువుకోవటంలో నిమగ్నం కావటం వల్లనూ నాకంతగా తీరికలభించేదికాదు. తీరికగా ఉన్నప్పుడు ఆలోచనల్లో 'సింహం' చోటు చేసుకునేవాడు ఓసారి వాడు ఊరవతల ఘంట కాలవలో ఈదుతున్నాడు. వాడు ఈదే చోట సుడిగుండాలున్నాయి. అయినా వాటినేం లెక్క చేసేవాడుకాదు. వంతెన మీదనుండి తల్లక్రిందులుగా దూకేవాడు. అక్కడ మునిగినవాడు సుడిగుండాలు దాటాక తేలేవాడు

నాకు వాడి ఈత ప్రావీణ్యానికి ముచ్చట వేసినా అక్కడకు వచ్చే వారందరూ బడి ఎగ్గొట్టి వచ్చేవారే ఈతలు కొట్టడం, సిగరెట్లు త్రాగడం వారి పని అవన్నీ అయ్యాక ఏ మ్యాట్నీకో చెక్కేసే వాళ్ళు. విచారించి చూస్తే ఇందులో కూడా సింహం తప్పేం లేదనిపించింది. వాడ్ని స్కూల్‌కు వెళ్ళనీయకుండా, జీతగాళ్ళను వేరే పనులకు పురమాయించి గొడ్లను మేపుకు రావటానికి పంపించేవారు. వారందరితో చేరి ఆ అలవాట్లకు లోనుకావటం ఆరంభించాడు సింహం సిగరెట్లకు డబ్బులు దొరక్క, ఎంగిలి సిగరెట్లు తాగటం నా కంట బడింది నాకు వాడ్ని చూస్తున్నప్పుడల్లా దిగులు వేసేది

సింహం మారిపోతున్నాడు. ఈసరికే బాగా మారిపోయి ఉంటాడు. చదువుకోవాలనే కోర్కె సమాధి అయి ఉంటుంది డబ్బుల కోసం ఆరాటం మొదలైంది. అప్పులు చేయటం ప్రారంభించాడు వాటిని తీర్చటం ఎలా? ఇంటి నుండి ఎవరూ పైసా ఇవ్వరు. సింహంలో మార్పుకు దోహదపడిన పరిస్థితి సరిగ్గా ఇక్కడే ఆరంభం.

ఇంట్లో బియ్యం, వడ్లు, ఇంకా కొన్ని వస్తువులు దొంగతనంగా బయటకు తీసుకుపోవటం ప్రారంభించాడు.

ఈ విషయంలోనూ వాడి ప్రావీణ్యం బయటపడింది ఏది ఎలా పోతూందో, అసలు పోయిందో, లేదో కూడా తెలుసుకోలేకపోయే వారు.

సింహంలో కొన్ని ప్రత్యేకతలున్నాయి దురదృష్టవశాత్తు వాటిని మంచికి ఉపయోగించే అంశాన్ని వాడి నాన్న, అన్నలు ధ్వంసం చేశారు.

రెండో మార్గంలో అది ఉపయోగపడింది. ఎప్పుడూ త్వరపడే తత్వం కాదు వాడిది మెల్లగా స్టడీ చెయ్యటం, ఓ ప్రణాళిక రూపొందించటం. దాని ప్రకారం నడవటం వాడి అలవాటు. ఆ ప్రణాళికను రూపొందించటంలోనే వాడి తెలివితేటలు వెల్లడయ్యేవి.

ఈ దొంగతనాల విషయాలన్నీ నాకు వెంటనే

నర 'సింహం' కథ

తెలియలేదు ఆ తర్వాత తెలిసినవే. నేను స్కూల్ ఫైనల్ పూర్తి చేయటంతోనే వేరే ఊరు వెళ్ళిపోయాను. అయినా శెలవులకు వచ్చినప్పుడు మాత్రం వాడు కనపడినా, కనపడకపోయినా ఏం చేస్తున్నాడనేది మాత్రం ఆరా తీసేవాడ్ని మేం ఇద్దరం కలిసి మాట్లాడుకుంది బహు తక్కువ సందర్భాలలోనే. అయినా వాడి పట్ల నాకంత ప్రేమ. ఆరాటం నా పట్ల కూడా 'అన్న'గా వాడికి అంత గౌరవం ఉంది

"అన్న" అనే పదాన్ని సరైన అర్థంలో వాడి పిలుపు నాకు అనుభూతింప చేసింది

నాకు మరో నిజం తెలిసి దిగ్భ్రాంతి చెందాను!

దొంగతనం అనేది ఆ ఇంట్లో మొదలైంది సుబ్బిగాడితోనే వాళ్ళ నాన్న కూడా చేసేవాడేమో! ఆయన చేతి నుండి పైసా జారకపోవటంతో ఇలా కక్కుర్తి పడేవారు.

సుబ్బిగాడు ఏదో సందర్భంలో తన జీవిత కోర్కెల్ని ఎవరితోనో చెప్పాడట అవి హోటల్లో రోజూ టిఫిన్ చెయ్యటం, ఇస్త్రీ బట్టలు ధరించటం. ఓ ప్యాంటూ చొక్కా కుట్టించుకోవటం, గడ్డ పెరుగు తినటమూనంట

వాళ్ళ నాన్న ఎతికుండగా ఆ కోర్కెలెటూ తీరవు వాళ్ళ నాన్నగారు కూడా వెంటనే ఏమీ పోరు. అందుకే సుబ్బిగాడు ఈ కార్యక్రమం ఆరంభించాడు. సుబ్బిగాడి నాన్నకు శక్తి కొంత తక్కువ కావటంతోనూ, కాళ్ళకు తీట, కీళ్ళకు నొప్పులు రావటంతో, ఇనప్పెట్టి తాళాలు బొడ్లో ఉంచుకొని కొంత మేనేజిమెంటుని సుబ్బిగాడికి అప్ప చెప్పాడు. అందుకే సుబ్బిగాడి విషయం తెలిసినా అంతగా మాట్లాడేవాడు కాదు

మరో సుగుణం సుబ్బిగాడిలో ఉంది వాడు దొంగతనంగా తెచ్చుకున్న డబ్బులతో కొనుక్కున్న వాటిని పదిమంది ముందు నిలబడి ఒక్కడే తింటాడు గానీ చచ్చి గిపెట్టినా చేయి విడల్చడు. అందుకు సైతం సుబ్బిగాడి తండ్రికి మహదానందం!

రాను రానూ ఇంట్లో అవకాశాలు బాగా దెబ్బతిన్నాయి సుబ్బిగాడి కంటపడ్డాక. తిట్టి, కొట్టి లాభంలేక అన్ని దారులూ మూశేసాడు సింహానికి అప్పుడు ఇబ్బంది మొదలైంది.

చదువు నాశనమైంది. పొలం వెళ్తున్నాడు. అయినా డబ్బులు లేవు. తోటి వారంతా ఎగతాళి చేస్తున్నారు. తాను చూస్తున్న సినిమాలు కొత్త కొత్త ఆలోచనల్ని కలిగిస్తున్నాయి తమ కంటే ఏ ఆస్తులూ లేనివారు కడుతున్న బట్టలూ, ఖర్చు చేస్తున్న డబ్బు చూస్తుంటే సింహంలో సంఘర్షణ.

డబ్బు .. డబ్బు.. డబ్బు కావాలి.

అప్పటికి వాడి వయసు పది దాటలేదు

* * * *

గ్రాడ్యుయేషన్ చదివే అవకాశం నాకు లభించలేదు వెంటనే ఏదో ఒక ఉద్యోగం చూసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఓ హోటల్లో సూపర్ వైజర్‌గా చేరాను. ఆ ఉద్యోగంలో చేరాక మరో విషయం గురించి ఆలోచించేంత తీరిక దొరకలేదు. దాదాపు పదిహేను గంటల పని పని చేయటం, నిద్ర పోవటం, తిరిగి పని చేయటం రోజులెంత త్వరగా గడిచిపోతున్నాయో కూడా తెలిసేది కాదు అలాంటి సందర్భంలో హోటల్లో నేనున్న సమయంలో .

"అన్నా" అంటూ వచ్చాడు సింహం.

"ఏంటిరా? ఎక్కడ్నుంచి" అన్నాను ఆశ్చర్యంగా.

"ఇక్కడ్నుంచే" అన్నాడు నవ్వుతూ

"టిఫిన్ చేస్తావా?"

"భోం చేయాలి" అన్నాడు.

"భోం చేస్తావా... అయితే అక్కడ టిక్కెట్ తీసుకో. ఫైన మీల్స్" అన్నాను.

"డబ్బుల్లేవన్నా" అన్నాడు.

"అలాగా . సర్లే నువ్వు పైకి వెళ్ళు నేను టిక్కెట్టు, తెస్తా" అంటూ వాడ్ని పంపించాను నా అకౌంట్లో రాసుకొని టిక్కెట్ తీసుకొని పైకి వెళ్ళాను. వాడు ఆవురావురుమంటూ తింటుంటే జాలి వేసింది. ఏభై ఎకరాల పైబడ్డ ఆసామి కొడుకేనా వాడనిపించింది.

ఇంతకూ వీడెలా వచ్చాడు? ఇంటి నుండి

మిస్టరీగమనిస్తే?

హాయ్ మిస్టర్! నువ్వు దేన్నైనా చూసి రాస్తున్నావో
చూశాకానే సొంతంగా రాస్తున్నావో
నీ రచన చూశాకా నేను గుర్తుపట్టేయగలను!
ఆకాశంలో ఆ మేఘం ఎలాంటిదో గాలికి
తెలుస్తుంది!

చూసి రాస్తున్నదైతే, అందులో నువ్వు పలకవు,
నీ మనస్సు పాడదు; నీ భావం బైటికి చూడదు;
చదివినవారు పసిగడతారు నీ చేతి గుణాన్ని
నీ మూతి కదలికలో నలుగుతున్న మూగతనాన్ని
చూడకుండా దేన్నీ, ఎవరు మాత్రం స్పందిస్తారు?
చూస్తూ చూస్తూనే రాసేసిందాంట్లో నీదైన
స్పందన
ఏ శాతంలో ఉంటుందో మిస్టర్! కొంచెం దూరంగా
జరిగి చూసిన తరువాత నాతో చెప్పు!
ఇంద్రధనుస్సుని చూడు! మయూరనాట్యం చూడు!
సాగరతాండవం, మారుత స్ఫోటనం
అరణ్య సంగీతం అనుభవించి, వెనువెంటనే
అనుకరించావో నువ్వు రాసినవన్నీ
వాటిలాగే చెరిగిపోతాయి వెనక్కు తిరగ్గానే!

హాయ్ మిస్టర్! మిస్టరీ ఎక్కడుందో గమనించి
రాయడం మొదలెడితే నేనంటా 'మాస్టర్' అని!

\- డాక్టర్ మిరియాల రామకృష్ణ

స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్

ఆంధ్ర విశ్వకళాపరిషత్ విశాఖపట్నం – 530003.

ప్రవేశ ప్రకటన

ఈ దిగువ ఇచ్చిన కోర్సుల్లో ప్రవేశం కొరకు భారతదేశంలో నివసించు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1990 - 91 విద్యా సంవత్సరమునకు ప్రవేశం

కోర్సు	అర్హత
I ఫౌండేషన్ కోర్సు: (ఆరు నెలలు)	
1 ఇంట్రడక్టరీ కోర్సు (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం) బి.ఏ., బి.కాం; డిగ్రీ కోర్సుల్లో డిబెల్జు ప్రవేశ నిమిత్తము ఏ నియత విద్యార్హత లేకున్నను 1991 జూన్‌లో నిర్వహింపబడు ప్రవేశపరీక్ష కొరకు అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తూ, తర్ఫీదు ఇచ్చుటకు ఈ కోర్సు ఆఫరు చేయబడును	ఏ నియత విద్యార్హత అవసరం లేదు కాని 1 7 1991 నాటికి అభ్యర్థికి 20 సంవత్సరాలు నిండి ఉండాలి
II డిగ్రీ కోర్సులు (మూడు సంవత్సరాలు):	
2 బి.ఏ. (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం), స్పెషల్ ఇంగ్లీష్, స్పెషల్ తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటిక్స్, పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ మరియు మాథమాటిక్స్ కాంబినేషన్‌తో.	ఇంటర్మీడియట్/పి.యు సి. లేదా ఈ స్కూలుచే నిర్వహించబడిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత
3. బి.కాం. (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం)	ఇంటర్మీడియట్/పి.యు సి లేదా ఈ స్కూలుచే నిర్వహించబడిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత.
4. బి.ఎస్ సి., (ఇంగ్లీష్ మీడియం మాత్రమే) మాథమాటిక్స్, ఫిజిక్స్, మరియు కెమిస్ట్రీల కాంబినేషన్‌తో.	ఇంటర్మీడియట్ /పి.యు సి., లేదా తత్సమానమైన ఫిజికల్ సైన్సెస్ మరియు మాథమాటిక్స్ కాంబినేషన్

1990 సంవత్సరమునకు ప్రవేశము

కోర్సు	అర్హత
III ఒక క్యాలండరు సంవత్సరపు పోస్టు గ్రాడ్యుయేటు డిప్లొమా కోర్సు	
5 పోస్టు గ్రాడ్యుయేటు డిప్లొమా ఇన్ ట్రాన్స్‌లేషన్ (తెలుగు మీడియం) కాలవ్యవధి. ఒక సంవత్సరము.	బి ఏ., తెలుగు మెయిన్ లేదా తెలుగు యాన్సిలరీ లేదా జనరల్ తెలుగు; బి.కాం, జనరల్ తెలుగు, బి.ఎస్ సి, రెండు సంవత్సరాల జనరల్ తెలుగు, గుర్తించబడిన ఏ ఇతర డిగ్రీతో భాషా ప్రవీణ; బి.ఓ, (ఓ ఎల్).
6 పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఎన్విరాన్ మెంటల్ స్టడీస్ (ఇంగ్లీష్ మీడియం) కాలవ్యవధి: ఒక సంవత్సరము	ఆంధ్ర విశ్వకళాపరిషత్ పట్టభద్రులు లేదా ఆంధ్ర విశ్వ కళాపరిషత్ చేత గుర్తించబడిన ఏ ఇతర విశ్వవిద్యాలయ పట్టభద్రులు అర్హులు.
7 పోస్టు గ్రాడ్యుయేటు డిప్లొమా ఇన్ ఫంక్షనల్ ఇంగ్లీష్. కాలవ్యవధి: ఒక సంవత్సరము	ఆంధ్ర విశ్వ కళాపరిషత్ పట్టభద్రులు లేదా ఆంధ్ర విశ్వకళాపరిషత్ చేత గుర్తించబడిన ఏ యితర విశ్వవిద్యాలయ పట్టభద్రులు అర్హులు

దరఖాస్తు ఫారం మరియు ప్రాస్పెక్టస్ 25 8 1990 తేదీ నుండి ఇవ్వబడును. పూర్తి చేసిన దరఖాస్తులు 31 10 1990 తేదీ లోగా క్రింది సంతకం దారునకు చేరాలి

ఆసక్తిగల అభ్యర్థులు డైరెక్టరు గారి పేర తీసిన రూ 10/ లు బ్యాంకు డిమాండు డ్రాఫ్టును గాని, మనియార్డరును గాని, "డైరెక్టరు, స్కూల్ ఆఫ్ కరస్పాండెన్సు కోర్సెస్, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు 530003" అనే చిరునామాకు పంపుతూ, ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారం కొరకు అభ్యర్థనను వ్రాసి పొందవచ్చు. అడ్మిషన్ కోరుచున్న అభ్యర్థులు తమ పేరు, చిరునామా మరియు చేరబోవు కోర్సు పేరు డిమాండ్ డ్రాఫ్టు(లు) వెనకవైపున లేదా మనియార్డరు కూపన్ మీదగాని విధిగా వ్రాయాలి

దరఖాస్తులు విక్రయింపబడు ఇతర స్థలములు:

స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్ డైరెక్టర్ గారి పేరతీసిన రూ 10/ లు బ్యాంకు డిమాండు డ్రాఫ్టును యిచ్చి ప్రవేశ దరఖాస్తు ఫారం మరియు ప్రాస్పెక్టస్‌లను ఈ క్రింది స్థలములలో కూడా పొందవచ్చును.

A న్యూఢిల్లీలో: 1. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్, ఎ.ఐ.యు హౌస్ 16, కోట్లమార్గ్, న్యూఢిల్లీ 110 002, 2 ఆంధ్రప్రదేశ్ భవన్, 1, అశోక రోడ్డు, న్యూఢిల్లీ, మరియు 3. శ్రీ వెంకటేశ్వర కాలేజీ, దౌలాఖాన్, న్యూఢిల్లీ.

B ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అధ్యయన కేంద్రములు: 1. ప్రభుత్వ కళాశాల, శ్రీకాకుళం, 2 ఎం ఆర్ కళాశాల, విజయనగరం; 3. మిసెస్ ఎ.వి.ఎన్. కళాశాల, విశాఖపట్నం; 4 ప్రభుత్వ కళాశాల, రాజమండ్రి; 5. పి.ఆర్. ప్రభుత్వ కళాశాల, కాకినాడ, 6 సర్ సి.ఆర్ రెడ్డి కళాశాల, ఏలూరు, 7 ఎస్ ఆర్.ఆర్ అండ్ సి వి.ఆర్ ప్రభుత్వ కళాశాల, విజయవాడ; 8. ఎ.సి. కళాశాల, గుంటూరు; 9. డి.ఎన్.ఆర్. కళాశాల, భీమవరం, 10. ఎ బి యం కళాశాల, ఒంగోలు; 11. సిల్వర్ జూబ్లీ కళాశాల, కర్నూలు; 12. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంటు అండ్ కామర్స్, హైదరాబాద్; 13. ఎ.ఎం ఎ.ఎల్. కళాశాల, అనకాపల్లి, 14. ఆర్.ఎస్ ఆర్. అండ్ కె.ఆర్.ఆర్ కళాశాల, బొబ్బిలి, 15. నోబుల్ కళాశాల, మచిలీపట్నం; 16. వి. ఎస్.ఆర్. అండ్ యన్.వి ఆర్. కళాశాల, తెనాలి, 17. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సన్నపేట; 18 యస్.యస్ అండ్ యన్. కళాశాల, నర్సరావుపేట మరియు 19. యస్ జి.యస్. కళాశాల, జగ్గయ్యపేట.

ప్రవేశం కొరకు ఏ యితర సంస్థలు ఇచ్చిన ప్రాస్పెక్టస్‌కు గాని, చేసిన వాగ్దానాలకు గాని స్కూలుకు బాధ్యత లేదు. స్కూల్ తరఫున ఎవరూ ప్రతినిధులు లేరు.

1990 జూలైలో బి.ఏ./బి.కాం., ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ప్రత్యేక గమనిక

మొదటి సంవత్సరము బి.ఏ/బి.కాం., డిగ్రీ కోర్సులో చేరడం కోసం 1990 జూలైలో నిర్వహించబడిన ఎంట్రెన్స్ పరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థులు ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారం కొరకు అప్లయ్ చేయనవసరం లేదు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మార్కుల పట్టిక, అర్హత సర్టిఫికెట్‌తో ప్రాస్పెక్టస్ దరఖాస్తుఫారాలు స్కూలు వారిచే పంపించబడును అభ్యర్థులు అడ్మిషన్ సమయంలో చెల్లించవలసిన నిర్ణీత ట్యూషన్ ఫీజుతో పాటు ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తుఫారం ఖరీదు రూ 10/ లు చెల్లించాలి. సక్రమంగా పూర్తి చేసిన దరఖాస్తు ఫారంతోపాటు నిర్ణీత ఫీజు కొరకు తీసిన డిమాండ్ డ్రాఫ్టు లేక మనియార్డరు రశీదును జతపర్చి అవసరమైన సర్టిఫికెట్లతో నిర్ణయించిన ఆఖరు తేదీలోగా స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్‌కు చేర్చాలి.

వాల్తేర్, తేది: 11–8–1990.

ఆచార్య వి.అబ్రహాము, డైరక్టరు

పారిపోయా? గొడవపడా? అనుకున్నాను. భోజనం అయ్యాక నవ్వుతూ వచ్చాడు

"ఏమిట్రా ఇలా వచ్చావ్? సంగతేమిటి? నేనిక్కడున్నట్లు నీకెలా తెలుసు" అన్నాను

"ఊరికే ఇలా వచ్చాను. ఆకలిగా ఉంది. నువ్వు కనపడితే పిలిచాను"

"ఇంటి దగ్గర పోట్లాడి వచ్చావా?"

తలదించుకున్నాడు.

"ఫర్వాలేదు. నాకు చెప్పు. నిజం చెప్పు" అన్నాను.

నాతో వాడు అబద్ధం చెప్పలేకపోయాడు అప్పటికే వాడు అబద్ధాలు చెప్పటంలోనూ నైపుణ్యం సాధించాడు

"నీకు ఆబద్ధం చెప్పలేనన్నా. ఇంటి దగ్గర నుండి నాలుగు వేలు చెప్పకుండా తెచ్చాను బట్టలు కొనుక్కుందామని షాపులోకెళ్తే వాళ్ళు డబ్బులు తీసుకున్నారు" అన్నాడు

"ఎందుకిలా వేశావ్?"

వాడు తిరిగి తల దించుకున్నాడు.

"సర్లే ఏ షాపో చెప్పు" అన్నాను

"వస్తావా" అన్నాడు

కౌంటర్లో చెప్పి ఆ షాపుకు వెళ్ళాం. వాళ్ళు నన్ను సాదరంగా ఆహ్వానించారు

వాళ్ళంతా కాఫీక మా హోటల్‌కేవస్తారు

కుర్రాడు చూస్తే ఇంతున్నాడు బట్టలు కావాలంటూ వచ్చాడు అనుమానం వచ్చిందండీ అన్నీ వందల కాయితాలు మొత్తం మూడు వేల తొమ్మిది వందలు ఎవరయినా చూస్తే చంపయినా ఎత్తుకుపోతారు కదా" అన్నారు

నేను సింహం కేసి చూశాను వాడు తల దించుకున్నాడు అలా దించుకుంటున్నప్పుడు వాడి కళ్లెందుకో మెరిసాయి అప్పుడు సింహం భవిష్యత్‌లో పెద్ద సంచలనం సృష్టించగలడని నేను భావించలేదు. .

నర 'సింహం' కథ

"మా మనిషిని ఇచ్చి వాళ్ల ఇంటికి పంపించాలనుకున్నాం పెద్దవాళ్లను పిలుచుకు రమ్మని డబ్బు తీసుకొని పంపాం" అన్నారు నవ్వుతూ.

"నాకు తెలిసిన వారి అబ్బాయిలెండి మీరో కుర్రాడినిచ్చి పంపండి నేను వెళ్లటానికి హోటల్లో ఎవరూ లేరు" అన్నాను

"సర్లేండి" అన్నారు

నేనలా చెప్పటానికో కారణం ఉంది సుబ్బిగాడు నన్ను చూస్తే ఈ దొంగతనం నువ్వే చేయించావన్నా అంటాడు లేకుంటే నాలుగు కాదు పదివేలు పోయాయనయినా అంటాడు

"ఇంకెప్పుడూ ఇలా చెయ్యకు" అన్నాను.

సింహం నవ్వాడంతే ఆ నవ్వులో తను చేసిందానికి ఎలాంటి భయం లేకపోగా, వాళ్ళకిలా చేయాల్సిందే అనే భావం తళతళలాడింది

సింహం గురించి నా అంచనా తప్పయింది

వాడెంతో గొప్పవాడు కాగలడనుకున్నాను కానీ ఇలా మారాడు ముందు ముందు మరెలా మారనున్నాడో!?

* * * *

ఈ సంఘటన జరిగాక నా జీవితంలోనే చాలా మార్పులొచ్చాయి నేను ఆ హోటల్ నుండి మానుకోవటం జరిగింది ఆ తర్వాత విచిత్రమైన పరిస్థితుల్లో ఏ ఉద్యోగమూ లేకుండానే నా వివాహం రాజీతో జరిగిపోయింది నాకెందుకో ఆత్మవిశ్వాసం పాలు కొంచెం ఎక్కువ దాన్ని చాలామంది అహంకారం అంటుండేవారు

మనుషుల్ని, ముఖ్యంగా నా చుట్టుప్రక్కల వారిని, నా బంధువుల్ని అంతర్లీనంగా ఎంతగానో ప్రేమించేవాడ్ని ఆ భావం మాత్రం ప్రకటించే వాడ్ని కాదు వారితో ముక్కుకు సూటిగా వ్యవహరించటంతో వారి దగ్గర నాకేమంత మంచి పేరు లేదు అలాగే నాలో మరో చెడ్డ లక్షణం కావచ్చు- ఉండేది ఎవరితోనైనా మాట వస్తే ఇంక మాట్లాడేవాడ్ని కాదు దాదాపు సంబంధాలు తెంచుకోవటం నా పద్ధతిగా ఉండేది ఎలాంటి ఉద్యోగంలేని ఆ పరిస్థితుల్లో పెళ్ళి చేసుకోవటమే పిచ్చి పనయితే అందరితో తగాదాలు పడటం, వాళ్ళు పొరపాటుగా అన్నా విశాల దృక్పథంతో ఆలోచించలేక పోవటంతో, ఆర్థికపరమైన ఇబ్బందులే కాక మానసికపరమైన వత్తిడికి లోనయ్యే వాడిని ఆ సమయంలోనే నేనూ రాజీ దారుణంగా పోట్లాడుకునే వాళ్ళం ఇప్పుడా సంఘటనలు తలుచుకుంటే నవ్వు వస్తుంది. నిజంగా పోట్లాటలన్నింటికి మూలం ఈ ఆర్థిక బాధలే ఆర్థికమంత్రిగార్కి బడ్జెట్‌లో లోటు ఉండి పన్నులు పెరిగితే, అవి వెంటనే సంసారాల మీద ప్రభావం చూపిస్తాయి

అంత పేదరికంలోనూ గర్వంగా బతకటానికి కారణం పట్టుదల గమ్యం చేరటం పట్ల నమ్మకం అందుకు వేచి ఉండటం ఇవే అసలు నా గమ్యం వేరైనా, పెళ్ళి చేసుకొన్నందుకు నా భార్యకూ పిల్లలకూ కనీస జీవితం అందించటమే నా గమ్యం అప్పుడు మనుగడ కోసం పోరాటం సామాన్య అంశంకాదు ఈ వ్యవహారంలో పడి 'సింహం సంగతి మరిచిపోయాను దాదాపు తొమ్మిదారు సంవత్సరాలు గడిచాక ఓ ఉదయం దినపత్రికలో ఓ వార్త నన్ను దిగ్భ్రాంతపరిచింది

అది రాఘవయ్యగారి హత్య

ఆ హత్య చేసింది సింహం'

(మిగతా పై వారం)

న్యాయచట్టం ప్రశ్నలు-జవాబులు



అడ్వొకేట్: బి.భాస్కరరావు ఎం.ఎ.,ఎల్.ఎల్.బి.

కే. రామప్రసాద్.

ప్రశ్న : పుట్టిన బిడ్డ నాదోకాదో తెలుసుకోవాలని కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజి ఫోరెన్సిక్ ప్రొఫెసర్ సలహాపై హైద్రాబాదులోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబోరేటరీ వారికి వ్రాయగా ఈ కేసును ఈ ప్రాంతపు కోర్టుద్వారా పంపవలసినదిగా తెలియజేశారు. నాభార్య నేను అనుమానించే వ్యక్తి ద్వారా ఆడపిల్లను కన్నదేమోనన్న ఈ అనుమానాన్ని తీర్చుకోడానికి బిడ్డను పరీక్షింపజేయడానికి కోర్టు వారి అనుమతి ఎలాపొందాలో దయచేసి తెలియజేయండి. నాపేరు, ఊరిపేరులేకుండా వేయమని కోరుతున్నాను.

జవాబు : మీపేరు, ఊరిపేరు తెలియపర్చవద్దని రాసారు. కోర్టులో మరి ఎలా కేసు వేస్తారో అర్థం కాలేదు. మీరు మీభార్య శీలాన్ని శంకిస్తున్నారు. మీ ఆడపిల్ల మీకు పుట్టినదా లేదా అని మీ అనుమానం. కోర్టులో పిటిషన్ పెట్టదలచుకుంటే హిందూ వివాహ చట్టము (1955) లోని 13 సెక్షన్ ప్రకారం డైవోర్స్‌కు పిటిషన్ పెట్టుకొనవచ్చును. జీవిత కాలం భార్యమీద అనుమానంతో మీరు ఎంతకాలం సంసారం చేస్తారు? అక్రమ సంతానమైనా కుమార్తెకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 125 సెక్షన్ ప్రకారం జీవన భృతి మీరు చెల్లించాలి. ఇటువంటి ఆలోచన మీకు ఉన్నదని మీ భార్యకు తెలిసినప్పుడు ఆమె మనస్సు ఎంతగా క్షోభపొందుతుందో ఆలోచన చెయ్యండి. అనవసరంగా అనుమానాలు పెంచుకొని జీవితం దుఃఖభరితంగా చేసుకొనేబదులు ప్రశాంతంగా సంసారం చేసుకొనండి. "పెళ్లంటే నూరేళ్ల పంట" అని ఉపాధ్యాయులైన మీకు వేరే చెప్పాలా!

ఎమ్. డి. షరాఫ్, ఉయ్యూరు (కృష్ణాజిల్లా)

ప్రశ్న : 1-1-90 తేదీన నాయొక్క ఇద్దరు కుమారులు నావద్దనుండి కొన్నట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. పెద్దవాడు నాకు 3 సంవత్సరములు భోజనము పెడనతానని అయిదు రూపాయలు స్టాంపు పేపరు మీద వ్రాసి ఇచ్చి రెండునెలలు భోజనము పెట్టి ఇంటినుండి గెంటివేశాడు. చిన్నవాడు, నేను, నాభార్యను, వికలాంగురాలైన నా కుమార్తెను ముగ్గురము జీవించి ఉన్నంతకాలము ఒక గదిలో ఉండేటట్లు అయిదు రూపాయల స్టాంపు పేపరు మీద వ్రాసి ఇచ్చినారు. కాని ఆ పత్రమును దొంగిలించి స్థలము అమ్ముటకు బేరము పెట్టియున్నాడు. నాకు 7 సంవత్సరముల వయస్సు. కోర్టుకు వెళ్లే ఆర్థిక స్తోమత లేదు. నాకు న్యాయము చేకూర్చండి.

జవాబు : మీవద్దనుండి మీకుమారులు ఏమి కొన్నట్లు రిజిస్ట్రేషన్ చెయ్యించుకొన్నారో వ్రాయలేదు. బహుశా మీ నుంచి ఇల్లు, స్థలము కొన్నట్లు వ్రాయించుకొని వుంటారు. మీకు ఆధారము లేకుండా రిజిస్ట్రేషన్ చెయ్యించడం వలన మీరు ఇప్పుడు బాధపడక తప్పదు. కాని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 125 సెక్షన్ ప్రకారం ఏ ఆధారము లేని తల్లిదండ్రులకు కుమారులు ప్రతినెలా జీవన భృతి చెల్లించాలి. మీరు మేజిస్ట్రేట్‌కు ఒక పిటిషన్ పెట్టుకుంటే చాలు కోర్టు అవిధంగా ఆదేశాలు జారిచేస్తారు.

సమ్మయ్య, ఆకినపల్లి.

ప్రశ్న: మా తాతకు ఇద్దరు కుమారులు. మా నాన్న పెద్ద కుమారుడు. మా చిన్నాన్న 1965లో గ్రామము విడిచి వెళ్లిపోయాడు. మా తాతకు కొంత పొలము ఉన్నది. మా తాత 1974లో మరణించారు. ఇప్పుడు మా చిన్నాన్న వచ్చి ఈ భూమిలో తన వాటా అడుగుతున్నారు. మా చిన్నాన్నకు వాటా ఉన్నదా?

జవాబు: మీ తాత ఆస్తిలో మీ నాన్నకు, మీ చిన్నాన్నకు సమాన వాటా ఉన్నది.

బి. బాబ్జీ, పాలకొల్లు.

ప్రశ్న : బి. యొక్క తండ్రి మరణించెను. ఎ. తల్లి ఉన్నది. బి. అక్క సి.కు వివాహమైనది. సి. కు వివాహమైన తర్వాత తల్లి కూడా కూతురుతో ఆమె అత్తవారి ఇంటను ఉన్నది. బి. కూడా మరణించాడు. ఎ. బ్యాంకులో 10,000 రూపాయలు వేసినది. ఎ. కూడా మరణించింది. 3 సంవత్సరములు అయినది. ఆ సొమ్ము సి. కి. చెందునని తెలియుచున్నది. మీరు సమాధానము తెలుపవలెను.

జవాబు : బ్యాంక్‌లో వున్న డబ్బు సి. కి చెందుతుంది.

వి. రామారావు, కాకినాడ.

ప్రశ్న : మీతో స్వయముగా వచ్చి న్యాయ సలహా కోరవచ్చునా? మీ ఎడ్రస్ తెలుపవలెను.

జవాబు : మీరు స్వయముగా వచ్చి న్యాయ సలహా అడుగవచ్చును. అది మా వృత్తి ధర్మము కదా! నా ఎడ్రస్ : బి. భాస్కరరావు, ఎం. ఏ., ఎల్.ఎల్. బి., అడ్వకేట్, 9-32-11, పిరాపురం కాలని, విశాఖపట్నం-530003. ○

ఆంధ్రసచిత్ర వారపత్రిక

న్యాయ చట్టం-ప్రశ్నలు జవాబులు

ప్రశ్న: ....

పేరు: ....

పూర్తి చిరునామా: ....

....

అవీ-ఇవీ-అన్నీ




నిజామాబాద్‌లో చేతి అల్లికల ప్రదర్శన


నిజామాబాద్‌లోని జవహర్ బాలభవన్‌లో యిటీవల ఏర్పాటయిన చేతి పనులు, డ్రాయింగ్, చేతి అల్లికల ప్రదర్శనను గవర్నర్ సతీమణి శ్రీమతి సుమన్ కృష్ణకాంత్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు

బాలభవన్ కార్యదర్శి శ్రీమతి విజయలక్ష్మిశర్మ కలెక్టర్ సతీమణి శ్రీమతి విజయ ' వెంకటేశ్వరరావు, మహిళా సంక్షేమ శాఖ అధి.రు శ్రీమతి సరోజ తదితరులు ప్రసంగించారు

బాలభవన్‌లోని చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినాయి అనంతరం బాలభవన్ కార్యదర్శి శ్రీమతి యస్ విజయలక్ష్మి శర్మ వందన సమర్పణ చేశారు.



ఇటీవల పాలూరు సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రముఖ కథా రచయిత శ్రీ చాసోను విశాఖపట్టణం జడ్జి శ్రీ ఆదిత్య ప్రతాప్ సన్మానిస్తున్న చిత్రం సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీ చివుకుల రామమోహన్‌ను కూడా చిత్రంలో చూడవచ్చు



ఇరవై అయిదు సంవత్సరాలపాటు బ్యాంకు సేవ లందించి మైల్‌స్టోన్' అవార్డు అందుకున్న కెనరా బ్యాంకు ఆఫీసర్ శ్రీ చివుకుల రామమోహన్ ●

తమిళ సాహిత్య కథలు

మూలం ము అరుణాచలం, తెలుగు అనువాదం డా చల్లా రాధాకృష్ణశర్మ ప్రాచీన కాలం నుంచి ప్రచారంలో వున్న యెన్నో సాహిత్య, సాహిత్యేతర, జానపద గాదలు మొదలైనవి యిందులో 71 వున్నాయి అరుణాచలంగారు సంకు కావ్య కదల నుంచి కవుల కతల దాకా సులువైన భాషలో బహు కృష్టంగా యీ ' కథా సాగరాన్ని!" 260 పేజీలలో అందించారు అనువాదకులు కూడా వారి అనుభవాన్ని భాషా పాండిత్యాన్ని చక్కగా రంగరించి యీ కథలు తెనిగించారు సాహిత్య అకాడెమీ దీన్ని చక్కగా ముద్రించారు

పుస్తకాల పేజీ


కాని వెల మాత్రం 30 రూ లు పెట్టారు ఇటువంటి గ్రంథాలు సామాన్యులకి కూడా చౌక సంపుటాలుగా వేయాలి ప్రతులకు సాహిత్య అకాడెమీ తేనాంపేట మద్రాసు-18కి రాయాలి

కబీరు వచనావళి

హజారీ ప్రసాద్ ద్వివేదీగారి పీఠిక కూడా పూర్తిగా చదువుతే తప్ప- శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు అనువదించిన ఈ కబీర్ సూక్తులు రక్తికట్టవు విషయ వివరణ యిచ్చే విషయసూచిక కూర్పు కూడా దీనిని రిఫరెన్స్ పుస్తకముగా వాడినప్పుడు ఉపయుక్తంగా వుంటుంది- చివర మచ్చుకి కొన్ని కబీరు వచనాలను తెలుగు లిపిలో వేశారు- బాగానే వుంది పుటలు 212 వెల 30 రూ లు ప్రతులకు సాహిత్య అకాడెమీ, తేనాంపేట- మద్రాసు 18కి రాయాలి

O

ఆయుర్వేద వైద్యంతో చింతలూరు వైద్యశాల



ఆయుర్వేద నిలయం సంస్థాపకులు

చింతలూరు శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద నిలయం కార్యరూపం దాల్చటానికి కారకులు శ్రీ ద్విభాష్యం వెంకటేశ్వర్లుగారు 65 సంవత్సరాల క్రితం శ్రీ వెంకటేశ్వర్లు గారి మనసులో నాటుకున్న విత్తనమే ఈనాడు మహా వృక్షంగా మారి మానవ జాతిని కాపాడగలిగిన శక్తిగా రూపొందింది ఫలితంగా ఆయుర్వేద వైద్యంలో నూతనోద్యాయానికి అంకురార్పణ జరిగింది

ఆ రోజుల్లో రవాణా సౌకర్యాలు అంతగా లేక వైద్య సహాయానికి నోచుకోని ప్రజలకు శ్రీ వెంకటేశ్వర్లు గారి చలవ వల్ల వైద్య సహాయం లభించింది ఆయన అప్పట్లో శ్రీకాకుళం నుండి మద్రాసు నగరం ప్రయాణించి వైద్య సహాయం అందించేవారు ఆయన కుమారుడు శ్రీ వెంకట సూర్యనారాయణమూర్తి తండ్రికి సహకరించేవారు తండ్రి మరణానంతరం శ్రీ మూర్తిగారు ఆ వైద్యాన్ని వారసత్వంగా స్వీకరించి ప్రజలకు సేవ చేస్తున్నారు

ముఖ్యంగా ఈ ఆయుర్వేద వైద్య విధానంలో కొన్ని రకాల మందుల తయారీకి బంగారం అవసరమవుతుంది కొన్నేళ్ల క్రితం బంగారంపై ఉన్న కంట్రోలు కారణంగా పేదలకి అది అందుబాటులో వుండేది కాదు బంగారం మిశ్రమం లేకుండానె మందులు తయారు చేయుటమే కాకుండా అది ప్రజలకు వివరించి మందుల వ్యయాన్ని తగ్గించి అమ్మి ద్విభాష్యంవారు తమ నిజాయితీని వెల్లడించుకున్నారు

నాటి నుంచి నేటి వరకు తండ్రి చూపిన దారిలో నడుస్తూ శ్రీ సూర్యనారాయణమూర్తి 'ఆయుర్వేద వైద్య రంగంలో ముందుకు సాగిపోతూ ఎన్నో ప్రశంసలూ, పతకాలూ సంపాదించారు 1977లో శ్రీ మూర్తిగారికి [illegible] బిరుదు కూడా ప్రదానం చేయటం జరిగింది 73 సంవత్సరాల వయసులో కూడ శ్రీ మూర్తిగారు రోగి ఏ రోగంతో [illegible] నిర్ధారణ చేయటంతో పాటు చికిత్స ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయుటంలో [illegible] అనిపించుకున్నారు

మందుల తయారీకి అవసరమయ్యే మూలికలు, పంజాబ్ [illegible] నుండి దిగుమతి అవుతాయి కొన్ని మందులలో బంగారమే కాకుండా ముత్యాలు కూడా మిశ్రమం చేయవలసి వస్తుంది


ప్రజలు ఇంగ్లీషు వైద్యానికి అలవాటు పడటంతో ప్రభుత్వ ఆసుపత్రుల సంఖ్య పెరిగిపోతోంది వాటితో పాటు ఆయుర్వేద డిస్పెన్సరీలను కూడా తెరిస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ రోగ నివారణకు వీలు కలుగుతుందని శ్రీ మూర్తిగారు అన్న మాటలు అక్షర సత్యాలే మరి! ఆంధ్ర ప్రాంతమంతటా విస్తరించిన తమ శాఖలతో వైద్య వృత్తిలో ఈ ఆయుర్వేద నిలయం మరింత ప్రవర్ధమానం కావాలని ఆశిద్దాం

- కంచుమర్తి శ్రీరాములు

వైద్యానికి ఉపయోగించే రకరకాల మూలికలు



తయారైన మందులు



పట్టు వదలని పతివ్రతలు!

శివల జగన్నాథరావు



హిట్‌లిస్ట్

24-8-90 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో జి.వి. అమరేశ్వరరావుగారి హిట్‌లిస్ట్ సీరియల్ ముగింపు అద్భుతంగా ఉంది. ఈ సీరియల్ ప్రారంభం నుంచి మంచి సస్పెన్స్‌తో నడిచి చివరికి సస్పెన్స్‌గానే ముగిసింది. ఈ సీరియల్ రచయితకి ప్రచురించిన ఎడిటర్‌గార్కి మా అభినందనలతో...

కుమారి పెయ్యేటి చాముండేశ్వరి
(ఒంగోలు)

ఇరుకుగా

తెలుగువారి నిరంతర సేవలో 82 వసంతాలు పూర్తి చేసుకుని 83వ వసంతంలోకి అడుగిడిన ఆంధ్ర సచిత్ర వారపత్రికకి మా శుభాకాంక్షలు.

మీ పత్రికలో ప్రచురింపబడుతున్న కథలు, నవలలు మమ్ములను విజ్ఞాన, వినోదవంతుల్ని చేస్తున్నాయి. నిజం

వీక్లీ పోస్ట్

(4 వ పేజీ తరువాయి)

చెప్పాలంటే మా మదిలో అమందానంద మంగళ మందారాలు పూయిస్తున్నాయి. 3-8-90 సంచికలోని అన్ని కథలు చాల బాగున్నవి.

కాని ఓ చిన్న సలహా. అది ఏమిటంటే పత్రికకు ప్రాణం సంపాదకీయం. అంచేత ఉపయోగం తక్కువగా ఉండే సినీ పేజీలను తగ్గించి విజ్ఞానాన్ని పెంచే సంపాదకీయాలకు ఎక్కువ చోటిస్తే ఇప్పుడు ప్రచురిస్తున్నంత ఇరుకుగా ప్రచురించుకోవలసిన అవసరం ఉండదు. ఈ సూచనని మన్నిస్తారని ఆశిస్తూ నా వంటి యువకులకు అవకాశం ఇస్తున్న మీకు ధన్యవాద శతములు అర్పించుకుంటూ.

పి. లక్ష్మణాచార్యులు (యానాం)

శీర్షికలు

అడివి సూర్యకుమారి గారి సాగరమథనం చదువుతూంటే శ్రీలంకలోని తమిళుల కష్టాలు మా కళ్లతో చూచినట్లుగా ఉంది. విష్ణుమూర్తి విశేష రూపాలు చదివి ఎన్నో విషయాలు తెలుసుకున్నాము. ఎటు తిరిగి మా పత్రికల్లో 'టిట్ ఫర్ టాట్' లాంటి పాఠకులు పాల్గొనే శీర్షికలే లేకుండా పోయాయి.

-వి. శ్రీనివాసమూర్తి (రాధేశ్యామ్)
హిందూపురం

మక్కీకి మక్కీ

24-8-90 వినాయకచవితి ప్రత్యేక సంచికలో 'యువతా కవితా' శీర్షికలో అపార్థం అనే కవిత కొద్ది రోజుల క్రితం ఒక పత్రికలో చూసినట్లు గుర్తుంది. రచయిత కూడ వీరు కాదనుకుంటాను. మక్కీకి మక్కీకాపీ కొట్టి కవితను వేరే పత్రికకు పంపటం బాధాకరమైన విషయం. ఒకవేళ రచయిత వీరేఅయితే ప్రచురించిన కవితను మరల వేరే పత్రికకు పంపటం అంతగా బాగాలేదు.

-కారబండి శ్రీనివాసరావు, ఒంగోలు

యస్. వి. ఆర్.

"సాగరమథనం", "మోహిని తాండవం" సీరియల్స్ రియల్ ఎగ్జయిటింగ్‌గా ఉన్నాయి. ఎస్వీ-ఆర్ గురించి విపులంగా వ్రాసినందుకు ధన్యవాదాలు. ముఖ్యంగా డి. డి. ల వల నవల చాలా ఆకట్టుకుంది. "బాబోయ్ టెలిఫోన్" మరింత బాగుంది. కాని పజిల్ లేకపోవడం పాత పత్రికల్లో కథలు వేయకపోవడం పెద్ద లోటు. వచ్చే సంచికల్లోనైనా ఈ లోటు పూరిస్తే బాగుంటుంది.

ఇంటిల్లిపాదిని ఆకర్షించే మా ఆంధ్ర సచిత్ర వార పత్రికకు హృదయపూర్వకాభినందనలతో -

- తురగా సీతారామయ్య,
దానవాయిపేట